RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 82 | బుధవారం , జూలై 09 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-

## కెటిఆర్ డ్రామాలు కట్టిపెట్టాలి

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు**

**హైదరాబాద్,జూలై8:** కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కెటిఆర్ డ్రామాలు ఆడడం ఆపేయాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి ఆయన మంగళవారం అసెంబ్లీ వద్ద విలేకరుతో మాట్లాడారు. కేటీఆర్ ప్రెస్‌క్లబ్‌కు వచ్చి మాట్లాడిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ముంటే కేసీఆర్‌ను తీసుకుని రావాలని సవాల్ విసిరారు. కేటీఆర్ స్థాయికి తగ్గట్లుగా మాట్లాడాలని.. చిల్లర చేష్టలు మానుకోవాలని హెచ్చరించారు. కేసీఆర్ లెటర్ ఇస్తే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చినట్లే ఏక కాలంలో రైతు రుణమాఫీ చేశామన్నారు.

## ఢిల్లీలో బిజీగా
# సిఎం రేవంత్

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల

మిగతా 2లో...

## కెటిఆర్ లెక్కలకు
# సమాధానం ఉంది



- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**మహబూబాబాద్,తెలంగాణ పత్రిక :** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మిగతా 2లో...



## రాముడి జన్మస్థలం నేపాల్

- శివుడూ..విశ్వామిత్రుడు కూడా మావారే
- నేపాల్ ప్రధాని ఓలి వివాదస్పద వ్యాఖ్యలు

శ్రీ రాముడు నేపాల్ వాసి అని, ఇక్కడే పుట్టాడని ఆయన జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరో సారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో

## హిమాచల్‌లో వరదలతో
# అతలాకుతలం

- బంగారం, నగదు దొంగల పాలుకాకుండా చర్యలు
- కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు



**సిమ్లా,తెలంగాణ పత్రిక :** హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్త నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టు- కొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్

మిగతా 2లో...



## శాంతియుతంగా
# బోనాల జాతర నిర్వహణ

- బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

మిగతా 2లో...



## మంత్రి వివేక్‌తో జర్మనీ
# బృందం భేటీ

- నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాప్లేహ్ పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఐ

మిగతా 2లో...

## మాట తప్పడం రేవంత్‌కు
# అలవాటే

- ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
- నీళ్లు ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా




**హైదరాబాద్,జూలై8 తెలంగాణ పత్రిక :** తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండి పడ్డారు. మాట తప్పడం సీఎం

మిగతా 2లో...

## సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం
# బృందం పరిశీలన

- యాజమాన్యం నిర్లక్ష్యమేకారణమని వ్యాఖ్య
- క్షతగాత్రుల్లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ-(ఎన్‌డిఎంఎ) బృందం పరిశీలిచింది. అనంతరం నిర్వహణ లోపాలపై సిగాచీ యాజమాన్యంపై ఎన్‌డిఎంఎ ప్రశ్నల వర్షం కురిపించింది. యాజమాన్యం సరిగ్గా సమాధానం ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ అధికారుల స్పందనపై బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. రసాయన పరిశ్రమ గురించి తమకు తెలుసని, పేలుడు ఎలా సంభవించిందో చెప్పాలని వ్యాఖ్యానించింది. ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా అంచనా వేసింది. ఇదిలావుంటే సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకూ 44 మంది ప్రాణాలు కోల్పోయారు. పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మృతి చెందారు. పనేషియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్, ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేశ్వర్ మృతి చెందారు. ఇవాళ ఇద్దరి మృతితో

మిగతా 2లో...

## సిటీసివిల్ కోర్టుకు
# బాంబు బెదిరింపు



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్రమత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరుగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్

మిగతా 2లో...



## బీసీ బిల్లు ఆమోదించకపోతే రైలు చక్రాలను ముందుకు కదలనిచ్చేదే లేదు : ఎమ్మెల్సీ కవిత

వివరాలు 2లో

## బిఆర్ఎస్ నిలదీస్తే గానీ
# కదలరా..



- కల్వకుర్తి మోటర్లు ఆన్ చేయడం మా ఒత్తిడే
- మాజీమంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు

వివరాలు 2లో

## ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతా

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్తాన్, ఇజ్రాయిల్ ప్రతిపాదించడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇద్దరూ డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ప్రతిపాదించారని, అయితే మునీర్ భారతదేశంలో ఉగ్రవాదులను పంపించే కీలక వ్యక్తి అయితే, నెతన్యాహు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుండి పారిపోయిన వ్యక్తి, అని అతను పాలస్తీనియన్లపై బహిరంగంగా మారణహోమానికి పాల్పడ్డాడని అసదుద్దీన్ ఆరోపించారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

# సిటీసివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు



కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు. బాంబు బెదిరింపుతో అప్రమత్తమైన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు సిటీ– సివిల్ కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు ప్రారంభించాయి. ప్రతి కోణాన్ని సమీక్షిస్తూ, కోర్టు భవనం అంతటా జాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. కోర్టు సమీపంలోని పాత సీపీ కార్యాలయం ఉండటంతో భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అనూహ్య ఘటనపై అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, ఫోన్ కాల్ ఉద్భవించిన మూలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ బెదిరింపు కాల్ నకిలీగా ఉందా లేదా వాస్తవమైనదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. స్థానికులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల్లో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి భద్రతా బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్‌లో కోర్టుల భద్రతపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# రాముడి జన్మస్థలం నేపాల్

**- శివుడూ..విశ్వామిత్రుడు కూడా మావారే**

**- నేపాల్ ప్రధాని ఓలి వివాదస్పద వ్యాఖ్యలు**



**ఖాట్మండ్,జూలై8:** శ్రీ రాముడు నేపాల్ వాసి అని, ఇక్కడే పుట్టాడని ఆయన జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడని ఆయన పేర్కొన్నారు. అలాగే భగవాన్ శంకర్, విశ్వామిత్ర మహర్షి కూడా ఇక్కడే పుట్టారని అన్నారు. అందుకు తగిన ఆధారాలు ఉన్నాయని అన్నారు. కాఠ్‌మాండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఓలి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడు నేపాల్‌లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ప్రశ్నించారు. రాముడు పుట్టిన స్థలం నేపాల్‌లోనే ఉందని, అది ఇప్పటికీ అక్కడే ఉందన్నారు. దీన్ని తాము అంతగా ప్రచారం చేయలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. అది కొందరిని బాధిస్తుందని తాను భావిస్తున్నానన్నారు. ఈసందర్భంగా ఆయన శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని పేర్కొన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నది కాదని, వాల్మీకి రాసిన రామాయణంలోనే ఇది కూడా ఉందన్నారు. ఇక, గతంలోనూ ఓలి ఇలాంటి వివాదాస్పద ప్రకటనలే చేశారు. 2020లో అయోధ్య తమ దేశంలోని చిత్వాన్‌లోని థోరిలో ఉందని పేర్కొన్నారు. ఇక్కడే రాముడు పుట్టాడని ఆయన అన్నారు. అలాగే దశరథుడు పుత్రకామేష్టి యాగం చేసిన ప్రాంతం కూడా తమ దేశంలోనే ఉందన్నారు. అప్పట్లో ఓలి చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈక్రమంలో నేపాల్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. ఎవరి మనోభావాలు దెబ్బతీయడానికి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేసింది. రాముడు జన్మస్థలంపై అనేక అభిప్రాయాలు ఉన్నాయని.. రామాయణంపై విస్తృతమైన సాంస్కృతిక, భౌగోళిక అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని మాత్రమే చెప్పారని తెలిపింది.

# హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం



ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో.. మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో ఇళ్లు దానికింద నేలమట్టం అయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయని ఆయన వెల్లడించారు. ఇళ్లు ధ్వంసం కావడంతో గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనాదేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. సర్వం కోల్పోవడంతో అంతా నిరాశలో మునిగిపోయారు. కొందరు హైబీపీతో బాధ పడుతున్నారు.

# శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్‌ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు– పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన లఫై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు– వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శాని–టైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు–కు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం



ఈ ఘటనలో ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 44 కు చేరింది.మరోవైపు నేడు పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ– బృందం రానుంది. ఘటనా స్థలాన్ని కఉఃఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్



(మొదటి పేజీ తరువాయి) మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అఅలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ–అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ – బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ – విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు– చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్‌ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు– దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు– కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్



కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ–కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు– చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు–ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

## మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

(మొదటి పేజీ తరువాయి) ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు–వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక పక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1–స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ–లు పూర్తయిన తర్వాత అక్టోబర్–నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు– ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷–చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా.

సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు.

## బిఆర్ఎస్ నిలదీస్తే గానీ కదలరా

**కల్వకుర్తి మోటర్లు ఆన్ చేయడం మా ఒత్తిడే**

**మాజీమంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు**

**హైదరాబాద్,జూలై8:** ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి నీళ్లు విడుదల చేయడం బిఆర్‌ఎస్ , కెసిఆర్ విజయం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. బిఆర్‌ఎస్ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక రాదా..తాము ప్రశ్నిస్తే తప్ప రైతుల నీటి సమస్యలు గుర్తు రావా..అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి రైతుల నోరు కొడుతున్నారు.. కడుపు కొడుతున్నరు అంటే గాని ఆలోచన రాదా..లక్షలాదిగా రైతులతో తరలి వచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటే గాని చలనం ఉండదా..? అని నిలదీశారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరదను ఒడిసిపట్టాల్సింది పోయి, విడిచిపెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఇకనైనా రాజకీయకక్ష సాధింపు చర్యలపై దృష్టి పెట్టడం మానేసి రైతాంగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కల్వకుర్తి వలే, కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి, రిజర్వాయర్లు నింపి పొలాలకు నీళ్లు మళ్లించాలని బిఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ ఎపిఒలకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం శోచనీయం అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

# బీసీ బిల్లు ఆమోదించకపోతే రైలు చక్రాలను ముందుకు కదలనిచ్చేదే లేదు : ఎమ్మెల్సీ కవిత

**న్యూఢిల్లీ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు.తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్సీ కవిత%ా% "ఒక్క రైలు చక్రాన్ని కూడా కదలనివ్వబోము. డెక్కన్ నుంచి ఢిల్లీకి రైళ్లను రానిచ్చేదే లేదు. ఆ స్థాయిలో రైల్ రోకో చేపడుతాము. బిల్లును ఆమోదించకపోతే రెండున్నర కోట్ల తెలంగాణ బీసీ బిడ్డలు బీజేపీకి గుణపాఠం చెబుతారు" అని వ్యాఖ్యానించారు. రైల్ రోకో కేవలం



ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బీజేపీ డీఎన్‌ఏలోనే బీసీ వ్యతిరేకత ఉందని మండిపడ్డారు. రైల్ రోకోకు మద్ధతు, బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు.స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి రెండేళ్లు కావస్తున్నా వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తాము చేసిన పోరాటాలు, ఉద్యమాలతో దిగొచ్చిన ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లులను ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. 2014లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత రాహుల్ గాంధీకి అకస్మాత్తు బీసీల పట్ల ప్రేమను ఒలకపోయడం మొదలుపెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఇంకా కులగణన నిర్వహించలేదని ఎండగట్టారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డీ) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమే జీవో జారీ చేసి పెంచిన రిజర్వే షన్లను అమలు చేయవచ్చని, కాబట్టి రాజ్యాంగాన్ని పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక ఫోన్ కాల్ చేసి జీవో ఇవ్వమని ఎందుకు సూచించడం లేదు ? 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో జీవో ఇప్పించాలని రాహుల్ గాంధీకి డిమాండ్ చేశారు.

## తన పుట్టినరోజును హరితోత్సవంగా మార్చిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట తెలంగాణ పత్రిక జూలై 8 :** అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జన్మదినాన్ని స్వగ్రామం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నిర్వహించారు అయితే ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను హంగు ఆర్భాటాలతో జరుపుకోకుండా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను తెలియజేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా మొదటిగా వారి చేతులతో గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రాజన్న ఆలయంలో హుండీ లెక్కింపు



**వేములవాడ జులై 8 తెలంగాణ దినపత్రిక :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడలో గత 25 రోజుల కాలంలో హుండీ ద్వారా రూ.1 కోటి 99 లక్షల 84 వేల 960 రూపాయల నగదు ఆదాయం సమకూరింది. భక్తులు సమర్పించిన మిశ్రమ బంగారం 188 గ్రాములు మరియు మిశ్రమ వెండి 14 కిలోల 300 గ్రాములు లభించాయి.హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రాధా బాయి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భద్రతా చర్యల నిమిత్తం ఎస్పీఎఫ్ మరియు హోంగార్డు సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు కూడా పాల్గొని స్వామివారి సేవలో తరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి విచ్చేస్తుండటంతో ఆలయ హుండీ ఆదాయం ఏటా పెరుగుతోంది.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే పొద్దు పొడుపు

### - బొజ్జన్న అడుగు (మార్నింగ్ వాక్) ప్రధాన లక్ష్యం







**జన్నారం జులై 8 తెలంగాణ పత్రిక :** జన్నారం : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరీతగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జన్నారం మండల కేంద్రంలో పొద్దు పొడుపు– బొజ్జన్న అడుగు (మార్నింగ్ వాక్) కార్యక్రమం నిర్వహించారు.ప్రజల వద్దకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని,ఆ సమస్యలను పరిష్కరీస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామాలను అన్ని విధాలుగా సుందరంగా తీర్చిదిద్దేందుకు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు అందించేందుకు బోర్లు వేశామని తెలిపారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇచ్చామని, ఇండ్లు రాని పేదలకు 2వ విడతలో ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణపవరంలో ఘనంగా 76 వ వైఎస్సార్ జయంతి వేడుకలు

- కోదాడ మండలం ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి



**కోదాడ : జూలై 08 ( తెలంగాణ పత్రిక ) :** దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంత మంచి చేసిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటూ కొనియాడారు. కోదాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి మంగళవారం గణపవరం గ్రామం సెంటర్ నందు వైయస్సార్ 76వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలా భావించి పాలన అందించారు. ఉచిత విద్యుత్ తో ఎంతో మంది రైతులు మేలు పొందారు. రెండు తెలుగు రాష్ట్రాల రైతుల గుండెల్లో వైయస్సార్ నిలిచిపోయారని పేర్కొన్నారు. పేదవాడికి విద్యా వైద్యం అందుబాటులోకి తెచ్చింది వైయస్సార్. దేశంలోనే ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం లో ఫీజు రీయింబర్స్ మెంట్ వల్ల ఎంతోమంది విద్యావంతులయ్యారు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు ప్రజలకు మేలైన సంక్షేమం అందించారు కాబట్టి వైయస్సార్ అందరి గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జాబ్ శెట్టి నాగ ప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన్నకోటయ్య, పాపిశెట్టి సత్యం, దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, ఎస్ కే నజీర్, వట్టికూటి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ ఎం. నాగిరెడ్డి, ఈ. గోపిరెడ్డి బి. సైదులు, కె. వెంకటేశ్వర్లు, ఎస్. వెంకటేశ్వర్లు, లక్ష్మడు, బి. సత్యం, ప్రసాద్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**భీమారం (తెలంగాణపత్రిక) జూలై 8 :** జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలో గౌరవనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు చేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నికర్సాన నేతల్లో అగ్ర గన్యులని అన్నారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తేవడానికి మండు వేసవిని కూడా లెక్కచెయ్యకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి పార్టీకి అధికారాన్ని కట్టబెట్టిన దీశాలి. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు స్మరణకు రాగానే ముందుగా అందరికి



గుర్తుకు వచ్చేది అయిన,పంచె కట్టని తెలుగు సంప్రదాయం అంటే ఆయనకు ఎక్కడలేని గౌరవం,అభిమానం.రాజకీయాల్లోకి అడుగు పెట్టినప్పటి నుంచి కూడా అయిన పంచె కట్టును తన డ్రెస్ కోడ్ గా మర్చుకున్నారని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డరాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీరటి మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కురి నరేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు ముంజ కిషన్ గౌడ్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సయ్యద్,యస్సి సెల్ అధ్యక్షుడు దాసరి గణేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి,అధికార ప్రతినిధి ఎనుగంటి హరీష్,సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్,మార్కెట్ కమిటీ సభ్యులు పల్లి భీమయ్య,చెక్కపెల్లి సంజీవ్,బొమ్మెన ప్రశాంత్, చెక్కపెల్లి ప్రభాకర్,మాజీ సర్పంచులు దువ్వస గంగాధర్, అంగడి ఆనంద్,పడాల వెంకటచారి,కొత్తపల్లి అజేయ్,అడ్లగట్ట ప్రేమ్,బందెల గంగాధర్,ఉత్కం అజయ్, మనోజ్,పుట్ట రాజేందర్,ఎనుగుల మల్లేశం తదిరులు పాల్గొన్నారు..

## కంటోన్మెంట్ బోర్డుకు ఎస్క్రో అకౌంట్ కు రూ.303 కోట్ల నిధులు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అంగీకారం

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 08 తెలంగాణ పత్రిక :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ల కోసం కంటోన్మెంట్ భూములను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీకి (హెచ్ఎండిఏ) బదిలీ చేయవలసి ఉంది. కంటోన్మెంట్ భూములను తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా అకౌంట్ కు భూబదిలీ పరిహారాన్ని జమ చేస్తుంది.ఇలా రాష్ట్ర ప్రభుత్వం జమ చేసే భూబదిలీ పరిహారాన్ని కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా అకౌంట్ లో కాకుండా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు అనుబంధంగా ఒక ఎస్క్రో అకౌంట్ (ఏ పనులకైతే నిధులను జమ చేస్తారో ఆ పనులకు మాత్రమే ఆ నిధులను ఉపయోగించుకునేలా) ను ఏర్పాటు చేసి నేరుగా ఆ అకౌంట్ లో జమ చేయడం ద్వారా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులను చేపట్టడానికి ఉపయోగకరంగా ఉంటుంది.ఇవే అంశాలను పొందుపరుస్తూ ఎస్క్రో అకౌంట్ ను ఏర్పాటు చేసి రూ. 303.62 కోట్ల భూబదిలీ పరిహారాన్ని



అందులో జమ చేయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రక్షణ శాఖ మంత్రి కి రెండు సార్లు లేఖలు రాశారు.ఆయా లేఖలకు స్పందించిన రక్షణ శాఖ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు అనుబంధంగా ఎస్క్రో అకౌంట్ ను ఏర్పాటు చేసి ఆ నిధులను పూర్తిగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ప్రజలకుఉప యోగపడే లా స్థానికంగా మౌలిక వసతులను మరింత మెరుగుపరచడానికి మాత్రమే ఖర్చు చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదేశించారు.రక్షణ శాఖ భూములకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందించవలసిన భూబదిలీ పరిహారాన్ని ఎస్క్రో అకౌంట్ లో జమ చేసిన వెంటనే సికింద్రాబాద్



కంటోన్మెంట్ పరిధిలో భూగర్భ మురుగునీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయడంతోపాటు మంచినీటి సరఫరా వ్యవస్థ అభివృద్ధి,నాళాల పొడవునా రిటైనింగ్ గోడల నిర్మాణం, అంతర్గత రహదారుల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులను చేపట్టాలని రక్షణ శాఖ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డును ఆదేశించింది.రూ. 303 కోట్లను సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయడానికి అంగీకరించి ఆదేశాలు ఇచ్చినందుకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు..

## అగ్రహారం అంజన్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు

- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- అగ్రహారం అంజన్న ఆలయంలో రూ. 34.5 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- రాజన్న, అంజన్న ఆలయాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు
- రూ.150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి
- ప్రతి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తాం
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేములవాడ జులై 8 తెలంగాణ దినపత్రిక :** వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయం శ్రీ రాజ రాజేశ్వరస్వామి, దేవస్థానం అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మార్బుల్ ఫ్లోరింగ్ పనులు రూ.34.50 లక్షల సాండ్ ఫండ్ మంజూరు చేసి మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతరమంత్రుల సహకారంతో రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, దాదాపు 150 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఈ నెల మూడో వారంలో రూ.76 కోట్ల పనులకు టెండర్ కానున్నట్లు వివరించారు. అలాగే



రోడ్డు విస్తరణ పనులు కూడా ఇటీవలే మొదలయ్యాయని తెలిపారు. వీ.టీ.డీ.ఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమగ్ర ప్రణాళిక తో పనులు వేగవంతంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి రానురాను పెరుగుతోందని దానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు.భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయాన్ని విస్తరిస్తామని స్పష్టం చేశారు. భక్తుల రద్దీతో వేములవాడలో చిరు వ్యాపారులు, వ్యాపారులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అగ్రహారం అంజన్న ఆలయంలో ఇటీవల ప్రాకారం, ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశామని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతోనే అంజన్న ఆలయ అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని అభినందించారు. అంజన్న ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో అన్ని వర్గాల పేదల శుభ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ఆర్థికంగా కూడా వారికి ఇబ్బంది కలగదని తెలిపారు. నియోజకవర్గం జిల్లాలోని ప్రతి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ కట్టేందుకు ఆలోచిస్తున్నామని తెలిపారు.ఎస్.డీ.ఎఫ్ నిధుల నుంచి ఒక్కో ఫంక్షన్ హాల్ కు రూ. 10 లక్షలు కేటాయిస్తామని మిగతా నిధులతో కలిపి వాటి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. దేశ ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. వేములవాడలో ఇటీవల వేద విద్యార్థులకు నాలుగు రోజులపాటు నాలుగు వేదాంశాల్లో పరీక్షలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ పరీక్షలకు దేశంలోని ఆయా ప్రాంతాల నుంచి 160 మంది వేద విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.గతంలో ఈ పరీక్షలు తిరుమల తిరుపతి దేవస్థానం లో జరిగాయని చెప్పారు. రాజన్న ఆలయ ఖ్యాతి దేశమంతా విస్తరిస్తోందని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం, అగ్రహారం అంజన్న ఆలయం అభివృద్ధికి అంతా కలిసి ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనల మేరకు అగ్రహారంలోని అంజన్న ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మార్బుల్ ఫ్లోరింగ్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయంలో సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్. అధికారులు సుదర్శన్ రెడ్డి, ఆలయ అధికారులు శ్రీనివాస్, పురోహితులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన విప్
- భారీ సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వేములవాడ, జూలై,08, తెలంగాణ పత్రిక.** ప్రభుత్వ విప్ మాట్లాడుతూ,దివంగత మహా నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి.అనాడు ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఉపయోగపడే అనేక పథకాలను అందించారు.రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి గా చేయాలనీ సంకల్పించారు. రాజశేఖర్ రెడ్డి నీ నేను రాజకీయ గురువుగా, నన్ను ప్రియ శిష్యుడిగా భావించేవారు.2005 లో మన ప్రాంతంలో ఎత్తిపోతల పథకం కోసం అంకురార్పణ చేశారు.మల్యాల గ్రామంలో ప్రజా పతం సభలో 1737 కోట్లతో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి రుద్రంగి కలికొట చేరవు వరకు ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారు.మొన్నటి రోజున వేములవాడ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 కోట్లతో శంకుస్థాపన చేసినట్లు. అనాడు మల్యాల గ్రామంలో శంకుస్థాపన ల జాతర



చేశారు.ఆనాడే చందుర్తి చెరువు, ఫాజుల్ నగర్ రిజర్వాయర్, రుద్రంగి నాగారం రిజర్వాయర్, పూర్తిచేయడం జరిగింది.వేములవాడలో 9 కోట్లతో ఎంఎండీ నుండి నాంపల్లి వరకూ నీరు అందించారు.రాజన్న భక్తులకు వేములవాడ ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చూశారు.

మన ప్రాంతంలో ఏకకాలంలో నాలుగు జూనియర్ కళాశాల మంజూరు చేశారు.అగ్రహారం లో సైన్స్ వింగ్ లు కార్పస్ ఫండ్ లేకున్నా ఏర్పాట్లు చేశారు.మన ప్రాంతంలో ఆనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.వారు అందించిన సహకారం



మరువలేనిది.ఎందరో పేద కుటుంబాలకు అనెక పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారు.ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ,108 అంబులెన్స్ వంటి ఎన్నో చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలను అమలు చేశారు.రైతులకు ఉచిత విద్యుత్,కోనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.వారి బాటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారు

వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరకాల కోరిక రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడే%శీ% లక్ష్యంగా పని చేయాలి.

రాజశేఖర్ రెడ్డి ఎక్కడ ఉన్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలి.

## చట్టాలపై అవగాహన సదస్సు

**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 09 :** రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని 19వ వార్డులో గల పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జ్ కం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. గృహహింస మరియు మహిళలు ఎదుర్కొంటున్న అనేక చట్టాలపై అవగాహన




కల్పించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు ఆడెపు వేణు,గుర్రం ఆంజనేయులు,

అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ.జ్యోతి, అడ్వకేట్లు గెంట్యాల భూమేష్, తిరుపతి, అనుష, అరుణ, అలేఖ్య మరియు 19వ వార్డు మాజీ కౌన్సిలర్ అన్నారం

శ్రీనివాస్, ఆర్పిలు జి.జ్యోతి, డి.అనుష, టి.కావ్య మరియు వార్డు మహిళలు పాల్గొన్నారు.

# స్ఫూర్తి కార్యక్రమం తోనే జ్ఞానోదయం

- తప్పకుండా ఐఏఎస్ సాధించేంత వరకు కఠోర దీక్ష చేస్తా
- ఎం జె పి.విద్యార్థి అభిరామ్

నర్సంపేట జులై 08 తెలంగాణ పత్రిక :యం.జె.పి. గురుకులంలో స్ఫూర్తి కార్యక్రమం... మంగళవారం జున మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల గిర్నిబావి నందు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆదేశాల మేరకు స్ఫూర్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుగ్గొండి మండల యం.పి.ఓ శ్రీధర్ గౌడ్ గిర్నిబావి పంచాయతీ కార్యదర్శి వేణు ప్రసాద్ పాఠశాల ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథి అయిన శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ లక్ష్యం లేని ప్రయాణం గమ్యం లేని నావ లాంటిదని ప్రతి ఒక్క విద్యార్థి ఏదైనా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికి అనుగుణంగా ప్రణాళికను రూపొందించుకోవాలని ఆ విధంగా చేసినప్పుడు విద్యార్థి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి మార్గం ఏర్పడుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి వేణు ప్రసాద్ మాట్లాడుతూ అర్జునుడు ఏ విధంగానైతే విలువిద్యలో తన లక్ష్యాన్ని ఏర్పరచుకున్నాడు ఆ విధంగానే ప్రతి విద్యార్థి తన అనుకున్న లక్ష్యంపై గురి పెట్టాలని అన్నారు.



తదనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత సంవత్సరం ఈ స్ఫూర్తి ప్రోగ్రాం ద్వారా పబ్లిక్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మంచి ప్రేరణ పొంది మంచి మార్కులు సాధించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు తప్పకుండా తన అనుకున్న లక్ష్యం కోసం ఎల్లవేళలా పాటుపడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల యొక్క సూచనలను పాటిస్తూ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు. పాఠశాలలో ఈరోజే కెరియర్ గైడెన్స్ సెల్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు.

అభిరామ్ అనే విద్యార్థి మాట్లాడుతూ ఈ స్ఫూర్తి కార్యక్రమం ద్వారా తాను ప్రేరణ పొందానని తాను తప్పకుండా ఐఏఎస్




అవుతానని దాన్ని సాధించేందుకు తాను కఠోర దీక్ష చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సతీష్, డిప్యూటీ వార్డెన్ సమత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- పీకే ఓసి ఫిట్ సెక్రటరీ శనిగరపు కుమారస్వామి

మణుగూరు జులై 8 (తెలంగాణ పత్రిక) :మణుగూరు : నేడు జరగబోవు దేశవ్యాప్త సమ్మె ను యావత్ సింగరేణి కార్మిక వర్గం కలిసికట్టుగా సమ్మెను జయప్రదం చేయాలని పీకే ఓసి టు ఫిట్ సెక్రటరీ శనిగరపు కుమార్ స్వామి కోరారు.పివి కాలనీ కేల్ మహేంద్ర భవన్ లో నుండి పీకే ఓసి టు ఫిట్ సెక్రెటరీ శనిగరపు కుమారస్వామి మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరులో జేఏసీ ఆధ్వర్యంలో నేడు జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె నరేంద్ర మోడీ నలభై నాలుగు చట్టాలను ఇరవై తొమ్మిది చట్టాలుగా చేసి వాటిని నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,




కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. బొగ్గు తీసే పనుల్లో పర్మినెంట్ కార్మికులనే నియమించాలని, అలాగే నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాల రాస్తున్న బిజెపి కి బుద్ధిచెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొంతమంది దళారులను అడ్డుపెట్టుకొని వారి యొక్క స్వలాభం కోసం కార్మిక చట్టాలను ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని తిప్పి కొట్టడానికి కార్మికులోకమంతా ఒక్కటై సమ్మెను విజయవంతం చేయడం ద్వారా మాత్రమే మన హక్కులను సాధించుకోగలమని తెలియజేస్తూ, కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కోరుతూ, సింగరేణి కార్మికులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- కొత్త సంవత్సరం లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మించాలి
- 76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి చర్యలు

వేములవాడ, జూలై,08, తెలంగాణ పత్రిక :వేములవాడ అగ్రహారం వద్ద గల శ్రీ ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు మొపు గ్రామాల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అగ్రహారం వద్ద గల శ్రీ ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇల్లు కట్టుకొని ఖాళీ ఫ్లాట్స్ ఉన్నవారికి స్పెషల్ కోటా కింద 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేశామని, వీటిలో వేములవాడ నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇప్పటికే పంపిణీ చేశామని, స్పెషల్ కోట కింద మిడ్ మానేరు నిర్వాసిత గ్రామాల ప్రజలకు నేడు 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, మరో 3 వేల ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ విచారణలో ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలో మిగిలిన వారికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.

వేములవాడ అర్బన్ ప్రాంతంలోని ముంపు గ్రామాల రిజర్వాయర్ నిర్వాసితులకు తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితుల శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఆ దిశగా మనమంతా సంయుక్తంగా పని చేయాలని అన్నారు. భారత దేశంలో ఎక్కడ కూడా పేదలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఖర్చు చేయడం లేదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే పెద్ద ఎత్తున పేదలకు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. 76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ





ప్రస్తుతం జరుగుతుందని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయన హయాంలో ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డుల జారీ చేస్తున్నామని అన్నారు.500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వ్యాపార యూనిట్ల ప్రత్యేకంగా మంజూరు చేసేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్ తెలిపారు. పేదల పట్ల కారుణ్యం తో జిల్లా కలెక్టర్ పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్ ప్రశంసించారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ స్టేట్ రిజర్వు నుంచి మొట్టమొదటి సారిగా 5 వేల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ విప్ మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు ప్రభుత్వ విప్ ప్రత్యేక చోరువతో మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు గజాల లోపు మాత్రమే నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే చెల్లింపు లలో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు.అమ్మ నాన్న చనిపోయిన కేసులలో పిల్లలకు ఆ ఇల్లు వచ్చేలా చూస్తామని అన్నారు. నేడు 847 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని, వీరు కొత్త సంవత్సరం లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఇతర ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, నాయకులు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరం ను పోలీస్ సిబ్బంది సద్వినియోగపర్చుకోవాలి : పోలీస్ కమీషనర్ వెల్లడి

- మందులు వాడేకంటే ముందుజాగ్రత్తలు తీసుకోవడం మంచిది

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 8:
నేడు పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు మెగా వైద్య శిబిరం ను పోలీస్ శాఖ ఆధ్వర్యం మల్లారెడ్డి, నారాయణ హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఈ కార్యాక్రమం నిర్వహించగా ముఖ్య అతిధులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., హజరుకావడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం మెగా వైద్య శిబిరం ను ప్రారంభించారు. ఈ సందర్భముగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడు విధులు నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ,ఆరోగ్యం పై అవగాహన ఎంతో ముఖ్యమనియు, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వ్యాధులు ఏంతో వేగంగా విస్తరిస్తున్నాయని, అట్టి వ్యాధుల భారీన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్నిరకాల ఆహర పదార్థలలో కల్తీ చాలా గలదని, కొన్ని వ్యాదులకు గతంలో వైద్యం అందుబాటు లో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాదునిక వైద్య సదుపాయాలు అందుబాటులో గలవని, ప్రత్యేకంగా ,ఆర్.బి.ఎస్, కంటి పరీక్ష,




ఇ.సి.జి. 2డి ఈకో, క్యాన్సర్ స్క్రిన్నింగ్, బిపి, షుగర్, మొదలగు వైద్య పరీక్షల ద్వారా ఈ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, మనకు అందించే అందుబాటులో గల ఆరోగ్య భద్రతను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ సంవత్సరం ఒక్కసారై నను ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించవలెను. మందులు వాడేదానికంటే ముందు జాగ్రతలు తీసుకోవడం మంచిదని అన్నారు.ఇలాంటి క్యాంప్ ల ఏర్పాటు చేయడం ఎంతో అభినందనియమని, ఈ క్యాంప్ నేడు ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వాహిస్తారని దీనిని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గల సిబ్బంది / పోలీస్ కార్యలయం సిబ్బంది / పోలీస్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది / హెూమ్ గార్డ్సు మరియు వారి



కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యాక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్) శ్రీ బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) శ్రీ రామ్ చందర్ రావు , నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఎ.సి.పిలు శ్రీ రాజా వెంకట్ రెడ్డి, శ్రీ పి. శ్రీనివాసులు, శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీ శ్రీనివాస్ (అడ్మిన్ ), శ్రీ శేఖర్ బాబు ( ఎమ్.టి.ఓ ). శ్రీ తిరుపతి ( వెల్ఫేర్ ), శ్రీ సతీష్ (హెూమ్ గార్డ్సు) పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా? సరళ, మరియు డాక్టర్లు శ్రీ సుధాకర్ రావ్ ( సీనియర్ కార్డియాక్ సర్జన్ ) శ్రీ చంద్ర మోహన్ ( కార్డియాలాజిస్ట్ ) , ( శ్రీ వంశీ ( జనరల్ ఫిజీసియన్ ) , అఫ్రిన్ ( గైనకొలేజిస్ట్) , నిఖిత (అన్ కలజీస్ట్ ) , షాహెూజ్ హైమద్ ( ఆర్థో పెడిక్ ), జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ షకీల్ పాషా పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



చర్ల జులై 08(తెలంగాణ పత్రిక) :మండల కేంద్రములో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ నాయకులు చీమలమరి మురళి పాల్గొని మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన రైతు బిడ్డగా అన్నదాతల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన నాయకుడు దివంగత మహానేత డాక్టర్ వైయస్ఆర్ అని అన్నారు.సంక్షేమానికి బ్రాండ్ అభివృద్ధికి ట్రేడ్ మార్క్‌లా నిలిచి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన చేసిన నాయకుడు దివంగత మహానేత డాక్టర్‌వైయస్ఆర్ 76వ జయంతి సందర్భంగా ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుండేపూడి భాస్కరరావు, ఆవుల పుల్లారావు, నల్లపు శేషగిరి విజయ్ కుమార్ నాయుడు, మేడబట్టిన వాసు, సిరిపురపు శివ, పూజారి రమణయ్య, కారంపూడి సల్మాన్, చీమకుర్తి సాయిచరణ్, పొగాకు సత్తి బాబు, మునిగిన వెంకన్న, మాణికరావు, రాజన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మచ్చ రాజ, కనితి శ్రీను, మామిడి భాను తదితరులు పాల్గొన్నారు.

## వారంలోగా ఎంపిటిసి స్థానాల తుది జాబితా

తెలంగాణ పత్రిక బ్యూరో :తెలంగాణలో మండల ప్రజా పరిషత్ స్థానాల పునర్విభజనపై పంచాయతీ రాజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వారంలోగా ఎంపీటీసీ స్థానాల తుది జాబితాను విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.పలు గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడం,కొన్ని పొరుగు పంచాయతీ



లలో,ఇతర జిల్లాలలో చేరడం వంటి మార్పుల కారణంగా స్థానాల పునర్విభజన చేపట్టనున్నారు.ప్రతి మండలంలో కనీసం 5 ఎంపీటీసీ స్థానాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని శాఖ సూచించింది.ముసాయిదా స్థానాల జాబితాను ప్రచురించాలని అధికారులను ఆదేశించింది.ఈ ముసాయిదా జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, వాటిని సమీక్షించి,పరిష్కరించిన అనంతరం వారంలోగా తుది జాబితాను ప్రకటించనున్నారు.

## ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే కృషి చేస్తుంది మంత్రి పొంగులేటి



తెలంగాణ పత్రిక బ్యూరో :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ,ఈ నెల 14వ తేదీ నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమం ద్వారా పేదలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అంతేకాకుండా గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన అనేక సంక్షేమ కార్యక్రమాలను తమ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.మేము చెప్పిన ప్రతి మాటను నిజం చేసి చూపిస్తున్నాం అని పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం,అని మంత్రి తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి మాట్లాడుతూ, పేదలందరికీ సొంత ఇళ్లు అందించే దిశగా ప్రభుత్వం కృప్త కృషి చేస్తోందని,ఈ పథకం లబ్ధిదారులు ఎవరూ నిరాశ చెందవలసిన అవసరం లేదు అని ఆయన భరోసా ఇచ్చారు.ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు మా ప్రభుత్వ ప్రయత్నాలు ఆగవు అని మంత్రి పేర్కొన్నారు.

## తెలంగాణలో కొత్తగా 157 ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు

తెలంగాణ పత్రిక బ్యూరో :తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థుల చదువుకు ప్రభుత్వం పెద్దపీట వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ నగరాలలోని,బస్తీల్లో కనీసం 20 మంది విద్యార్థులు ఉన్న ఏరియాలలో సర్కారు బడులు లేని చోట ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు



చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మొత్తం 571 ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని భావించిన ప్రభుత్వం,తాజాగా 157 స్కూల్స్ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.63 గ్రామీణ ప్రాంతాలు 94 పట్టణ నగర ప్రాంతాల్లో ఈ 157 ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు చేయాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలల ఏర్పాటుకు కావలసిన సౌకర్యాలు ఫర్నిచర్ సిబ్బంది బడ్జెట్ వంటివి ఆయా జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు సమకూర్చుకోవాలంటూ విద్యాశాఖ అధికారులకు సూచనలు జారీ చేశారు.

## వైఎస్సార్ 76 వ జయంతి సందర్భంగా ఘన నివాళి ఎర్నేని వెంకటరత్నం బాబు



కోదాడ : జూలై 08 (తెలంగాణ పత్రిక) :దిగవంత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళవారం ప్రమీల టవర్ వద్ద ఉన్న మహానేత వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనహృదయ నేతకు నివాళి, రాష్ట్రాన్ని సంక్షేమ యుగానికి తీసుకెళ్లిన మహానేత, అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన నాయకులు, రైతు బంధువుగా ప్రజల ఆశయ నాయకుడిగా చిరస్మరణీయుడైన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్సార్ అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోతాయి. వైయస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో ప్రజా పాలన సాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల కృష్ణారావు, చామర్తి బ్రహ్మం, నెమ్మాది ప్రకాష్ దేవమణి, మైలారిశెట్టి భాస్కర్, గంధం పాండు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

జూలై 08 (తెలంగాణ పత్రిక) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా



జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, ఆధ్వర్యంలో జన్నారం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్లకు బ్రెడ్, పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, గుర్రం మోహన్ రెడ్డి, మచ్చ శంకరయ్య, అజ్మీరా నందు నాయక్, మామిడిపల్లి ఇందయ్య, దాముక కరుణాకర్, గంగన్న యాదవ్, జిలకర గంగన్న, దుమల్ల ప్రవీణ్, కంప సుధీర్ కుమార్,గాజుల సత్తయ్య, కూకటకారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు....

## పార్టీ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి



**నల్లబెల్లి జులై 08 తెలంగాణ పత్రిక :** నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి వైస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రజలకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ ఎస్టి మండలం అధ్యక్షులు బౌ సింగ్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మునీందర్ మామిండ్ల కొమురల్లి సిద్దురి తిరుపతి రావు గుండాల రాజకొమురయ్య పోగుల కుమారస్వామి జెట్టి రామూర్తి జరప్పుల రమేష్ పాల్గొన్నారు

## పెంచిన పెన్షన్ 6వేలు వెంటనే ఇవ్వాలి

- స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలి
- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి ఇండియా నర్సంపేట డివిజన్
- అధ్యక్షులు భూక్య రాజు ఆధ్వర్యంలో ఆర్డిఓ ఉమా రాణి కి మెమోరండం



**నర్సంపేట జులై 08 తెలంగాణ పత్రిక :** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నర్సంపేట డివిజన్ అధ్యక్షులు భూక్యా రాజు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు పాల్గొని నర్సంపేట ఆర్డీవో ఉమారాణికి నర్సంపేట డివిజన్ లో వికలాంగుల పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు,సబ్సిడీ రుణాలు తదితర సమస్యల పరిష్కారంకై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు పాల్గొని మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ లో పింఛన్ల కోసం వికలాంగులు దరఖాస్తు చేసుకున్న క్రొత్త పింఛన్లు రాక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని తెలియజేయడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6వేలకు వెంటనే పెంచి అమలు చేయాలని అన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో దుగ్గొండి మండల్ అధ్యక్షులు చింత కుమారస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఓ లకు ఓటర్ జాబితా శిక్షణ కార్యక్రమం



**ధర్మసాగర్ జూలై8 (తెలంగాణ పత్రిక):** ఓటర్ల జాబితా నిర్వహణ పై అవగాహన కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) లకు ధర్మసాగర్ తహసీల్దార్ గుత్తికొండ సదానందం అధ్యక్షతన మంగళవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్ డి ఓ) డియస్ వెంకన్న హాజరై శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో సమర్థతతో పనిచేయడానికి బి ఎల్ ఓ లకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మాస్టర్ ట్రైనర్స్ బండ రమేష్ రాజేందర్ లు బూత్ స్థాయి అధికారులకు ఓటర్ జాబితా నవీకరణ నమోదులో జాగ్రత్తలు తప్పుడు నమోదుల తొలగింపు ఓటర్ల వివరాలు నమోదు విధానం వంటి అంశాలపై సవివరంగా శిక్షణ ఇచ్చారు.శిక్షణ అనంతరం బి ఎల్ ఓల కోసం ఒక ఆన్‌లైన్ పరీక్ష కూడానిర్వహించారు.ధర్మసాగర్ మండల పరిధిలోని అన్ని బూత్ లెవెల్ అధికారులు ఈ శిక్షణా తరగతుల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ సంతోష్ గిర్ధవర్లు స్పందన అనిత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన

- వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి



**నర్సంపేట జులై 08 తెలంగాణ పత్రిక :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచంద్ర రావు ని హైదరాబాద్ లో వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి,శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారితో మాట్లాడుతూ త్వరలో నర్సంపేట నియోజకవర్గ పర్యటనకు విచ్చెయ్యవలసిందిగా కోరడమైనది , దానికి సానుకూలంగా స్పందించడం జరిగిందని బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి తెలిపారు

## సమ్మెకు దూరంగా ఉండండి ఎం విజయభాస్కర్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ( ఆసిఫాబాద్ ప్రతినిధి):** ప్రస్తుతం నెలకొన్న పోటీ ప్రపంచంలో ఒక రోజు పని గంటలు నష్టపోవటం వల్ల మన కంపెనీ వెనకంజ వేయాల్సిన వస్తుందని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖైరిగుర ఉపరితల గని వద్ద ఉద్యోగులతో మాట్లాడారు. పలు రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్న మన కంపెనీని కాపాడుకోవటం మన అందరి బాధ్యత అన్నారు. కావున కార్మికులు ఒక రోజు టోకెన్ సమ్మె లో పాల్గొనకుండా విధులకి హాజరు అయి లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న , మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులపల్లి ప్రాథమిక పాఠశాలలో హాజరు అయిన విద్యార్థుల తల్లిదండ్రులు



**సదాశివపేట జులై 8 ( తెలంగాణ పత్రిక ) :** ఈ రోజు ప్రాథమిక పాఠశాల నాగులపల్లి లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలు, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, డిజిటల్ విద్యాబోధన, కృత్రిమ మేధా ఆధారిత విద్యాబోధన, తల్లిదండ్రుల భాగస్వామ్యం, నాణ్యమైన విద్యకు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం తదితర విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ, ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు బసంతి,అంజన్న,శివనందం, నగేష్,వీరేశం, విద్యార్థుల తల్లిదండ్రులు పాలుగొన్నారు

## జిల్లాలో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం, 2007 ను పకడ్బందీగా అమలు

- రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎన్. వెంకటేశ్



**ఏటూరునాగారం(ములుగు) జులై8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** ములుగు జిల్లాలో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, 2007 ను పకడ్బందీగాఅమలుచేస్తున్నామని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎన్. వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తల్లిదండ్రులు, వృద్ధుల హక్కులు, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు డివిజన్ లోని తాహసీల్దార్లు, న్యాయ బృందాలతో సమన్వయం చేసుకుంటూ గత 6 నెలల్లో 28 ఫిర్యాదులను స్వీకరించి 24 ఫిర్యాదులకి ఉత్తర్వులు జారీ చేయగా మిగతా 4 విచారణ దశలో ఉన్నాయని ఆయన తెలిపారు.పరిష్కరించిన ఫిర్యాదులలో 2 కేసులలో వారసుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయబడిన భూములను తిరిగి వారి తల్లితండ్రులు పేరు మీద బదిలీ చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యం చేసిన వారసులకు నెలలవారీ పోషణ ఖర్చుగా రూ.3000/- నుంచి రూ.10,000/- వరకు సంబంధిత తల్లిదండ్రులు/ వృద్ధుల ఖాతాలో జమ చేయాలన్న ఆదేశాలు జారీతో అనేక కేసులువిజయవంతంగా పరిష్కారమై, వృద్ధుల పోషణ మరియు రక్షణ సుస్థిరంగా అమలయ్యాయి. వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన లేదావేధింపులకుపాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ స్పష్టం చేశారు.పోషణ ఖర్చులు చెల్లించని వారసులపై తల్లిదండ్రులు పోషణ, వృద్ధుల సంక్షేమ చట్టం, 2007 ప్రకారం ఒక నెల జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంలో తహశీల్దార్లకు వ్యక్తిగతంగా ఇటువంటి కేసులను పర్యవేక్షిస్తూ చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ వృద్ధులను గౌరవించి, వారి సంక్షేమం కోసం సహకరించాలని ఆర్డీఓ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన లేదా వేధింపులకు పాల్పడ్డవారిపై ఫిర్యాదులు ఇవ్వాలనుకున్న వృద్ధులు తాహసీల్దార్ లేదా ఆర్డీఓ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చని ఆర్డీఓ పేర్కొన్నారు.

## రైతులందరూ తప్పకుండ 1912 కి ఫోన్ చేసి తమ విద్యుత్ సమస్యను తెలపాలి

- డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు

**ఏటూరునాగారం(ములుగు)జులై8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బంది ని సంప్రదించి విద్యుత్ పనులు పూర్తి చేసు కోవాలనీ భూపాలపల్లి సర్కిల్ సిఫ్టీ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్నిచేపడుతున్నామనిబి , ఇందులో వంగిన పోల్ లను, లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మద్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని తెలిపారు.ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా 351 వంగిన పోల్లు, లూజ్ లైన్లు -134. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు-36, మార్చినామని తెలిపినారు. రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామనీ, వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. రైతులకు విద్యుత్ ప్రమాదల పట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కరెంటు మోటార్లను కానీ, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు అలాగే దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరఫరా అందించడానికి వ్యవసాయ పంపుసెట్లకు, కెపాసిటర్లు ఎంతగానోఉపయోగపడుతున్నాయని అన్నారు. కెపాసిటర్లు - పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని, లో వోల్టేజి సమస్య ఉండదని అన్నారు. కెపాసిటర్లు అమర్చడం వలన రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ అన్నారు. ఆ పిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్ కి వెళ్తుంది. సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే పెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబందిత రోడ్ అధికారికి ఆ సమాచారం వెళ్తుంది. ఆ ఏర్పాత ఏఈ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను సుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్ లో నమోదు చేయడం తో ఆ సమాచారం వెళ్తుంది. ఆ ట్రాన్స్ఫార్మర్ ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడం తో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళ్తుంది ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే ఇస్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు.

## ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలి

- రైతులకు ఆయిల్ పామ్ సాగు, లాభాలపై అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





**ఏటూరునాగారం(ములుగు) జులై8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ఆయిల్ పామ్ సాగు, లాభాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణము, ప్రొసెసింగ్ ఇండస్ట్రీ (ఫ్యాక్టరీ) నిర్మాణము పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆయిల్ పామ్ పంట సాగు పై, ఆయిల్ ఫామ్ కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణం కోసంఅవసరమైనడాక్యుమెంట్స్, పర్మిషన్స్, మౌలిక వసతుల కల్పన, కావలసిన ఏర్పాట్ల పై వివరంగా జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ హార్టికల్చర్ సహకార, సంఘాల బలోపేతం, రైతుల సౌకర్యార్థం అనేకపథకాలుప్రవేశపెడుతుందని తెలిపారు.పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. పామ్ ఆయిల్పంట సాగు ద్వారా రైతులకు అనేకలాభా లుచేకూరు తాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియపరచాలన్నారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యమునకు మించి సాధించాలని, లబ్ధిదారుల ఎన్నిక, రైతుల నుండి దరఖాస్తులను, రైతు వాటా సేకరణ, ప్లాంటేషన్ పూర్తి, మొదలగు పనులను, ఆయిల్ ఫామ్ కంపెనీ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన ఆయిల్ ఫామ్ విస్తీర్ణం లక్ష్య%శీ% 3000 ఎకరాలు సాధించడానికి వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు కలిసి ఒక నిర్దిష్ట ప్రణాళికలు తయారు చేసి ఈ మొదటి సీజన్ లోనే 75% లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి వారంలో బుధవారం, శనివారం గూగుల్ మీట్ ఏర్పాటు చేసి తద్వారా ప్రగతిని వివరించాలని, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారిని ఆదేశించారు.జిల్లాలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయింపు, సంబంధించిన అనుమతులు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు త్వరగా చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి డి. సంజీవరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా ఇండస్ట్రీస్ అధికారిసిద్ధార్థ రెడ్డి, డి ఈ ఆర్ డబ్లు ఎస్ వెంకట సతీష్, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరావు, కే.ఎన్ బయోసైన్స్ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ వి.వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతోకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల నియోజకవర్గం జులై 08 తెలంగాణ పత్రిక :** దామెర మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే మంజూరు అయిన ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తిచేసెలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వారం రోజుల్లోగా ప్రారంభించకుంటే వారి మంజూరు ని రద్దు చేసి, అర్హత కలిగిన వారికి ఇస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై నిర్లక్ష్యం వహించవద్దని,ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లు నిర్మించుకొని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించేలా ప్రోత్సహించాలని అధికారులను కోరారు

## వాహనాల తనిఖీ చేసిన పోలీసులు



**ఎల్లారెడ్డి, జులై8(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండలం పద్మాజీవాడి ఎక్స్ రోడ్డు సమీపంలో ఎస్సై పుష్పరాజ్ మంగళ వారం వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు.మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని,అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపా రు.అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మె ట్ వాడాలని,వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు.ఈ కార్య క్రమ ంలో ఏఎస్సై జగదీష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటో స్టూడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



- బాధితులకు కుటుంబ భరోసా చెక్కులను అందజేసిన రాష్ట్ర నాయకులు



**సదాశివపేట జులై 8 (తెలంగాణ పత్రిక ) :** సదాశివపేట పట్టణంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళ వారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నైవేద్యాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని అందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ సంక్షేమ సంఘం కోశాధికారి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్,లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కుటుంబ భరోసా బాధితులు సామల రవికుమార్ కుటుంబ సభ్యులకు రూ 1,60,000 చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబ భరోసా ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి జయచింతన్, కోశా ధికారి కరుణాకర్, నాయకులు శ్రీనివాస్, మహేష్, శ్రీకాంత్, రుమాండ్ల రాజు, బండారి పాండు, మల్లేశం సత్యనారాయణ, వివిధ మండల, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



- స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్

**ఎల్లారెడ్డి, జులై8(తెలంగాణ పత్రిక):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సదాశివనగర్ మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని భూంపల్లి గ్రామంలో వనమహోత్సవంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహో త్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం ప్రభుత్వం ఉచితంగా మొక్కలను అందిస్తుం దన్నారు.ప్రతి ఒక్క పౌరుడూ మొక్కలు నాటి పర్యావ రణ పరిరక్షణకు దోహదప డాల న్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఏపిఓ శ్రీనివాస్,టెక్నీకల్ అసిస్టెంట్ సంతో ష్,పంచాయతి సెక్రెటరీ సునంద పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివి

■ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 8:** ఈరోజు మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా మరియు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, నూడా చైర్మన్ కేశ వేణు, పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నిజామాబాద్ జిల్లాతో ఎంతో అవినాభావ సంబంధం ఉంది అని, ఆయన ఒక పుట్టినరోజును నిజాంసాగర్ లో జరుపుకున్నారు అని, అదేవిధంగా గుత్ప అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్షల ఎకరాలకు నీరు అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి ది అని ఆయన అన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రస్తుతం మనతో ఉంటే జాతీయ కాంగ్రెస్లో ఉన్నత స్థాయిలో ఉండేవారు అని రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకత్వంలో ఉన్నప్పుడు జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర నాయకులుగా తీర్చిదిద్దింది ఆయనే అని ప్రస్తుతం ఆయన శిష్యుడుగా మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు అని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరు అని, ఆయన ఆశయాలను ఆలోచనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకు వెళ్తున్నారని దానికి మనందరం మద్దతుగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూడా చైర్మన్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన నాయకుడని రైతులకు 24 గంటల విద్యుత్ అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు, విద్యార్థుల చదువుల కోసం స్కాల్ షిప్ లు అందించి ఎంతో మందికి ఉచిత విద్యుత్ అందించాడని, రాష్ట్రాన్ని ఐటీ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లిన నాయకుడని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రామ్ భూపాల్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అని, జిల్లాకు ఎత్తిపోతల పథకాలు అందించి సాగు తాగు నీరు అందించాడని ఆయన అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని ఆయన మార్గంలోనే రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా సెల్ అధ్యక్షులు యాదగిరి, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఫిషర్మాన్ చైర్మన్ శ్రీనివాస్, నగర సెల్ అధ్యక్షులు వినయ్, డెలిగేట్ లవంగ ప్రమోద్, స్వామి గౌడ్, ముశ్న పటేల్, సంగెం సాయిలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గడ్డి మందు లభ్యం



**వాంకిడి జూలై 8 (తెలంగాణ పత్రిక):-** అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గడ్డి మందు ను వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ గారి వివరాల ప్రకారం ఏఎస్ఐ పోశెట్టి మరియు పోలిస్ సిబ్బందితో కలిసి రాత్రి 9 గంటల సమయం లో వాహనాలను తనిఖీ చేస్తుండగా మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ కు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా వారి వద్ద 40 లీటర్ల నిషేధిత "గడ్డి మందు" లభ్యమైందని ,నిందితులు మంచిర్యాల జిల్లా భీమిని మండలానికి చెందిన ఇందూరి అశోక్ ,చంద్రశేఖర్ గా గుర్తించి అనంతరం వారి వద్ద నుంచి గడ్డి మందును స్వాధీనం చేసుకొని, ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ గారు వెల్లడించారు.

# ఐఐటీలో సీటు సాధించిన శ్రీవేద పూర్వ విద్యార్థిని



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 8 :** జాతీయస్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి మార్కులు సాధించిన పొతంగల్ మండలం జల్లాపల్లి గ్రామానికి చెందిన ధరావత్ మమత ఐఐటీలో సీటు సాధించింది. కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్ లో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న మమత 9.8 గ్రేడింగ్ మార్కులతో మండల స్థాయిలో 10వ తరగతిలో టాపర్ గా నిలిచింది. ఇంటర్ విద్యను హైదరాబాదులోని గురుకుల సిఓఈ కళాశాలలో చదువుకున్న మమత ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 994 మార్కులను సాధించింది. జేఈఈ మెయిన్స్ లో జాతీయస్థాయిలో ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులను సాధించింది. మధ్యప్రదేశ్ లోని ఇండోర్ ఐఐటీలో బీటెక్ సీటు సాధించింది. ఐఐటీలో గణితం కంప్యూటర్ విభాగంలో సీటు దక్కినట్లు ధరావత్ మమత తెలిపింది. వ్యవసాయ గిరిజన కుటుంబంలో జన్మించిన ధరావత్ మమత జాతీయ స్థాయిలో జేఈఈ మెయిన్స్లో ప్రతిభను కనబరిచి ఐఐటీలో సీటు సాధించడం పట్ల శ్రీవేద హైస్కూల్ డైరెక్టర్ తెల్ల రవికుమార్ కరస్పాండెంట్ తెల్ల అక్షర ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని గ్రామీణ ప్రాంతంలో చదువుకొని జాతీయస్థాయిలో ఐఐటీలో సీట్ సాధించడం ఆమెలోని ప్రతిభకు నిదర్శనమని అభినందించారు. పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు అందించిన విద్య క్రమశిక్షణ వల్ల ఉన్నత స్థితికి చేరుకోవడం జరిగిందని ధరావత్ మమత తెలిపింది.

# మంచాల మండలం లింగంపల్లిలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

■ ప్రజాసంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడిన కాంగ్రెస్ నాయకులు



**మంచాల జూలై 08 (తెలంగాణ పత్రిక):-** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మంగళవారం మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు అనిరెడ్డి జంగారెడ్డి, బూరుగు లింగం ల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదల సంక్షేమానికి వైఎస్ రాజశేఖర రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, వ్యవసాయ సంక్షోభాన్ని తన మార్క్ తో పారద్రోలి రైతును రాజు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్, ఉచిత విద్యుత్, సబ్సిడీపై రుణాలు, ఆరోగ్యశ్రీ, రుణమాఫి తదితర పథకాలతో పాటు అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టారని నాయకులు అన్నారు. అనంతరం వృద్ధులకు పేదలకు పండ్లు పంచిపెట్టారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, పెర్క మూర్తి, ఎడమ నరేందర్ రెడ్డి, జెనిగె వెంకటేష్ యాదవ్, మార సురేష్, బూరుగు ఐలేష్, అవుతాపురం శ్రీరాములు, బత్తుల ఎల్లారెడ్డి, అమ్మనబో లు, భరత్ రెడ్డి, పాండల శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, పంతంగి కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బద్దుల కుమార్, పెర్క శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, సేవాదల్ మండల కార్యదర్శి రాచకొండ సురేష్, బూర రమేష్, ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు





**మణుగూరు జులై 8 (తెలంగాణ పత్రిక) :** మణుగూరు: అంబేద్కర్ సెంటర్ రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురుజాల గోపి అధ్యక్షతన, రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వీటీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైస్సార్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మరపురానివని గుర్తు చేశారు. వైయస్సార్ ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సీనియర్ నాయకులు. షబానా, కోరి శ్యామల, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, జనరల్ సెక్రెటరీ రెడ్డి బోయిన రేణుక నాంపల్లి రమణ. మరియు ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఎండి నూరుద్దీన్, పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, పింగళి మాధవరావు, బుర్ర బాబు, మధు, సోషల్ మీడియా తదితరులు పాల్గొన్నారు.

# జూలై 17న నిర్వహించబోయే రైల్ రోకో ట్రైలర్ మాత్రమే

- దేశమంతా రాజ్యాంగం పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డికి చెప్పి జీవో ఇప్పించాలి
- ఢిల్లీలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకరుల సమావేశం
- బీసీ బిల్లు ఆమోదించకపోతే రైలు చక్రాలను ముందుకు కలదలనిచ్చేదే లేదు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం తక్షణమే ఆమోదించాలి
- 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయవచ్చు
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బీసీలకు మోసం చేస్తున్నాయి
- బీజేపీ డీఎన్ఏలోనే బీసీ వ్యతిరేకత ఉంది బీసీ బిల్లును ఆమోదించకపోతే రెండున్నర కోట్ల బీసీ
- బిడ్డలు బీజేపీకి గుణపాఠం చెబుతారు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 8:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్సీ కవిత... "ఒక్క రైలు చక్రాన్ని కూడా కదలనివ్వబోము. డెక్కన్ నుంచి ఢిల్లీకి రైళ్లను రానిచ్చేది లేదు. ఆ స్థాయిలో రైల్ రోకో చేపడుతాము. బిల్లును ఆమోదించకపోతే రెండున్నర కోట్ల తెలంగాణ బీసీ బిడ్డలు బీజేపీకి గుణపాఠం చెబుతారు" అని వ్యాఖ్యానించారు. రైల్ రోకో కేవలం ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకో ను నిర్వహిస్తామని హెచ్చరించారు. బీజేపీ డీఎన్ఏలోనే బీసీ వ్యతిరేకత ఉందని మండిపడ్డారు. రైల్ రోకోకు మద్ధతు, బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు.
స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి రెండేళ్లు కావస్తున్నా వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తాము చేసిన పోరాటాలు, ఉద్యమాలతో దిగొచ్చిన ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లులను ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. 2014లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత రాహుల్ గాంధీకి అకస్మాత్తు బీసీల పట్ల ప్రేమను ఒలకపోయడం మొదలుపెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఇంకా కులగణన నిర్వహించలేదని ఎండగట్టారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డీ) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమే జీవో జారీ చేసి పెంచిన రిజర్వేషన్లను అమలు చేయవచ్చని, కాబట్టి రాజ్యాంగాన్ని పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక ఫోన్ కాల్ చేసి జీవో ఇవ్వమని ఎందుకు సూచించడం లేదు ? 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో జీవో ఇప్పించాలని రాహుల్ గాంధీకి డిమాండ్ చేశారు. తాము ఓబీసీనని చెప్పుకునే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆ వర్గాలకు న్యాయం చేసే అవకాశం లభించిందని, తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్ల తరహాలో తెలంగాణ బీసీ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రతిపాదించారు.
కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని, కానీ ముఖ్యమంత్రి అంత దూరం ఆలోచించకుండా ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బీజేపీ కృషి చేయాలని, అప్పుడే ఆ పార్టీని ప్రజలు విశ్వసిస్తారని స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా బీసీ బిల్లు గురించి మాట్లాడకపోవడం దారుణమని మండిపడ్డారు.
ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమల్లోకి వచ్చిన తర్వాత సుప్రీం కోర్టు విధించిన 50 శాతం రిజర్వేషన్ల పరిమితిదాటిపోయిందని, 16 రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, కాబట్టి రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి న్యాయపరమైన చిక్కులు ఉండవని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో అనేక లోపాలు ఉన్నాయని, 2014లో కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 52 శాతం బీసీలు ఉన్నట్లు తేలిందని, ఇప్పుడు కాంగ్రెస్ చేపట్టిన సర్వేలో బీసీలు కేవలం 46 శాతం మాత్రమే ఉన్నట్లు తేల్చారని వివరించారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల్లో హాఫ్ సెంచరీ చేశారని, రాష్ట్రంతో తక్కువ.. ఢిల్లీలో ఎక్కువగా ఉంటారని ఎద్దేవా చేశారు. ప్రాంతీయ పార్టీల తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని పరిరక్షించడమే కాకుండా అభివృద్ధి చేయడంలో ముందుందని పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్ లో అఖిలేష్ యాదవ్, ఒడిశాలో నవీన్ పట్నాయక్, తమిళనాడులో జయలలిత వంటి వారి నాయ కత్వం లోని ఆయా పార్టీల ద్వారా ప్రజలకు లబ్ది జరిగిందని అన్నారు

# నేడు జరిగే సార్వత్రిక సమ్మెకు ఎం సి పి ఐ (యు) సంపూర్ణ మద్దతు

- సార్వత్రిక సమ్మెకు మద్దతునిద్దాం కార్మిక లోకానికి అండగా నిలబడదాం
- ఎం సి పి ఐ (యు)నర్సంపేట డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ పిలుపు



**నర్సంపేట జూలై 08 తెలంగాణ పత్రిక :** దేశవ్యాప్తంగా రేపు జూలై 9 వ తేదీన జరప తలపెట్టిన సకల జనుల సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడానికి ఎం సి పి ఐ (యు) పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని, సమ్మె విజయవంతానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, దేశవ్యాప్త సమ్మెకు మద్దతునిచ్చి, కార్మిక లోకానికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. దుగ్గొండి మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేసుకోవాలని, ప్రతి ప్రభుత్వ- ప్రైవేటు రంగంలో పనిచేసే కార్మికుడికి కనీస వేతనం 26 వేలు ఇచ్చే విధంగా ఉండాలని, విద్య - వైద్యం పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉండాలని, ఎం ఎస్ స్వామినాథన్ సిఫారసులను దేశవ్యాప్తంగా అమలు చేయాలని, రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించి అమలు చేయాలని, కార్మిక చట్టాలు కార్మికుల శ్రేయస్సుకు ఉపయోగపడేలా చట్టాలను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గంభీరావుపేటలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 8 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా వారు హమీద్ మాట్లాడుతు
వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు వినగానే ప్రతి ఒక్కరికి ముందుగా గుర్తుకు వచ్చే అంశాలు ఆరోగ్యశ్రీ 108,104, ఆరోగ్య వాహన సేవలు, విధ్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, విధ్యా వైద్యం కొరకు పెద్ద పీటవేశారు సామాన్యుడి జీవితానికి సంబంధించి మంచి పథకాలకు రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు, ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు, వైయస్సార్ 2023 లో చేసిన పాదయాత్రలో భాగంగా రాష్ట్ర ప్రజల కష్ట సుఖాలను నేరుగా తెలుసుకుని, 2004 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇలా ప్రజల సంక్షేమ పథకాలు ఎన్నో కల్పించిన గొప్ప నాయకుడు వైఎస్సార్
అంటూ గుర్తు చేశారు,2009 లో ఎన్నికలలో భాగంగా వైయస్సార్ చేసిన సేవలను గుర్తించిన ప్రజలు రెండవసారి ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు పొంది కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేశారని గుర్తు చేశారు వైయస్సార్ రాజకీయ చరిత్రలో ఎన్నడు ఓటమి ఎరుగని మహానేతగా అంటూ అభివర్ణించారు,
ఆరుసార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎంపీగా గెలిచి రెండుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజల మన్నలను



పొందిన మహా నాయకులు వైయస్సార్ అని కొనియాడారు, ప్రజల సమస్యలపై నిబద్ధతతో పనిచేసి ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం పొందారన్నారు, వైయస్సార్ జయంతి సందర్భంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య, సోషల్ మీడియా శంకర్, పాక్స్ డైరెక్టర్
మల్యాల రాజ్వీర్, ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు నుశ్రుతుల్లా, బంగ్లా రాజు గౌడ్, యువనాయకులు దేశెట్టి రాజశేఖర్, మల్లయ్య యాదవ్ వేశాల వెంకటి, బంటు ప్రసాద్, లక్కం
నాంపల్లి, బాబు, ఎగదండి మహేష్, టేకుమల్ల ప్రవీణ్, లక్ష్మణ్ తదీతరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

■ అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ "ఇల్లందకుంట"



**జమ్మికుంట జూలై 08 (తెలంగాణ పత్రిక) :** ఆషాఢ శుద్ధ పౌర్ణమి గురు పౌర్ణమి తేది10-07-2025 గురువారం రోజును పురస్కరించుకొని ఇల్లంతకుంట ఆర్యవైశ్య సత్రంలో ఉదయం:09:50 నిమిషాలకు సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా వ్రతంలో పాల్గొనే దంపతులు తేది 09-07-2025 రోజున సాయంత్రం:04:00 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోగలరు అని ఇల్లందకుంట ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడు కాసం నగేష్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# పచ్చిరొట్ట సాగుపై అవగాహన





**కథలాపూర్ తెలంగాణ పత్రిక జూలై 8 :** పచ్చిరొట్ట ఎరువులు అయినా జీలుగు, జనుము, వాడి నేల ఆరోగ్యం పెంచుకో వచ్చిని మండల వ్యవసాయ అధికారి యోగిత ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగు, జనుము వేసుకున్న రైతులు పూత దశలో ఉన్నప్పుడు నీళ్లలో కలియ దున్నాలి ఇది బాగా మురగడానికి సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఒక ఎకరానికి 100 కిలోల చొప్పున వేసుకుని వారం నుండి పది రోజులు బాగా పొలానికి నీరు పెట్టి ఆ పచ్చి రొట్టెను బాగా మునిగిపోవడానికి కలానికి సేంద్రియ ఎరువుగా అందిస్తుంది దీని వలన నీళ్లలో సేంద్రియ కర్బనం పెరిగి పంట దిగుబడి అధికంగా వస్తుంది ఈ జీలుగు జనుము వేసిన రైతులు ఒక ఎకరానికి ఒక యూరియా బస్తా తగ్గించుకొని రెండు బస్తాల యూరియా పంట మొత్తానికి వేస్తే సరిపోతుంది దీని వలన రైతులకు ఒక బస్తా యూరియా మిగులుతుంది అలాగే నెలను ఆరోగ్యానికి కాపాడిన వారు అవుతారు మరియు అధిక చీడపీడల నుండి పంటను కాపాడుకోవచ్చు కాబట్టి రైతు సోదరులు యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడకూడదని మండల వ్యవసాయ అధికారి సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యోగిత ఏఈవోలు , శేఖర్, హరీష్, నవిత, సంధ్య, సుష్మ, బొమ్మెన గ్రామ రైతులు అల్లూరు బాపురెడ్డి, కొమ్ముల కిషన్ రెడ్డి, లక్ష్మయ్య, పాల్గొన్నారు

## రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి, జూలై 08 (తెలంగాణ పత్రిక) :** దివంగత నేత, అపర భగీరథుడు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణం, మెయిన్ రోడ్ లో గల ఆ మహానీయుడి విగ్రహానికి మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా,యూత్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూళ్ల లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు

- రాష్ట్రంలోనే ప్రథమంగా జిల్లాలో అమలు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక 08 :** జిల్లాలోని 458 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్టు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జెడ్పి.హెచ్.ఎస్ లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులకు కట్టెల పొయ్యి పై ఆహార పదార్థాలు సిద్ధం చేయవద్దని సూచించారు. దీంతో వాతావరణ కాలుష్యం, ఇతర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జిల్లాలోని 458 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టవ్ పై సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధముగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టవ్ లపై సిద్ధం చేయనున్నారు. ఇందులో భాగంగా ముందుగా సిరిసిల్ల లోని గీతా నగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించారు.

# ఐఐటీ సీటు సాధించిన ధారావత్ మమతకు ఘన సన్మానం

## సామాజిక సేవ కార్యకర్త ఎంఏ. హకీమ్



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 8 :** పోతంగల్ మండలంలోని జల్లాపల్లి గ్రామానికి చెందిన ధరావత్ మమత ఐఐటీలో సీటు సాధించడంతో ఆమెను సామాజిక కార్యకర్త ఎం.ఏ. హకీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త డాక్టర్ ఏంఏ హకీమ్ తో పాటు గ్రామస్తులు యువకులు విద్యార్థినికి దారవత్ మమతకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. గిరిజన పేద కుటుంబంలో జన్మించిన మమత పదవ తరగతిలో మండల టాపరుగా నిలవడం ఇంటర్లో 994 మార్కులు సాధించడం ఐఐటీలో సీటు సాధించడం అభినందనీయమని ఎం ఏ హకీమ్ అన్నారు. జలపల్లి గ్రామాన్ని జాతీయ స్థాయిలో నిలిపిన మమతను అభినందించారు తల్లిదండ్రులు గురువులకు పేరు తెచ్చిన మమత గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఎస్ఐ సునీల్ మాట్లాడుతూ..... ఒకే కుటుంబంలో నలుగురు ఇంజనీరింగ్ విద్యను చదువుతుండడం పట్ల తండ్రీ మిత్యా నాయక్ ను ప్రశంసించారు గ్రామీణ ప్రాంతంలో చదువుకొని ఐఐటి సీట్లు సాధించడం గర్వకారణం అన్నారు. శ్రీవేద పాఠశాల యాజమాన్యం ను ఎస్ఐ సునీల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఎస్సై సునీల్ గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ శ్రీవేద పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఎజాస్ ఖాన్ గ్రామ పెద్ద షేరు కారోబారి వసరం ఫీల్డ్ అసిస్టెంట్ దేవీ సింగ్ గ్రామ యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయం, అంగన్వాడీ కేంద్రంలో మరమ్మత్తు పనులు

- మండేపల్లిలో కలెక్టర్ సందీప్ కుమార్
- ఝా ఇటీవల ఆకస్మిక తనిఖీ
- కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు పూర్తి






**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జూలై 08 :** తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని విద్యాలయాల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు మరమ్మత్తు పనులు పూర్తి చేశారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో కలెక్టర్ ఇటీవల ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో మరమ్మత్తులు, అంగన్వాడీ కేంద్రంలో స్లాబ్ నుంచి నీరు కారుతూ, పాఠశాల రెండు వరండాల్లో గోడలు లేక ఇబ్బందిపడుతున్నారని కలెక్టర్ గుర్తించారు.సమస్యలకు పరిష్కారం

తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండు వరండా ల్లో రూ. 22 వేలతో గోడలు నిర్మించి, ప్లాస్టరి ంగ్ పనులు, అలాగే బడి నేమ్ బోర్డు రిపేర్ చేయించి బిగించారు. అంగన్వాడీ కేంద్రంలో రూ. 20 వేలతో స్లాబ్ కు మరమ్మ త్తు పూర్తి చేసి, ఫ్యాన్ వినియోగంలోకి తీసుకు వచ్చారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా త నిఖీతో తమ విద్యాలయాల్లో సమస్యలు పరి ష్కా రం కావడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# శివయ్య నీకు తెలివి ఉండే నా తలరాత ఇలా రాసావా

- దేవుడికి లేఖ రాసి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు



**వేములవాడ, జూలై, 08, తెలంగాణ పత్రిక :** నీకు తెలివి ఉండే నా తలరాత ఇలా రాసావా? నీ కొడుకు అయితే ఇలానే రాస్తావా? మేము నీ కొడుకులం కాదా? అంటూ దేవుడిని నిలదీస్తూ లేఖ రాసిన రోహిత్ అనే యువకుడు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడక పట్టణం కు చెందిన దీటి రోహిత్(25) అనే వ్యక్తి ఎమ్మెస్సీ పూర్తి చేసి ప్రస్తుతం బీఎడ్ చదువుతుండగా, డాక్టర్ అవ్వాలనే తన కల నెరవేరక ఎప్పుడూ అసంతృప్తిగానే ఉంటాడని తెలిపిన కుటుంబ సభ్యుల దీంతో జీవితంపై విరక్తి చెంది దేవుడికి లేఖ రాసి ఆత్మహత్యకు పాల్పడిన రోహిత్.

ఒక మంచి ఆత్మహత్య లేఖ రాయాలన్న తన కోరిక నెరవేరిందని, చావడం కంటే బ్రతకడంలోనే బాధ ఎక్కువ అంటూ లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్న యువకుడు రోహిత్.

# పోచమ్మ బోనాల పండుగ కేంద్రమంత్రికి, స్థానిక ఎమ్మెల్యేకు ఆహ్వానం

- చెల్యాల గ్రామ పోచమ్మ ఆలయ కమిటీ





**కొడిమ్యాల జులై 08.తెలంగాణ పత్రిక :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మతల్లి ఆలయంలో జూలై 13 (ఆదివారం)న నిర్వహించనున్న బోనాల వేడుకలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ కు అనంతరం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు బోనాల వేడుకలకు హాజరయ్యేలా పోచమ్మ ఆలయ నిర్మాణ కమిటీ ఆహ్వానం తెలిపింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మంగళవారం కరీంనగర్ మహాశక్తి ఆలయంలో కేంద్ర మంత్రిని,అలాగే ఎమ్మెల్యే నివాసంలో మేడిపల్లి సత్యంను కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి,అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. వీరు బోనాల పండుగలో పాల్గొనాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ. వి.మల్లారెడ్డి,గ్రామ నాయకులు సునీల్ రెడ్డి,శేఖర్ రెడ్డి,మల్లారెడ్డి, రాధాకృష్ణా రెడ్డి,గోపాల్ రెడ్డి,ప్రవీణ్,తిరుపతి రెడ్డి,కార్తిక్ రెడ్డి,కొమురయ్య,అనిల్,రాజు,సతీష్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,రమేష్ తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితి లో రక్తదానం చేసిన మహేష్



**తెలంగాణ దినపత్రిక జూలై 8 ధర్మారం :** ధర్మారం మండలం పత్తిపాక గ్రామ యువకుడు రేశవేని మహేష్ యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. గురువారం రోజున మహేష్ కరీంనగర్ జిల్లాలోని చల్మెడ ఆనందరావు హాస్పిటల్ లో అత్యవసరంగా ఒక పేషెంట్ కి కెమోథెరపీ కొరకు పాజిటివ్ రక్తం అవసరం ఉన్నదని తెలియగా వెంటనే హాస్పిటల్ కి వెళ్లి ఒపాజిటివ్ రక్త దానం చేశారు. పేషెంట్ బంధువులు మహేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేస్తూ యువకులకు ఆదర్శంగా నిలుస్తున్న మహేష్ ను హాస్పిటల్ వైద్య సిబ్బంది,ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా రేశవేని మహేష్ మాట్లాడుతూ. నేను మూడున్నర సంవత్సరాల కాలంలో 11సార్లు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. యువకులు ఎలాంటి అపోహాలు పెట్టుకోకుండా రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల ఒక పేషెంట్ను కాపాడుతామని తెలిపారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికి మరువలేనివి

- మండల అధ్యక్షులు జయరాం రెడ్డి



**మంగపేట,జులై 08(తెలంగాణ పత్రిక) :** రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచన మేరకు,

మంగపేట మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు తెలిపి మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయరాం రెడ్డి ఆధ్వర్యంలో దివంగత నేత స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ అనే మూడు అక్షరాల పదం చాలా ప్రత్యేకమైనది వైయస్సార్ అంటే యూరిపుల సోమయాజుల రాజశేఖర్ రెడ్డి అని ఆయన జులై 8 తారీఖు నాడు 1949 పులివెందులలో జన్మించారు వైఎస్ఆర్ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచారు ఆయన రాజకీయ ప్రయాణం విధానాలు మరియు ప్రజా సేవా కార్యక్రమాలకు ఆయనను ప్రజానాయకుడిగా ప్రసిద్ధి చేస్తాయి పుట్టిన ప్రాంతం రుణం తీర్చుకోవాలని ఒక్క రూపాయికే వైద్యం చేసి రూపాయి డాక్టర్ గా పేరొంది , అనతి కాలంలో 1978లో మొదటిసారిగా పులివెందుల నుండి శాసనసభ్యునిగా గెలుపొంది సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి ప్రజల మద్దతుతో వరుసగా ఓటమనేది తెలియకుండా 14 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు చేరువై 1980 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో వివిధ శాఖలకు మంత్రిగా తనదైన శైలిలో బాధ్యతలు నిర్వహించి 2004 లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చి మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించి వ్యవసాయం సాగునీరు జల యజ్ఞం 26 సాగునీటి ప్రాజెక్టును పొట్టు చేసి 20 లక్షల ఎకరాకు దాకా నీరందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిది అదేవిధంగా రైతన్నను రాజును చేయడమే ధ్యేయంగా ఉచిత విద్యుత్ సదుపాయాన్ని ప్రవేశపెట్టిన ఘనత అయినది రైతు సంక్షేమం కొరకు రైతు రుణమాఫీ సబ్సిడీ రుణాలను బీమా పథకాలను ప్రవేశపెట్టి కాంగ్రెస్ పార్టీ అంటే రైతన్నల పార్టీ అని మరొకసారి రుజువు చేసిన రాజశేఖర్ రెడ్డి, అదేవిధంగా పేదవాడు పెద్ద హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య సమస్యలు పరిష్కారం కావాలనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టి అందులో ఉచిత హార్ట్ సంబంధించినవి కిడ్నీ సర్జరీలు మెడికల్ ట్రీట్మెంట్లు ఆరోగ్యశ్రీలో చేర్చి ఎంతోమందికి పేదవాళ్లకు ఉపయోగపడే విధంగా చేసి 108 అంబులెన్స్ సేవా అనేది ఉచితంగా వెంటనే వచ్చి ఏ సందర్భంలో ఉన్నా కూడా ప్రాణాలను కాపాడిన సందర్భం గుర్తు చేస్తూ అదేవిధంగా ఉచిత మధ్యాహ్నం భోజనం ఉచిత పాఠ్య పుస్తకాలు ఇందిరా ప్రియదర్శిని గృహాలు ఉపాధి హామీ పథకం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెంది మన మధ్య లేకపోవడం బాధాకరం అని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ, నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ను సందర్శించిన డీఐఈఓ జాదవ్ గణేష్ కుమార్

- అడ్మిషన్ లు పెంచాలి
- విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చూడాలి



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 08 :-** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ను మంగళవారం రోజునా డీఐఈఓ జాదవ్ గణేష్ కుమార్ సందర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమావే శాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ కాలేజీ లో అడ్మిషన్ లు పెంచాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని దిశా చేశారు. ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్ శంకర్ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం





**రాయికల్ జూలై 8(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల్ మోడల్ స్కూల్ మరియు కాలేజీలో డిస్టిక్ 320జి లయన్స్ క్లబ్ ఏర్పడి పది సంవత్సరాలు అయినా సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహారాజు కోదండ రాములు పిలుపు మేరకు సోమవారం రోజున దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రంజిత్ కుమార్ న్యాయవాది ఆధ్వర్యంలో ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినులకు ఘనంగా సన్మానించి మెమొంటో సత్కరించారు .మరియు ఇటిక్యాల్ ప్రైమరీ స్కూల్లో సుమారు 50 మంది విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు మరియు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొడుగం అంజిరెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, మండలోజు శ్రీనివాస్ ,కనపర్తి శ్రీనివాస్ మరియు విద్యాబోధన సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూరగాయల పెంపకంతో స్వయం సమృద్ధి సాదించాలి



- గత 9 సంవత్సరాలుగా కూరగాయల విత్తనాలు పంపిణీ

**చర్ల, జూలై 8 ( తెలంగాణ పత్రిక) :** వనవాసీ కళ్యాణ పరిషత్ గౌరవ సలహాదారు బీవీఎస్ఎల్ నరసింహారావు ఆదివాసీలు తమ పెరటిలో కూరగాయల పెంపకం చేపట్టి స్వయం సమృద్ధి సాదించాలని అన్నారు. సంస్థ ద్వారా పంపిణీ చేసేందుకు వచ్చిన కూరగాయల విత్తనాలను నరసింహారావు, వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత పలువురు ఆదివాసీలకు పంపిణీ చేసారు. స్దానిక కొమరం భీం విద్యార్ది నిలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చర్ల మండలంలోని సుమారు 50 గ్రామాలలోని గిరిజనులకు కూరగాయల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సుమారు 4 వేల విత్తన ప్యాకెట్లు మండలానికి చేరుకున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా గిరిజన గ్రామాలకు తమ కార్యకర్తలు వెల్లి విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు, గిరిజన గ్రామాల ప్రజలు పోషకా హారం దొరకక అనారోగ్యంతో బాధపడు తున్నారని, పెరటిలోనే పోషకాహారంతో కూడిన కూరగాయలు పండించేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. దీనికి తోడు గిరిజన గ్రామాల ప్రజలు వర్షాకాలంలో కూరగాయలు కొనుగోలు చేసేందుకు మైదాన ప్రాంతాలకు రావాలంటే వాగులు, వంకలు పొంగి, రహదారులు మూసుకుపోయి ఇబ్బందులు పడుతుంటారని, ఇటువంటి ఇబ్బందులను అదిగమించేందుకు విత్తన పంపిణీ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఇలా గత 9 సంవత్సరాలుగా పంపిణీ చేస్తున్నామని, కూరగాయలు పండించిన ఆదివాసీలు వాటిలో కొన్ని కూరగాయలను విద్యార్ది నిలయంకు అందచేసే మంచి సాంప్రదాయం ఉందన్నారు. గిరిజనులు సంస్ద అందిస్తున్న విత్తనాలను సద్వినియోగ పరుచుకొని కూరగాయల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాదించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్బాబు, నిలయ కమిటి ఉపాద్యక్షులు జవ్వాది మురలీకృష్ణ, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ కమిటి సభ్యులు పాశికంటి శ్రీదేవి, శివరాజు కిషోర్, రాజేష్, ఎం శ్రీనివాస్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

■ ఏఐటీయుసి విట్టల్ గౌడ్ పిలుపు



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 8 :**కోటగిరి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో సమ్మెను విజయవంతం చేయాలని కోటగిరి ఏఐటియుసి నాయకులు విట్టల్ గౌడ్ పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరాసనగా ర్యాలీ నిర్వహించి సమ్మెను కొనసాగిస్తామని ఆయన పాత్రికేయులతో తెలిపారు.ఈ సమ్మెలో కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులకు కోరారు.

## దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని గుణపాఠం చెప్పాలి



**తెలంగాణ పత్రిక ( ఆసిఫాబాద్ జిల్లా ప్రతి):**దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని కేంద్రానికి గుణపాఠం చెప్పాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్,సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయిల్లా నర్సయ్య, బ్రాంచ్ సహాయ కార్యదర్శి సాగర్ గౌడ్ అన్నారు, మంగళవారం రోజున గోలేటిలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు, కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేయాలని పనిలో 44 కార్మిక చట్టాన్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లు అమలు చేయాలని చూస్తుందని, సింగరేణికి బొగ్గు బ్లాక్ లను కేటాయించాలని కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని కనీస పెన్షన్ 10000 చెల్లించాలని కార్మికుల యొక్క సీఎం పిఎఫ్ వివరాలు వెంటనే తెలియజేయాలని 2022 సమ్మె కాలంలో జరిగిన
ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, లాభాల్లో వాటా కాంట్రాక్టు కార్మికులకు పర్మనెంట్ కార్మికులతో సమానంగా చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ సమ్మెతో ని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు.గుగులోత్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు వైఎస్సార్

■ ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 8(తెలంగాణ పత్రిక) :**ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి అనేక సంస్కరణలు చేసి పేద బీద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు వైఎస్సార్ అని అన్నారు.పేదవారికి పెద్దపెద్ద చదువులు చదవడం అంటే అప్పట్లో చాలా ఇబ్బందులు పడేవారు కానీ వైయస్సార్ ఇంజనీరింగ్,మెడిసిన్ లాంటి పెద్ద పెద్ద చదువులను కూడా ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా అందించి వారి ఉన్నత చదువుకులకు ఎంతో తోడ్పడ్డారని అన్నారు.హైదరాబాద్ కి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ మరియు ఔటర్ రింగ్ రోడ్ ఎన్నో ఐటి పరిశ్రమలను స్థాపించి హైదరాబాదును అభివృద్ధిలో మరో స్థాయికి తీసుకెళ్లారని, భౌతికంగా మన మధ్య లేకున్నా వారు అందించిన పథకాలు,అభివృద్ధి చిరకాలం ప్రజల మనసులో ఉంటుంది
అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయానికి ఢమరుకం సమర్పణ

**వేములవాడ జులై 08 తెలంగాణ దినపత్రిక :**వేములవాడ పట్టణంలోని చెన్నకేశవ మత్తడి పోచమ్మ తల్లి నివేదనకు ఉపయోగించే ఢమరుకాన్ని ఆలయానికి సోమవారం పట్టణానికి చెందిన బొందిలా సాయికుమార్ అందజేశారు. పోచమ్మ ఆశీస్సులు దాతపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పోచమ్మ దేవాలయ సేవాసమితి ఉపాధ్యక్షుడు చిలుక రమేష్ తెలిపారు. ఈ ఢమరుకం విలువ రూ.12,500లు ఉంటుందని చెప్పారు.



## నాయి బ్రాహ్మణ సంఘం బోనాల ఊరేగింపులో పాల్గొన్న చింత సాయినాథ్





**సంగారెడ్డి కాంసెన్సీ( తెలంగాణ పత్రిక ) జులై 8 :**సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆషాడ మాసం పురస్కరించుకుని సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఘనంగా జరిగింది... బోనాల ఊరేగింపు కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఐబీ నుంచి అస్తబల్ ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పించారు.. పోతురాజులతో కలసి చింత సాయినాథ్ చిందులు వేశారు... నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు శాలువాతో చింత సాయినాథ్ ని సన్మానించారు... బోనాల ఊరేగింపు లో పాల్గొనడం
సంతోషంగా ఉందని చింత సాయినాథ్ తెలిపారు.

# యూరియా కోసం ఆందోళన వద్దు

■ సునీత, సహాయ వ్యవసాయ సంచాలకులు, హుజురాబాద్ డివిజన్

**హుజురాబాద్ జూలై 08 (తెలంగాణ పత్రిక) :**హుజురాబాద్ డివిజన్ లో 2 నుండి 3 రోజుల వ్యవధితో అన్నీ సెంటర్ లలో యూరియా సరాఫరా జరుగుతుంది. రైతులు అవసరం మేరకే ఒక దఫాకు సరిపడ యూరియాను మాత్రమే తీస్కోని వెళ్ళాలి. యూరియా లో ఉండే 46% నత్రజని మొక్క షాకీయా పెరుగుదలకు మాత్రమే ఉపయోగపడుతుంది. ఎక్కువ యూరియా వాడినచో చీడపీడలు సోకడానికి మొక్క అనువుగా ఉండి తెగుళ్ల బారిన పడుతుంది.పంటకు వేసే కాంప్లెక్స్ ఎరువుల లో కూడా నత్రజని ఉంటుంది. 20.20.0.13 లో 20%, డిఏపి లో 18%, 15:15:15 లో 15% ఇలా ఎ కాంప్లెక్స్ లో నైనా మొదటి ఉండే సంఖ్య నత్రజని ని సూచిస్తుంది. ఇది కూడా పంటకు నత్రజని అవసరాన్ని కొంత



మేరకు తీరుస్తుంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకి కూడ వాతవరణం లోని నత్రజని కరిగి మొక్కలకు (పంటలకు) అందుబాటులోకి వస్తుంది. వరి లో సూపర్ ఫాస్ఫేట్, డీకంపోజర్ లేదా ప్రొపెల్ వేసి దుక్కిలో కొయ్యకాలు మురిగినచో దాని వలనా కూడా10-15% వరకు యూరియా(నత్రజని) అవసరం తగ్గుతుంది .
యూరియా అధికంగా వేసినను పంటకు చీడపీడలు వల్లన నష్టం తో పాటు వాతవరణం లో కలిసి పంటకు వేసిన నత్రజని వ్యర్ధం అవుతుంది. అధిక దిగుబడికి, గింజ నాణ్యతకి పొటాష్ తప్పకుండా వాడాలి. కావున రైతులు ఆందోళన చెందకుండా అవసరం మేరకు యూరియా బస్తాలను కొనుగోలు చేయాలని కోరారు.రెండు నెలలకు కావలసిన ఎరువులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లా స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగింది. ఎవరైనా డీలర్ ఎంఆర్పి కి మించి అధికధరకు అమ్మినట్లయితే చర్యలు తీసుకొనబడతాయి. అని ఎరువుల డీలర్ లను హెచ్చరించడం జరిగింది.
జిలగా సాగు చేసిన రైతు పొలాన్ని సందర్శించి , జిలగా వల్ల కలిగ ఉపయోగాలని తెలియజేశారు.
కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఖాదర్ హుస్సేన్ , వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## 12 నా ములుగు జిల్లాలో జరిగే ఓంకార్ సదస్సును విజయవంతం చేయాలి

■ ఏ ఐ కె ఎఫ్ అఖిలభారత రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జులై 08 తెలంగాణ పత్రిక :** రైతాంగ ఉద్యమాలకు ఊపిరి పోసిన ఓంకార్ పాత్ర చాలా ఘననీయమైనది.మంగళవారం రోజు ములుగు జిల్లా జేడీ మల్లంపల్లి మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో కామ్రేడ్ ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం లో భాగంగా ఈ నెల 12 పద్మశాలి భవన్లో జరిగే సదస్సు ను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించిన ఏ ఐ కే ఎఫ్ రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య. ఈ సందర్భంగా ఏఐకే ఎఫ్ రాష్ట్ర కమిటీ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ పాత్ర అనే అంశంపై రాష్ట్ర



సదస్సు జయంప్రదం చేయండి అని పిలుపునిచ్చినారు దున్నే వాడికి భూమి కావాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు సరైన ధరలు ఇవ్వాలని భూమి భక్తి విముక్తి కోసం సమసమాజ స్థాపన కోసం తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు పోరాట యోధుడు అజ్ఞాత జీవితము జైలు జీవితం 22 సంవత్సరాలు నర్సంపేట నియోజకవర్గం నుండి 5 సార్లు ఎమ్మెల్యేగా అసెంబ్లీ టైగర్ గా పేరు తెచ్చుకున్నా మహనీయుడని కొనియాడారు. ములుగు జిల్లాలో భూస్వాములకు వ్యతిరేకంగా పటేల్ పట్టువార్లకు వ్యతిరేకంగా బడుగు బలహీ న ప్రజల కోసం ఎట్టి చాకిరి బండ్ల ముందు పరుగెత్తే విధానానికి వ్యతిరేకంగా పోరాడటం భూస్వాములు వారి గుండాలు ఆయనపై అనేకసార్లు హత్య ప్రయత్నం బాంబులు అత్తిపోటును తుపాకులతో దాడి చేసినారు అయినా నమ్మిన సిద్ధాంతం కోసం సుధాకంట పోరాడి అసెంబ్లీ వేదిక చేసుకుని ములుగు ప్రాంతంలో భూస్వాముల భూములు శంషాద్దీన్ ఉమర్ ఖాన్ భూములు పేదలకు భూమి హక్కులు కల్పించినా మహనీయుడు అని అన్నారు 12 .7 .2025 రోజున ములుగు రివర్స్ కాలనీలో పద్మశాలి భవన్ లో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుంది ఈ సభకు రైతులు కార్మికులు మేధావులు హాజరు అవ్వాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాడిశెట్టి చిన్న మల్లయ్య రాస రాజన్న అయితే సూరయ్య మాదాస్ ఆదిరెడ్డి శ్యాం సుందర్ పాల్గొన్నారు

# నేటి నుండి సద్గురు సాయినాథ్ గురు పౌర్ణమి ఉత్సవాలు

■ సాయి సేవకులు ముదుపు శ్రీ రమ్య వేణుగోపాలరావు

**ఇబ్రహీంపట్నం జులై, 08 ( తెలంగాణ పత్రిక):-**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో సద్గురు సాయినాథ ఏకశిలా విగ్రహ మందిరం నందు గురు పౌర్ణమి పురస్కరించుకొని నేటి నుండి గురు పౌర్ణమి ఉత్సవాలు జరుగుతాయని సాయి సేవకులు ముదుపు శ్రీ రమ్య వేణుగోపాలరావు అన్నారు.నేటి ఉదయం 6 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకాలు,కనకాభిషేకముతో పాటుగా అర్చనలు,మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమాలు,తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 వరకు అర్చన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.10వ తేదీ గురువారం పౌర్ణమి రోజున



ఉదయం 6 గంటల నుండి స్వామివారికి అభిషేకాధి కార్యక్రమాలు నిర్వహిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతము,దత్తాత్రేయ హోమము నిర్వహించి అనంతరం స్వామివారికి సుగంధ ద్రవ్యాలు పంచామృతాలు 108 కలశాల అభిషేకాలు నిర్వహించి అనంతరము భక్తులందరికీ అన్నదాన కార్యక్రమము జరుగుతాయి.సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించబడును అనంతరం అర్చనలు నిర్వహించి సాయంత్రం 6 గంటలకు హారతి భజనలు 10 గంటలకు శేష హారతి కార్యక్రమం ఉండును 11వ తేదీ ఉదయం గురుపౌర్ణ ఉత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారికి కల్పాభిషేకాలు అర్చనలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడును భక్తజనులందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సాయి సేవకులు ముదుపు శ్రీ రమ్య వేణుగోపాలరావు కోరారు.

# తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

■ పార్టీ లైన్ దాటితే అధిష్టాన నిర్ణయం మేరకు క్రమశిక్షణ చర్యలు కచ్చితంగా ఉంటాయి

■ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య

**మంగపేట,జులై 08(తెలంగాణ పత్రిక) :**కమలాపురం గ్రామం లోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గ్రామ కమిటీ అధ్యక్షులు బేవర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడుతూ.రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పర్యటనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లలో కమలాపురం గ్రామంలో అవకతవకలు జరిగాయని ఇండ్ల ఎంపికలో డబ్బులు తీసుకొని ఎంపిక చేశారు అని మాకు అన్యాయం జరిగింది అని



ఎస్కే పర్వీన,గాజర్ల రాజు వాళ్ల ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేయడం పూర్తిగా అవస్తవం అని తెలియజేస్తూ ఏ నాయకుడు అయినా డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేశారో 24 గంటల్లోగా నిరూపించాలని లేనియెడల అధిష్టానం నిర్ణయం మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేస్తూ ఎస్సీ సామాజిక వర్గానికి నాలుగు ఇండ్లను కేటాయించడం జరిగింది అని ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి కులాలలో అందరికి న్యాయం జరిగేలా అధికారులతో ఎంక్వయిరీ చేసిన తరువాతనే కచ్చితంగా అర్హులైన వారికే ఇండ్ల ఎంపిక జరిగిందని , కమలాపురం గ్రామంలో 1లిస్టులో అర్హులైన జాబితాలో 1136 ఉన్నారని అందులో 27 ఇండ్లకు పట్టాలు వచ్చాయి ఇంకా అధికారుల వెరిఫికేషన్ లో 18 ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయి అర్హులైన ప్రతి పేదవాళ్లకు క్రమ పద్ధతిలో విడుదల వారీగా పార్టీ లకు అతీతంగా ఇవ్వడం జరుగుతుంది ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా నిరాశకు చెందవద్దని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, సీనియర్ నాయకులు..
చింత పున్నారావు, నిమ్మల రాంబాబు లతో పాటుగా జిల్లా, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఫారం- 6,7,8 పట్ల బూత్ లెవెల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

■ రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 08 (తెలంగాణ పత్రిక ) :**ఫారం- 6,7,8 (కొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులు,మరణించిన వారిని తొలగించుట)పట్ల బూత్ లెవెల్ ఆఫీసర్స్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలాల్లో బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ఫారం 6, 7,8 ఫారం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చున్నారు.ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలు తొలగించి,ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు.పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలన్నారు.ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు.మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు.షిఫ్టింగ్,పేరు మార్పిడిలు కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు.అనంతరం యాదగిరిగుట్ట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ





చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధ్యాహ్నం భోజనం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని వార్డెన్,సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం తాజా కూరగాయలతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అదనపు కలెక్టర్ అన్నారు.తదుపరి అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ..మెనూ ప్రకారం రోజు రుచికరమైన ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన ఆహారం తీసుకుంటూ జ్ఞాపకశక్తిని పెంచుకొని మంచిగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.అదరపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఈ ఎమ్మార్వో గారు... మాకొద్దు సారు

- ఎమ్మెల్యే సమక్షంలో ఎమ్మార్వోను నిలదీసిన మండల నాయకులు
- ఎమ్మార్వోను తక్షణమే బదిలీ చేసేలా చర్యలు తీసుకోండి
- ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మండల నాయకులు





**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 08 (తెలంగాణ పత్రిక):** ఇటీవల లోకేశ్వరం మండల నూతన తహసీల్దార్ గా విధులు చేపట్టిన నాటి నుండి స్థానిక ఎమ్మార్వో అవలంబిస్తున్న తీరుపై సోమవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ సమక్షంలోనే ఆయా పార్టీలకు చెందిన మండల నాయకులు ఎమ్మార్వోను నిలదీశారు. ఎమ్మార్వో తీరువల్లే వారం క్రితం చెక్కుల పంపిణీ కార్యక్రమం వాయిదా పడిందని మండిపడ్డారు. మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు తహసిల్దార్ కార్యాలయానికి రావడం జరుగుతుందని కానీ ఈ ఎమ్మార్వో మాత్రం ఏ నాయకుడిని కలవకుండా ఆంక్షలు వేధిస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించకుండా మండల వాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఎమ్మార్వో మాకు వద్దే వద్దంటూ బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు మూకుమ్మడిగా నినాదాలు చేశారు. దీంతో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ మండల నాయకులకు సంజాయిషి ఇచ్చుకునే ప్రయత్నం చేసినా కూడా నాయకులు పట్టించుకోలేదు. తక్షణమే ఈ ఎమ్మార్వోను ఇక్కడి నుంచి ట్రాన్స్ఫర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా పార్టీల నాయకులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మార్వో తీరుపై తాను కూడా అసహనం వ్యక్తం చేస్తున్నానని మండలంలోని అన్ని పార్టీల విన్నపం మేరకు ఎమ్మార్వో బదిలీకై ఆర్డిఓ మరియు కలెక్టర్ల దృష్టికి తీసుకుపోతానని హామీ ఇవ్వడంతో నాయకులు శాంతించారు. అనంతరం ప్రభుత్వం నుంచి మంజూరైన 31 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, కాంగ్రెస్ బిజెపి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి, బొడికె సాయన్న, కరిపె శ్యామ్ సుందర్, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, మాజీ ఎంపీపీ లలిత భోజన్న, తాజా మాజీ సర్పంచ్లు కపిల్ సౌజన్య, భుజంగ్ రావు,ముత్తా గౌడ్,శంకర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ జై సాగర్ రావు,చిన్నా రావు, నారాయణ రెడ్డి ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# జిల్లాలోని 118 ప్రభుత్వ విద్యా సంస్థల్లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ

- విద్యార్థుల్లో మానసిక దృక్పథాన్ని పెంపొందించడానికి స్ఫూర్తి కార్యక్రమం
- ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన కల్పన





**వరంగల్ జిల్లా జులై 08 తెలంగాణ పత్రిక :**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు గత విద్యా సంవత్సరం నుండి స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది.యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న అంశాల ఆధారంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదచే ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమం రూపొందించడం జరిగింది. స్ఫూర్తి కార్యక్రమాల్లో భాగంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులలో జీవిత నైపుణ్యాలు, విద్యతో పాటు ఈ వారం స్ఫూర్తి కార్యక్రమంలో ప్రత్యేకంగాఆర్థిక అక్షరాస్య పై విద్యార్థుల్లో కల్పించేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 118 ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జిల్లాస్థాయి మండల ప్రత్యేక అధికారుల, సంబంధిత విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో అనుభవం కలిగిన విశ్రాంత అధ్యాపకులు, బ్యాంక్ అధికారులు, జర్నలిస్టులుస్ఫూర్తి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థుల్లో ఎదురయ్యే సమస్యలు, పోటీ తత్వం, ఒత్తిడిలో సమయం స్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంచుకోవడంతో పాటు విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పై డబ్బులు ఎలా నిర్వహించాలో, బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వహణ,బడ్జెట్ ఎలా వేయాలో, పొదుపు ఎలా చేయాలి, అప్పులు ఎలా తీర్చాలి, తెలివైన పెట్టుబడులు ఎలా పెట్టాలి, ఆర్థికంగా సురక్షితంగా ఉండటానికి ఆర్థిక అక్షరాసత్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు.మంగళవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమాల్లో దుగ్గొండి మండలం నాచినపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొనగా, శంభునిపేట తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రాయపర్తి లోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, 13 మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలో స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతతో పాటు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నేను డబ్బును తెలివిగా ఉపయోగిస్తానని, క్రమం తప్పకుండా పొదుపు చేస్తానని ఆర్థిక మోసాల నుండి నన్ను నేను రక్షించుకుంటానని, బాధ్యతాయుతమైన తెలివైన పౌరుడిగా ఎదగడానికి నాకు సహాయపడే అలవాట్లను నేను పెంచుకుంటానని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమాల్లో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి జడ్పీ సీఈఓ రామిరెడ్డి జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ దాసరావు లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, బరిగెల శివ, మండల ప్రత్యేక అధికారులు, ప్రాధానోపాధ్యాయులు, విశ్రాంత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు అసైన్డ్ పట్టాలు ఇవ్వాలి

- తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం తాసిల్దార్ కు వినతి పత్రం



**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జులై 8 :** ములుగు జిల్లా వెంకటాపురం మండల తాసిల్దార్ వేణుగోపాల్ కి తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు ఆదివాసి భూ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గత 30 సంవత్సరాలుగా ఆదివాసి సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు అసైన్మెంట్ కమిటీ వేసి ఆదివాసులకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన ఆదివాసీలు అన్యాయానికి గురవుతున్నారని ప్రభుత్వం నుండి పొందవలసిన సంక్షేమ పథకాలను నష్టపోతున్నారని ఆయన అన్నారు షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసాగులో ఉన్న భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా వలస గిరిజనేతరులకు అక్రమంగా క్రయవిక్రయాలు జరిపిన భూములకు పట్టాలను మంజూరు చేస్తున్నారని ఆయన ఆరోపించారు షెడ్యూల్ ప్రాంతంలో అర్హత కలిగిన ఆదివాసులకు మాత్రం అసైన్మెంట్ కమిటీ వేసి పట్టాలు ఇవ్వకపోవడం వల్ల ఆ గత 30 సంవత్సరాలుగా ఆదివాసీలు నష్టపోయారని ఆయన అన్నారు ఆదివాసి సాగు భూమి సమస్యపై ఆదివాసి ఎమ్మెల్యేలు మంత్రులు అసెంబ్లీలో చర్చించి వెంటనే అసైన్మెంట్ కమిటీ జీవోను జారీ చేసి ఆదివాసుల సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనం రామచంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాటి లక్ష్మణ్ టీబీఏఎస్ మండల అధ్యక్షులు కోరం ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి సోడి మోహన్రావు సోడి హరిబాబు బాడిస సమ్మక్క మొరం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట మండల పరిధిలోని నిజాంపూర్ కె పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

- దాత చే విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ
- పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన తల్లిదండ్రులు
- పర్యావరణ పోస్టర్ల ప్రదర్శన
- ప్రతి ఒక్క విద్యార్థి తల్లి పేరుతో మొక్క నాటాలి.
- నేషనల్ స్టూడెంట్ పర్యావరణ పోటీ లో పాల్గొనాలని విద్యార్థులకు సూచన





**సంగారెడ్డి కాంసెన్సీ( తెలంగాణ పత్రిక ) జులై 8 :**ప్రభుత్వ ఆదేశానుసారం నిజాంపూర్( కె ) ప్రాథమిక పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశము మంగళవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మీన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి మరియు గత సంవత్సరం సాధించిన విజయాల గురించి వివరించారు.పిల్లల ఎదుగుదలలో, అభివృద్ధిలో తల్లిదండ్రులు పాఠశాలతో భాగస్వామిగా ఉండాలని, సహ పాఠ్య కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయులకు సహకారం అందించాలని, తల్లిదండ్రుల వృత్తికి సంబంధించిన విషయాలు వారి పిల్లలకు తెలియజేయాలని,ప్రతి విద్యార్థికి చదువుకోటానికి ఇంటిలోని గదిలో ఒక మూల ఏర్పాటు చేయాలని, విద్యార్థుల హోంవర్క్ లో సహాయం చేయాలని సూచించారు.ప్రతి విద్యార్థి వారి ఇంటి వద్ద అమ్మ పేరు తో ఒక మొక్క నాటాలని,నాటిన మొక్కతో సెల్ఫీ ఫోటోను ఎకో మిత్రం యాప్ ద్వారా నేషనల్ స్టూడెంట్ పర్యావరణ పోటీ పాల్గొని సర్టిఫికెట్ పొందాలని సూచించారు.

అంతేకాకుండా విద్యార్థులకు ఇంటివద్ద తల్లిదండ్రులు పౌష్టికాహారం అందించాలని,బాల్యవివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత అందరిపైనా ఉన్నదని తెలియజేశారు. ఇంటి వద్ద పిల్లలు డబ్బును పొదుపు చేయటంలో తల్లిదండ్రులు సహాయ పడాలన్నారు. అంతకుముందు

పాఠశాలలో ప్లాస్టిక్ వాడకం తగ్గించడంలో భాగంగా టప్పా.దశరథ్ జ్ఞాపకార్థంగా అతని భార్య సుజాత ఆర్థిక సహాయంతో నిజాంపూర్ కె పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ స్టీల్ వాటర్ బాటిల్స్ ఇవ్వటం జరిగింది.

వన మహోత్సవము కార్యక్రమములో భాగంగా పాఠశాలలో చదివే విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు మరియు తెలంగాణ కాలుష్య నియంత్రణ కమిటీ వారి పర్యావరణానికి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మీన ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు నవనీత సునీత తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 4లైన్ రోడ్డు భారీ వాహనాల రాకపోకల కోసం అదిలాబాదు గోడం నగేష్ విన్నపించారు

**( తెలంగాణ పత్రిక ) జులై 8 జన్నారం మండలం :**జన్నారం మండలం లో భారీ వాహనాల రాకపోకల కోసం మరియు 4లైన్ హైవే కోసం,ఈరోజు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్, కలిసి విన్నపించడం జరిగింది. వారు కూడా ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు. ఈ విషయాలపై రాబోవు పార్లమెంట్ సమావేశంలో లేవనెత్తుతా అని అన్నారు. సమస్య పరిష్కారానికై ఎల్లప్పుడూ ప్రజల వెంటే ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు శ్రీరాముల భూమా చారి, అటవీ సంరక్షణ ఉద్యమకారుడు ముత్తె శ్రీనివాస్, ఉద్యమకారులు షేక్ అక్బర్, బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీరా బద్రీనాథ్ మరియు విద్యార్థి నాయకులు పందిరి మనీష్ పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతి



**రాయికల్ జూలై 8(తెలంగాణ ప్రతిక):**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జన హృదయ నేత ప్రజా బంధు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .కేసు కట్ చేసి ఒకరికి ఒక్కరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మండల బ్లాక్ అధ్యక్షుడు గోపి రాజారెడ్డి ,పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ మాట్లాడుతు కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా గతం వై ఎస్ ఆర్ చేపట్టిన సేవలు చాలా గొప్పవని వృద్దులకు దివ్యాంగులకు పెన్షన్ తోపాటు రైతుల జీవితాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ఉచిత విద్యుత్ ,నీటి ప్రాజెక్ట్ లు, ఆరోగ్య శ్రీ పథకం,108,104 పథకాలతో రాష్టాన్ని అభివృద్ధి పథం వైపు నడిపారని ఆయన మరణ అనంతరం అదే లక్ష్యంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ,ఉచిత విద్యుత్, రైతు భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మరియు సబ్సిడీ సిలెండర్ లాంటి కార్యక్రమాలు చేపట్టారని వారు అన్నారు. ఈ కార్యక్రమమంలో నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి ,తంగెళ్ల రమేష్, బత్తిని చిన్న భూమయ్య,తలారి రాజేష్ , గుజ్జులా మోహన్ రెడ్డి ,దాసరి గంగాధర్ ఎండి షాకీర్ ,మహమ్మద్ ముస్తాక్ అహ్మద్ ,తాటిముల రవి కుమార్, సుంకరి భూమయ్య ,బొంగుని భుమాగౌడ్ , పొన్నం శ్రీకాంత్, బత్తిని నాగరాజు,కిరణ్ రెడ్డి ,శామీర్ ,కిరణ్ ,రాంకీ ,శివకుమార్ ,సాగర్ ,రాకేష్ నాయక్ ,మురళి ,నందునాయక్ ,గోపాల్ ,అశోక్ , సాయికుమార్ ,రమేష్ ,శివ ,రవి , రాజీవ్ , నరేష్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి బోనాలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 8 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో, మంగళవారం రోజున ఘనంగా మహంకాళి బోనాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు యువకుల కేరింతలు డప్పు చప్పట్లు మధ్య ఘనంగా ఊరేగించారు. మహిళలు, పెద్దలు చిన్నారులు ఆలయానికి చేరుకొని వర్షాలు బాగా కురవాలని పాడిపంటలతో ఇంటిలిపాలిది సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ్ సంగం నాయకులు, సభ్యులు మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గంగాధర జులై 08 (తెలంగాణ పత్రిక) :**గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద రూ. 6,40,000/- ఆర్థిక సహాయం మంజూరు అయ్యాయి . ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంగళవారం గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు పురమళ్ళ మనోహర్, ఏఎం సి వైస్ చైర్మన్ తోట కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య,సత్తు కనకయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, ఏఎం సి డైరెక్టర్ రుద్ర మల్లేశం, గుజ్జుల బాపురెడ్డి, ముద్దం నగేష్, దోమకొండ మహేష్, కోలపురం లక్ష్మన్,అశోక్, మంత్రి మహేందర్, మ్యాక వినోద్, నారాయణ, వంగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



**మల్లాపూర్ జులై 8 (తెలంగాణ పత్రిక) :** మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు దామెర రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ లక్ష్మీనారాయణ జలంధర్ మరియు టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు

## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 08 :-** తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని మంగళవారం రోజు నా హైదరాబాద్ లోని నంది నగర్ లో గల వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకుని వారు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలి. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని కోరుకున్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్**



**వాంకిడి జూలై 8 (తెలంగాణ పత్రిక):-** దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జిల్లా కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్ని కార్మిక సంఘాలను ఆయన కోరారు. పెట్టుబడి దారులకు ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుజివచ్చిన నాలుగు కార్మిక కోడ్ లను, ఉద్యోగ భద్రత, యూనియన్ హక్కులు ,వేతన హామీలకు మరియు సామాజిక భద్రత అన్ని నిర్వీర్యం చేస్తుందని , దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను బీజేపీ పార్టీ అరికట్టాలని, మనువాద భావజాల విధానాన్ని విడనాడి , అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి దేశం లో పాలన కొనసాగించాలి. పది గంటల పని విధానాన్ని రద్దు చేసి , కార్మికులకు కేవలం 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి. దేశంలో కార్మికుల 26000/- రూపాయలు చెల్లించాలని దినకర్ గారు బిజెపి పార్టీ ని డిమాండ్ చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## మొక్కుబడి తీర్చుకున్న వేటూరి సత్యనారాయణ



**మందమర్రి టౌన్ జూలై 0 8 (తెలంగాణ పత్రిక) :**మందమర్రి, మాజీ ప్రభుత్వ విప్, మందమర్రి నేత నల్లాల ఓదెలు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా స్వస్థలమైన మందమర్రికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఓదెలు, త్వరగా కోలుకోవాలని కోరాగట్టు అంజనేయ స్వామికి మొక్కుబడి పెట్టిన వేటూరి సత్యనారాయణ, తన మొక్కుబడిని నెరవేర్చుకున్నారు. ఓదెలు, ఆరోగ్యంగా తిరిగి వచ్చారని తెలుసుకున్న వెంటనే, వేటూరి సత్యనారాయణ. మంగళవారం రోజున కోరగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో "ఓదెన్న " పేరిట ప్రత్యేక అర్చనలు నిర్వహించి మొక్కుబడి తీర్చుకున్నారుఅనంతరం ఆయన మాట్లాడుతూ, "మనసారా మొక్కుకున్న మొక్కుబడి తీర్చుకోవడం అనేది భక్తికి నిదర్శనం. ఓదెలు, శీఘ్రంగా కోలుకోవడంలో ఆంజనేయ స్వామి కరుణ ఉందని నేను నమ్ముతాను," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెల్టూరు సత్యనారాయణ. నారా లింగన్న. ముంజం నరసయ్య. జెర్రీగల రవి బండారు సత్యనారాయణ. . వాసాల శంకరి సంఘీ సంతోష్ ఏర్పుల రవి ఆగునూరి పోశం తుంగపిండి శంకర్. తదితరులు పాల్గొన

## గుండ్లగూడెం,శ్రీనివాసపురం గ్రామాలకు ఆర్ టి సి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతి





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 08 (తెలంగాణ పత్రిక) :**యాదాద్రి-భువనగిరి జిల్లా ఆలేరు మండలంగుండ్లగూడెం వయా పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాలకు ఆర్ టి సి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంతుల శంకర్ మాట్లాడుతూ,' 'విద్యార్థులు, మహిళలు, గ్రామస్తులు ఆలేరు మండల కేంద్రానికి రాబోయే రవాణా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలు,కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు అనుకూల సమయాల్లో బస్సులు నడిపితే ప్రయాణదూరం సులభమవుతుంది" అన్నారు. ఈ సమస్యను బీజేవైఎం ఆధ్వర్యంలో అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బీజేవైఎం అధికార ప్రతినిధి తీరాల శంకర్‌కార్యవర్గ సభ్యుడు కిషోర్ నాయకులు సుధా గాని,నందు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సదానందం గౌడ్ అంతిమ యాత్రలో గౌడ సంఘం నాయకులు



**నల్లబెల్లి జులై 08 తెలంగాణ పత్రిక :**నల్లబెల్లి మండలం శనిగరం మాజీ గ్రామ సర్పంచ్ అనంతుల సదానందం గౌడ్ సోమవారం ఆకస్మికంగా స్వర్గస్తులయ్యారు. మంగళవారం సదానందం గౌడ్ అంతిమ యాత్రలో గౌడ సంఘం నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, పోశాల స్వామి గౌడ్, పులి మోహన్ గౌడ్, ఎరుకోండ రమేష్ గౌడ్, కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్ తిప్పని రవీందర్ గౌడ్, డా. గుండాల మదన్ కుమార్, మట్టెవాడ ఎస్ఐ. దుంపటి సాంబయ్య తదితరులు నివాళులు అర్పించడం జరిగింది.

## సంగారెడ్డి ఆర్ అండ్ బి ఏఈగా నూతన బాధ్యతలు చేపట్టారు



**సంగారెడ్డి జూలై 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** సంగారెడ్డి జిల్లాలోని ఆర్ అండ్ బి సంగారెడ్డి పట్టణ ఏఈగా నరసింహులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నర్సింలు కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్ నూతన ఏ ఈ ని కలిసి సన్మానం చేశారు. నర్సింలు మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో ఏఈగా వచ్చినందుకు సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అలాగే నా యొక్క పని బాధ్యతలు నేను సక్రమంగా చేసుకుంటానని సంగారెడ్డిలో రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అందరికీ బాధ్యతలు ఉంటాయి ఆ యొక్క బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే మంచి పేరు వస్తుందని నర్సింలు తెలిపారు. ఇలాంటి అప్పుడు ఎవరు బాధ్యతలు వారు చేసుకుంటే ఇలాంటి సంబంధాలు కల్మషం లేకుండా ఉంటామని ఆయన తెలిపారు.

## ఫోటో స్టూడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక)జులై 8 :**లి బాధితులకు కుటుంబ భరోసా చెక్కులను అందజేసిన రాష్ట్ర నాయకులు మెట్రో న్యూస్, సదాశివపేట / సదాశివపేట పట్టణంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నైవేద్యాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని అందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ సంక్షేమ సంఘం కోశాధికారి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్,లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కుటుంబ భరోసా బాధితులు సామల రవికుమార్ కుటుంబ సభ్యులకు రూ 1,60,000 చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబ భరోసా ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి జయచింతన్, కోశాధికారి కరుణాకర్, నాయకులు శ్రీనివాస్, మహేష్, శ్రీకాంత్, రుమాండ్ల రాజు, బండారి పాండు, మల్లేశం సత్యనారాయణ, వివిధ మండల, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం



**నల్లబెల్లి జులై 08 తెలంగాణ పత్రిక :**జిల్లా కలెక్టర్, వరంగల్ ఆదేశాల ప్రకారం, మంగళవారం రోజు జెడ్పిహెచ్ఎస్, మేడపల్లి నందు స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పాఠశాల లోని 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల విద్యార్థులకు తగు సూచనలు, ఆర్థిక క్రమశిక్షణ, భవిష్యత్ మార్గ నిర్దేశం గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో, యం. కృష్ణ, తహసీల్దార్, నల్లబెల్లి, షేక్ యాకుబ్ పాషా, బ్యాంకు మేనేజర్, డీసీసీబీ, నల్లబెల్లి ఏ. కృష్ణమూర్తి, హెడ్ మాస్టారు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి
- కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్





**కొత్తగూడెం:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,సీఐ శివ ప్రసాద్,ఎస్సైలు పురుషోత్తం, విజయ కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 08 (తెలంగాణ పత్రిక) :**ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు బీబీనగర్ మండలంలోని రుద్రవెల్లి,గ్రామం లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలన్నారు. ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి ఇండ్ల పనులు చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వం జమ చేసిన తదుపరి తిరిగి చెల్లించవచ్చని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఎంత తొందరగా పూర్తి చేసుకుంటే ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. లబ్ధిదారులు ఇంటి పనులు శరవేగంగా పూర్తి చేసి గృహ ప్రవేశం చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- విద్యాహక్కు చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి
- ఫీజులు నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ప్రైవేట్
- స్కూల్ పర్మిషన్లను రద్దు చేయాలి



**వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జులై 8 :**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల జరిగిన సమావేశంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ. ములుగు జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ మండలాల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి,అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటాపురం మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలో కనీస క్రీడ ప్రాంగణాలు కూడా లేకుండా విద్య సంస్థలు నడుపుతున్నారని ఎద్దేవా చేశారు,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ,పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థ పై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే తెలియలన్నారు. తరగతి గదులో ప్రతి విద్యార్థికి విద్యార్థికి. మధ్య కనీసం మిటర్ దూరం పెట్టకుండా,ఇరుకు గదుల్లో పాఠాలు నిర్వహించడం అధికారులు గమనించాలన్నారు,అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి పిల్లల తల్లితండ్రుల దగ్గర వేల రూపాయలు డిమాండ్ చేస్తున్న,విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ,నిబంధనలను ఉల్లంఘిస్తు అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. స్కూల్ యూనిఫార్మ్, బుక్స్ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. విద్యశాఖ అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. త్వరలో ఈ అంశం పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్టు గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ తెలిపారు. ఈ ఆదివాసీ యువత కణితి సురేష్ ,పూనెం గోపాల్,కోరం నాగరాజు ,యాలం నరేంద్ర, సోడి శివ కుమార్, మొడెం లక్ష్మణ్,కోడిపే శ్రీను,గట్టుపల్లి గౌతమ్,చిక్కుడు విషన్ పాల్గొన్నారు.

## దోమల నివారణ..పరిసరాల పరిశుభ్రత వల్ల సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు

- పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్






**జమ్మికుంట జూలై 08 (తెలంగాణ పత్రిక) :**జమ్మికుంట నీరు నిల్వ ఉన్న దోమ తన అండాలను విడుదల చేసి దోమల పెరుగుదల చేస్తుందని, దానిని నివారించడానికి మున్సిపాలిటీ పరిధిలోని హరితనగర్ లో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆయిల్ బాల్స్ నీటిలో విడుదల చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఈ ఆయిల్ బాల్స్ దోమ గుడ్లను ఎదగకుండా పూర్తిగా నిర్మూలిస్తుందన్నారు. జూన్ 2నుండి ప్రారంభమైన 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి రోజు ఒక కార్యక్రమం చొప్పున మున్సిపాలిటీ మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ప్లాట్లలో చెత్త చెదరలతో ఉన్నందున వారికి పలుమార్లు నోటీసులు ఇచ్చామని, వారి ప్లాట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలుమార్లు తెలిపామన్నారు. అయిన పట్టించుకోని వారి ప్లాట్లను మున్సిపల్ పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో మున్సిపల్ ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు తిరుగుతూ ఎక్కడైతే రోడ్లు, డ్రైన్ అవసరం ఉన్నాయో వాటి వివరాలు సేకరించారని, వాటిని డీఎంఏ దృష్టికి తీసుకెళ్లడం జరిగినట్లు ఆయన తెలిపారు. బహుశా ఇంకో 15-20 రోజులలో నిధులు మంజూరు కావొచ్చని, నిధులు మంజూరు కాగానే వార్డులలో అవసరమయ్యే పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ప్రజా ప్రతినిధులు సాయిని రవి, శ్రీపతి నరేష్, పిట్టల రమేష్, మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## రేపు దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె ని జయప్రదం చేయండి

- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**డోర్నకల్ జులై 08(తెలంగాణ పత్రిక) :**దేశవ్యాప్తంగా ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ పిలుపునిచ్చారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మిక శ్రామికులకు కర్షక వర్గానికి రైతాంగానికి సంబంధించిన చట్టాలను ఏకపక్షంగా నాలుగు లేబర్ కోడులను రద్దు చేయడం జరిగింది అదేవిధంగా కార్మిక శ్రామికులకు సంబంధించిన 56 చట్టాలలో సమూల మార్పులను తీసుకురావడం జరిగింది. దీనివల్ల కార్మికుల యొక్క భవిష్యత్తును దెబ్బతీయడానికి బిజెపి ప్రభుత్వం కూడుకొని కార్పోరేట్ విధానాన్ని ప్రోత్సహిస్తుంది దీనిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా రేపు జరిగేటువంటి దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెనుమరిపెడ మండలంలో జయప్రదం చేయాలని ఏఐటిసి అధ్యక్షుడు ఎల్లుట్ల నారాయణ , పానుబోతి వెంకన్న వీరేందర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్, పట్టణ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి



**నర్సంపేట జులై 08 తెలంగాణ పత్రిక :**దుగ్గొండి మండలం గిర్ని బావి కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఎనలేని సేవలు చేశారు అన్నారు విద్యా వైద్యం ఉపాధి ఉచితంగా పేదలకు అందించారు ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో పేద ప్రజలను ఆదుకున్నటువంటి ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు మాజీ ఎంపీపీ లు చుక్క రమేష్ బూర్గు రవీందర్ మండల నాయకులు కామ శోభన్ జంగిల్ నాగేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బిక్షపతి చెన్నారపు రాజు కామిశెట్టి

రమేష్ మండల యూత్ నాయకులు కొలుగూరి సుమంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఫ్లెక్సీ బోర్డులను తొలగించాలి



**కామారెడ్డి టౌన్, జులై 8 , (తెలంగాణ పత్రిక కామారెడ్డి ) :**కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్డుపైన ఉన్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించాలని సిరిసిల్ల రోడ్డులో షాపు యాజమాన్లకు కామారెడ్డి పట్టణ సీఐ ఎన్ నరహరి. కోరారుషాపు యాజమానులు రోడ్లపై బోర్డులు పెట్టినట్టయితే. వాహన దారులకు. ఇబ్బంది అవుతుందని తెలియజేశారు తమ సిబ్బందితో కొన్ని సూచనలు తెలియజేశారు. . అలాగే పోలీస్ సిబ్బందితో.సిరిసిల్ల రోడ్డులో పలు వాహనాలను తనిఖీ చేసి పెండింగ్లో ఉన్న ఫైన్లు కట్టుకోవాల్సిందిగా. మరియు ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్లు సరిగా అమర్చుకోవాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో . సబ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్. ఏఎస్ఐ రంగారావు. ట్రాఫిక్ కానిస్టేబుల్ అజార్. కానిస్టేబుల్ ఉత్తేజ్. మధు. హోంగార్డ్ నర్సింలు. ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన అభిమానులు



**కామారెడ్డి టౌన్ జులై 8 , (తెలంగాణ పత్రిక కామారెడ్డి) :**దివంగత నేత ప్రియతమ నాయకుడు .రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా, , మంగళవారం రోజున, , కామారెడ్డి కేంద్రం ప్రభుత్వా ఆస్పత్రి దగ్గర గల వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమాని మొహమ్మద్ తాయర్ . మాట్లాడుతూవైయస్సార్ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు 108.మరియు 104 పావలా వడ్డీ ఫీజ్ రీఅంబాస్మెంట్ 1 కిలో బియ్యం రైతులకు ఉచితంగా కరెంట్ ఓటర్ రింగ్ రోడ్ ఇందిరమ్మ ఇల్లు సబ్ స్టేషన్ .ఆరోగ్య శ్రీ మధ్యన భోజనం .పెన్షన్లు అమలు చేసి, పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలిచిన మన అందరి అభిమాన నాయకుడు వైఎస్ఆర్ అని తెలియజేశారు ఆయన అభిమానించే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది ... జోహార్ వైఎస్ఆర్ వైఎస్ఆర్ జయంతి కార్యక్రమానికి వైఎస్ఆర్ అభిమానులురాజు.జావిద్.పెద్ద పోతనగారి రాము. పాండురంగ ం.సంగమేశ్వర్.ర షీద్ తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మబోనాల వేడుకలు



**సంగారెడ్డి జూలై 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ పెట్టండి టీ మాణిక్యం :**సంగారెడ్డి పట్టణంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం నుంచి ఎఫ్ ఆర్ ఎస్ లోని రేణుక ఎల్లమ్మ ఆలయం వరకు మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొనడం జరిగినది. నాయి బ్రాహ్మణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఇలాంటి అప్పుడు సంవత్సరానికి ఒకసారి వచ్చి ఆషాడం మాసం బోనాలను ఊరేగింపుగా వెళ్లడం ఆనవాయితీగా ఉందని వారు తెలిపారు. అలాగే సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ ఈ యొక్క ఉత్స వాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నాయి బ్రాహ్మణులు చేసినటువంటి బోనాల వేడుకల్లో అందరు పాల్గొని సంతోషంగా అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారని తెలపడం జరిగినది.

# గ్రామాలు వంద శాతం స్వచ్ఛతతో వికసిల్లాలి

### జిల్లా కోఆర్డినేటర్ రమేష్



**వీణవంక ప్రతినిధి,జులై 8( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండల కేంద్రం తోపాటుగా , మండల పరిధిలోని ఎల్బాక, గంగారం గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటనలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, నర్సరీలను పరిశీలించారు. అనంతరం జిల్లా కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ... స్వచ్ఛతతో గ్రామాలు వికసిల్లాలని, అధికారులు, ప్రజల సహకారంతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడపాలని, గ్రామంలోని చెట్లను నాటడం, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామంలోని విధుల శుభ్రత ,మరుగుదొడ్లు, గ్రామంలో పరిశుభ్రత,ఇంకుడు గుంటలు, పొడి చెత్త సేకరణ, తడి చెత్త సేకరణ ఎప్పటికప్పుడు జరగాలని,గ్రామస్థాయిలో గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది సహకారంతో ప్రజలకు అవగాహన కల్పించాలని, అప్పుడే నూరు శాతం స్వచ్ఛత సాధించి, ఆరోగ్యవంతమైన పల్లెల ప్రగతిని సాధించవచ్చునని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, జిల్లా స్వచ్ఛత బృంద సభ్యులు, గ్రామ కార్యదర్శి యశోద, ఏపీఎం కొమురయ్య, అంగన్వాడి టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, మహిళా సంఘ ప్రతినిధులు , ఆయా గ్రామాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**నర్సంపేట జులై 08 తెలంగాణ పత్రిక :**పి ఆర్ టి యు టీఎస్ సభ్యత్వ పక్షోత్సవలలో భాగంగా దుగ్గొండి మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల దుగ్గొండిలో పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా దుగ్గొండి మండల అధ్యక్షులు పోలోజు బిక్షపతి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, విద్య రంగ సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడి పరిష్కరించే సంఘం పి ఆర్ టి యు అని, సంఘ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కృషితో త్వరలోనే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, ఎస్జిటిలకు స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్స్ బదిలీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అలాగే అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్సలు అందే విధంగా ఉపాధ్యాయ,ఉద్యోగులకు నూతన హెల్త్ స్కీమ్ రాబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ వీరన్న , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్కే అహ్మద్ పాషా ,జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, ఉన్నత,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏ. రామస్వామి,శ్రీనివాస్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వ్యవసాయ విశ్వవిద్యాలయం లో డిప్లమా కోర్సుల కౌన్సిలింగ్ ప్రారంభం



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 08 తెలంగాణ పత్రిక :**2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం మంగళవారంరోజు రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం లోని ఆడిటోరియం లో కౌన్సిలింగ్ ను ప్రారంభించారు. మొదటి సీటు కేటాయింపు పత్రాన్ని శ్రీ వర్ధన్ కి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి. ఇ. సి హెచ్ విద్యాసాగర్ అందచేశారు. ఈ కార్యక్రమం లో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఆఫ్ పాలిటెక్నిక్స్డాక్టర్ కె. ఝాన్సీ రాణి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కే బీ ఈశ్వరి, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డాక్టర్ కే వీ రమణా రావు,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ప్రొఫెసర్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ డాక్టర్ శ్రవణ్ కుమార్, విశ్వవిద్యాలయం వివిధ విభాగాలకి చెందిన సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వ ఎస్ సీ, ఎస్ టీ, బీ సీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చంద్యా నాయక్ నగర్ లో ఘనంగా సీత్లా భవాని పండుగ



**డోర్నకల్ జులై 08 (తెలంగాణ పత్రిక) :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఎదురుగా చంద్యనాయక్ నగర్ లో సిత్లా భవాని పండుగ ఘనంగా నిర్వహించారు మంగళవారం ఉదయమే భవానికి అమ్మవార్లకు ప్రత్యేకమైన మందిరాన్ని ఏర్పాటు చేసి ఏడుగురు భవానీయులైన మేరమ్మ ,తుల్జా ,మంత్రాలు, కంకాళి ,హింగ్లా, ద్వలాగర్, శీతల భవాని,ల ప్రతిమను ఏర్పాటు చేసి డీజే చప్పుళ్లతో నృత్యాలతో కాలనీవాసులు అందరూ నైవేద్యాలు ఏర్పాటు చేసుకొని అమ్మవార్లకు సమర్పిస్తారు ఆ తరువాత అమ్మవార్లకు పూజలు నిర్వహించి మేకలను కోళ్లను బలియడం సంప్రదాయంగా భావిస్తారు ఈ బలిచిన మేకల నుండి తీసినటువంటి పేగులను అమ్మవారికి ఎదురుగా లుంకడియా విగ్రహానికి దానికి పేర్చి వాటి పైనుండి పశువులను గొర్రెలను మేకలను జంతువులను దాటించడం జరుగుతుంది. ఇలా దాటే దానినే దాటుడు పండగగా జరుపుకుంటారు కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా, ముఖ్యంగా పశువులకు ఎటువంటి అంటువ్యాధులు రాకుండా సీత్లా దేవి కాపాడుతుందని గిరిజనుల నమ్మకం.పశు సంపద వృద్ధి చెందాలని, పాడి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఈ పండుగను జరుపుకుంటారు. మానవులకు, ప్రకృతికి మధ్య ఉన్న బంధాన్ని సూచిస్తుంది, ప్రకృతి కరుణించాలని వేడుకుంటారు. సామూహికంగా ఈ పండుగను జరుపుకుంటారు, ఐక్యతను పెంపొందిస్తుంది. ప్రతి సంవత్సరం శీతల భవాని పండుగ ను జరుపుకోవడం ఆనవాయితీ. ఈకార్యక్రమం లో గూగులోతు వాల్య నాయక్ ,హంలోతు బాలా నాయక్ గూగులోతు నామానాయక్ , శోభారాణి గూగులోతు భీమ నాయక్ , మూడ్ కిషన్ నాయక్ , మూడ్ విజయ్ కుమార్ నాయక్ ,బాణోతు సేతు రాం నాయక్ , భూక్యా భీమా నాయక్ ,ఇస్లావత్ దశరథ్ నాయక్ , ఇస్లావత్ సుధాకర్ నాయక్ ,గూగులోతు వెంకన్న నాయక్ ,గూగులోతు రాజేశ్వరి,ఇస్లావత్ సునీత,గూగులోతు మలి, గూగులోతు అమ్మి గూగులోతు శ్రీకాంత్ నాయక్ , పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

- ప్రజల హృదయంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాడు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి
- నేటికీ వారి సంక్షేమ పథకాలే ఆదర్శం
- జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మంత్రి సీతక్క



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా... వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క. ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసి, ప్రజలను ఏకం చేసి ఇటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మన దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో సింహభాగం వహించిన డాక్టర్ వైయస్సార్. ఆనాడు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే ప్రజలకు నిస్వార్థంగా అందినాయి. మహాత్మా గాంధీ ఉపాధి హామీ, అభయ హస్తం, ఇందిరమ్మ ఇల్లు, రైతులకు ఉచిత విద్యుత్తు, 108 అంబులెన్స్, ఉచిత విద్య, ఫీజు అంబెర్స్, ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పింఛన్లు, అంతర్జాతీయ విమానాశ్రయం, హైదరాబాద్ రింగ్ రోడ్డు, జాతీయ ప్రధాన రహదారులు, ఆలయ అభివృద్ధి పనులు, గ్రామ గ్రామాన ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలలు జలయజ్ఞం మంచినీటి సౌకర్యం, ప్రాజెక్టు చెరువుల అభివృద్ధి పనులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చెందుతుందని, నేటికీ వారి సంక్షేమ పథకాలే ఆదర్శమని మంత్రి సీతక్క అన్నారు. తధానంతరం మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, జిల్లా నాయకుడు లావణ్య వెంకన్న, మాజీ ఎంపీపీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ రూప్ సింగ్, మాజీ జెడ్పిటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాడబోయిన జంపయ్య, వజ్జ వెంకట లక్ష్మి, బొల్లు రమేష్, గుమ్మడి సమ్మయ్య, వెలుదండి వేణు, హలవత్ సాలూకి, సురేష్, మహమ్మద్ యాకుబ్ పాషా, బుర్కా పుష్పలత నరేందర్, నోముల ప్రశాంత్, వల్లపు రంజిత్, రాజం సాంబయ్య, బాలరాజు, కత్తుల వెంకన్న. గొందిరాజు, ముడిగ సంతోష్. దేశీయ, భీరెళ్ళి సతీష్ , కే బిక్షపతి, మహేందర్, వెంకన్న , దేవర శ్యాం సుందర్, సంఘీ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ

**ఎల్లారెడ్డి, జులై8(తెలంగాణ పత్రిక):**ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పకడ్బందిగా ఎన్నికలను బాధ్యతగా నిర్వర్తించాలని సదాశివనగర్ తహసిల్దార్ సత్యనారాయణ అన్నారు. సదాశివనగర్ తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలు,సిబ్బందికి ఎన్నికల నిబంధనలు నిర్వహణ తీరుపై అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బూత్ స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇందులో మండలంలోని బూత్ స్థాయి అధికారులకు తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వో సూపర్ వైజర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని చెప్పారు.ఈ డిప్యూటీ తహసిల్దార్ తిరుపతి ,ఆర్ఐ సాహిత్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగ సమయంలో సెల్ ఫోన్ వాడరాదు



**డోర్నకల్ జులై 08 (తెలంగాణ పత్రిక) :**మరిపెడ రూరల్ న్యూస్: ఈరోజు తానంచర్ల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మరిపెడ మండల విద్యశాఖాధికారి శ్రీమతి అనితాదేవి కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి విధుల సమయంలో సెల్ ఫోన్ వాడరాదు అని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ కోరారు. విద్యను బోధించే సమయంలో ఉపాధ్యాయులు ఫోన్ వాడడం వల్ల విద్యార్థులకు అభ్యసన నష్టం జరుగుతుందని ప్రవీణ్ నాయక్ అన్నారు. మండల విద్యశాఖాధికారి శ్రీమతి అనిత దేవి గారిని ప్రతి పాఠశాలలకు ఈ విధమైన ఆదేశాలు ఇవ్వమని కోరడం జరిగింది. 1, ఎఫ్ ఆర్ ఎస్ , 2, యండియం అప్ 3, బేస్ లైన్ టెస్ట్ ఎంట్రీ 4, టెక్స్ బుక్ యూనిఫాం ఎంట్రీ 5, డిజిటల్ క్లాస్. 6, జూమ్ మీటింగ్ వంటి వాటికి తప్ప మిగిలిన సమయంలో ఫోన్ వాడరాదని ఎంఈఓ తెలిపారు. కాబట్టి ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా భోధనకే సమయం కేటాయించాలి తప్ప పర్సనల్ గా వినియోగించకూడదు అని ప్రవీణ్ నాయక్ కోరడం జరిగింది.ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి అని ప్రవీణ్ నాయక్ కోరారు.

# మాజీ సర్పంచ్ విగ్రహావిష్కరణ




**తెలంగాణ పత్రిక జూలై 8 దండేపల్లి :**దండేపల్లి మండల ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి నర్సాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మణ్ అని పలువురు కొనియాడారు. మంగళవారం లక్ష్మణ్ జయంతి సందర్భంగా నర్సాపూర్ లో మండల కాంగ్రెస్, భారాస నాయకులు, గ్రామ పెద్దలు ఆయన విగ్రహావిష్కరణ చేశారు. పలువురు మాట్లాడుతూ అందరూ ఎంతో ఆవేదనతో ఇక్కడికి వచ్చారని గ్రామంలోని ప్రతి ఒక్కరూ లక్ష్మణ్ ను కుటుంబ సభ్యుడిలా చూశారని అన్నారు. పార్టీలకతీతంగా ఎంతోమందికి సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. విబేధాలకు దూరంగా అందరితో ఆత్మీయంగా ఉండే లక్ష్మణ్ చిన్న వయసులోనే మనల్ని విడిచి వెళ్లడం బాధకారమన్నారు. గ్రామ ప్రజల గుండెల్లో ఆయన నిలువెత్తు విగ్రహంలా ఉండిపోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మేక రఘునాథరెడ్డి, న్యాయవాది గాండ్ల సత్యనారాయణ.ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు నవీణ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ముత్యాల శ్రీనివాస్. మున్నూరు కాపు మండల నాయకులు గాండ్ల సత్యనారాయణ కట్ట వెంకటేష్. లింగారెడ్డి, కుటుంబ సభ్యులు పూరెళ్ళ నాగన్న, సాయి, నరేష్, లక్ష్మణ్, నరసయ్య మరియు మండల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**మల్యాల, జూలై 8 (తెలంగాణ పత్రిక):**పేద ప్రజల్లో చెదరని ముద్ర వేసిన వైయస్సార్ జయంతి వేడుకలు బ్లాక్ చౌరస్తా సోనియా గాంధీ గుడి వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి,మ్యాక లక్ష్మణ్, వెల్మ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి,ఎండి ఇమామ్, హరినాథ్ నాగులపేట సంజీవ్, నర్సింహారెడ్డి, కొండబత్తిని అనిల్, కోరేపు వెంకటేష్, మిలిటరీ శ్రీనివాస్, కొట్టేపల్లి బాబు, చిరుత మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్ జూలై 8 (తెలంగాణ పత్రిక) :**స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, నాయకత్వంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

# మృతుని కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ





**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూలై 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు యాదగిరి కిరణ్ తండ్రి, యాదగిరి యుగంధర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నేడు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేసి, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చిన సీతక్క. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# ప్రజా సంక్షేమ పితామహుడు వైఎస్ రాజశేఖరరెడ్డి



**హుజూరాబాద్ జూలై 08 (తెలంగాణ పత్రిక) :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. 1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా,ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు. పీపుల్స్ లీడర్ గా పేరుగాంచారు. జనహక్కులకోసం అతను నియమించిన విధానం, ప్రజలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండటం ప్రజాదరణకు పునాది వేసింది.1999%-%2004లో ఆంధ్రప్రదేశ్ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఎంతో చురుకైన పాత్ర పోషించి పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు.2004లో మొదటి సారి సీఎంగా బాధ్యత తీసుకున్నారు. ఈ సమయంలో పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రజా సమస్యలపై ఆయన దృష్టి సారించారు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన నిబద్ధతతో, అకుంఠిత దీక్షతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అమలు చేసి ప్రజా బంధువు అయ్యారు, అందులో భాగంగానే, రైతుల సంక్షేమం వంటి పథకాలతో ప్రజాసేవకు ప్రాధాన్యత ఇచ్చారు.ఫ్రీ ఎలక్ట్రిసిటీ రైతులకు మొదటి రోజు నుంచి రాజీవ్ ఆరోగ్యశ్రీ మెడికల్ స్కీం, ఇందిరమ్మ హౌసింగ్, పింఛన్ల పెంపు, ఫీ రీయింబర్స్మెంట్, 108, మొదలైన పలు గొప్ప సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలోనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపిన శాంతి దూత కూడా ఆ మహానేతనే అని గుర్తు చేసుకున్నారు.ఎంతో గొప్పగా సంక్షేమాన్ని అందించి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, పీపుల్స్ లీడర్ గా గుర్తింపు పొందిన ఆ మహ నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం అందరికీ ఆదర్శం, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు.

# వేముల వెంకట్రాజం మరణం సిపిఐ కి తీరని లోటు

- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్,జూలై8(తెలంగాణ పత్రిక):** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు చిగురుమామిడి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వేముల వెంకట్రాజం అకాల మరణం సిపిఐ కి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో సంతాపాన్ని ప్రకటించారు.చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో జన్మించిన వెంకట్రాజం మొదటి నుండి సిపిఐ సభ్యుడని,ఇందుర్తి ప్రాంతంలో గునుకుల జనార్దన్ రెడ్డి, ముస్కు రాజిరెడ్డి,కూన ముత్యాలు లాంటి కమ్యూనిస్టు యోధులతో కలిసి పని చేశారని, వారి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశాడని, ఇందుర్తి ప్రాంతంలో అనేక ఆటుపోటులను, దాడులను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో నిలిచాడని, ఇందుర్తి గ్రామ సర్పంచ్ గా,ఎంపీటీసీగా గెలిచి ప్రజలకు ఎంతో సేవ చేశాడని, చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా కొంతకాలం పనిచేసి మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధిలో పాలు పంచుకున్నాడని, ఉమ్మడి జిల్లాలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పార్టీ కోసం పనిచేశాడన్నారు.ఇటీవల జరిగిన సిపిఐ 24వ జిల్లా మహాసభల ప్రారంభ సూచికగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను కూడా ఆవిష్కరించాడని,నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకు సిపిఐ లో కొనసాగిన నిబద్ధత కలిగిన నాయకుడని అలాంటి నాయకుడు
మృతి చెందడం సిపిఐ కి తీరని లోటని ఆయన మృతి పట్ల సిపిఐ జిల్లా సమితి పక్షాన సంతాపాన్ని ప్రకటిస్తూ
వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పంజాల శ్రీనివాస్ తెలిపారు.

# నేడు జరిగే దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను సంపూర్ణ మద్దతు : టి ఏ పి ఆర్ పి ఏ

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 08 (తెలంగాణ పత్రిక) :** నేడు జరిగే దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అన్ని జిల్లాలలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీలు మద్దతు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన ఉద్యోగులకు ,కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని, ఉద్యోగుల పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని,కార్మికులపై విధించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఈ పి ఎస్,ఇతర సంస్థల్లో రిటైర్ అయిన ఉద్యోగులకు కనీస పెన్షన్ 13 వేల రూపాయలు ఇవ్వాలని, 2025 పెన్షన్ విధానంరద్దు చేయాలని,నిత్యవసర వస్తువులపై విధించిన జీఎస్టీ తొలగించాలని ,ప్రభుత్వపరంగా ఉచిత విద్య ,అందరికీ వైద్యం,త్రాగునీరు కల్పించాలని దేశవ్యాప్తంగా జరిగే ఈ సమ్మెకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంపూర్ణ
మద్దతు ప్రకటిస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కడారు రమేష్ బాబు,బొమ్మ కంటి బాలరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిధం



**సంగారెడ్డి జూలై 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దమని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ అన్నారు. సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి లోని పెప్సీ కంపెనీ వద్ద జెండాను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9వ తేదీన జరిగే బుధవారం సాంఘిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆయన తెలిపారు. కార్మికులకు నాలుగు లేబర్ చట్టాల్లో ఇదివరకే వాళ్లు ఆపదలో ఉన్నారంటే మరొక చట్టం తీసుకొచ్చి వారి మెడల మీద పెట్టారని ఇలాంటి దూరాలోచన మరి రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే ఆలోచనలో ఉన్నదని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు ఇప్పటి వరకే అన్ని ఎర్రజెండా పార్టీలు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నాయని అలాంటప్పుడు మల్లొక విధానాన్ని తీసుకొచ్చి పని దినాలను. 10 గంటల నుండి, 12 గంటల వరకు పెంచడం ఇది ఎంతవరకు సమంజసమని ఆయన తెలిపారు. ఒక ఎమ్మెల్యే గాని ఎంపీ గాని ఎవరు చేయలేనటువంటి పని కార్మికులు ఎలా చేస్తారని ఆయన మండిపడ్డారు. 24 గంటలు పని చేస్తున్నామని చెప్పుకునే ఎమ్మెల్యేలు ఎన్ని గంటల పని చేస్తున్నారు ఎవరికి అర్థం కాకుండా పోయిందని
ఆయన మండిపడ్డారు. వారి జీతాలు వదిలేసి కార్మికులకు బోనస్గా ఇచ్చి కార్మికులను ఆదుకోవాలని ఆయన
డిమాండ్ చేశారు. ఇలాంటి అప్పుడు తొమ్మిదవ తేదీన తలపెట్టిన వ్యతిరేక ఉద్యమాన్ని కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మానవసేవయే మాధవసేవ



**ఎల్లారెడ్డి, జులై8(తెలంగాణ పత్రిక):** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని సదాశివనగర్ మండల లక్ష్మీనాయక్ తండ ఉపాధ్యాయులు సూచించారు. మంగళవారం ప్రభుత్వ పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇండి యా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాథోడ్ సురేందర్ అందించిన బూట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగ మించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు.దాతలు ఇస్తున్న సహా యాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. దాతల సేవలను ఉపాధ్యాయులు కొనియా డారు.భవిష్యత్తులో కూడా గ్రామానికి ఎన్నో మ ంచి కార్యక్రమాలు చేయాలని వారిని కోరారు.

# వెల్దుర్తి మండల సమైక్య కార్యాలయంలో మండల మహిళా సమైక్య సమావేశం

**ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు**





**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,08 (తెలంగాణ పత్రిక):** వెల్దుర్తి మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం మండల మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించారు. సంస్థ గత నిర్మాణం, ఆర్థిక చేకూర్పు, వ్యవసాయెత్తుర జీవనోపాదులు, మైక్రో ఎంటర్ప్రైజెస్ పై సమావేశంలో చర్చించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మండల సమైక్య పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు సరూప, కార్యదర్శి సోనీ, కోశాధికారి భాగ్య రాణి, జెండర్ పాయింట్ పర్సన్ ముక్తా బాయ్, ఏపిఎం శంకరయ్య, సీసీ లు సత్యం, యాదగిరి, శ్రీనివాస్, రజిత, గ్రామై క్య సంఘాల అధ్యక్షులు వివోలు పాల్గొన్నారు

# మహిళా శక్తి గ్రూపులు కృత్తికంగా బలపడాలి



- **కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి, జులై8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి) :** ఇందిరామహిళా శక్తిలో భాగంగా కామారెడ్డి మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం మంగళవారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వాన్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తిలో భాగంగా ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళ సంఘం నందు సభ్యత్వం తీసుకోవాలి తీసుకునేలా సిబ్బంది చూసుకోవాలని సూచించారు అదేవిధంగా ప్యాడి కొనుగోలు కేంద్రాలు ఈసారి బాగా చేశారు. ఇక ముందు కొనుగోలు కేంద్రాలు పెరుగుతాయి ఇంకా బాగా పనిచేయాలని తెలియజేశారు ముఖ్యంగా బ్యాంకు లింకేజీ టార్గెట్ ను 100% పూర్తి చేయాలని సూచించారు మరియు డ్రోన్ ఏర్పాటు చేసుకొని వ్యవసాయ సంబంధ ఎరువులు పురుగు మందులు పిచికారు చేసుకోవాలని తెలియజేశారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణం మండల సమాఖ్య వారు పర్యవేక్షించాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్, డిఆర్డిఓ సురేందర్, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, డిపిఎం ఫైనాన్స్ రాజయ్య, ఎంపీడీవో ఎఫ్సిబా, మండల సమాఖ్య ఏపీఎం మోహిజ్, సీసీలు విశ్వనాథం, అంజాగౌడ్, స్వరూప,సంజీవులు, వివో ఏలు మండల సమాఖ్య పాలకవర్గం అధ్యక్షులు గోదావరి, కార్యదర్శి సరస్వతి, కోశాధికారి పూజా, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి, జూలై 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** సాధారణ తనిఖీలో భాగంగా ఈ.వి.ఎం. గోదామును పరిశీలించడం జరిగిందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మంగళవారం ఈ.వి.ఎం. గోదామును సందర్శించి సిసి కెమెరా ను మరియు ఇతర భద్రత అంశాలను పాటిశీలించి సాధారణ తనిఖీలో భాగంగా ఈ రోజు ఇవిఎం గోదాంను తనిఖీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అనీల్ నాయబ్ తహసీల్దార్ , తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా షూ లు పంపిణీ



**మల్లాపూర్ జూలై 8 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని :** పాత దాంరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సుతారి రాజేందర్ ఉచితంగా షూ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వనిత, ఉపాధ్యాయులు భవాని, అనురాధ, జేమ్లా నాయక్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆ మహనీయుడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం

- వైఎస్సార్ అడుగుజాడల్లో నడుద్దాం
- కాంగ్రెస్ పార్టీ లో తిరుగులేని నాయకుడిగా ఎదిగిన మహా నేత వైఎస్. రాజశేఖర్ రెడ్డి బి
- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్
- తెలంగాణ పత్రిక-బోథ్ అర్బీ షేక్ షాకీర్



**తెలంగాణ పత్రిక-బోథ్ అర్బీ షేక్ షాకీర్ – జూలై 08 :-** నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయం లో వైస్సార్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆయన హయాం లో ఎన్నో మంచి పథకాలు అమలులో తెచ్చి పేద ప్రజలకు సూపరిపాలన అందించిన మహా నేత అని అన్నారు. చరిత్రలో గుర్తు ఉండి పోయే 108 అత్యవసర అంబులెన్స్ సేవలు నేటి వరకు ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నాయి అని అన్నారు. అలాంటి నేత మనకు దూరం అవడం బాధాకరం అని అన్నారు. కావున అయన అడుగుజాడల్లో నడిచి అయన ఆశయ సాధన కోసం కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంత్ రావు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి రెడ్డి మండల యూత్ అధ్యక్షులు హీరా సింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి ఆత్మ డైరెక్టర్లు సింగరపు స్వామి కుంట శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల విలాస్, ఉమేష్ ,మునీర్, మౌలాన్, గజ్జల అశోక్, రాహేలు, ముక్తార్, ప్రశాంత్,మహేశ్,రోహిత్ దయాకర్ ,కపిల్ కార్థర్ సింగ్ పాల్గొన్నారు.

## పచ్చని మాగానీగా బిఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగణం

- నాడు చారిత్రక సభకు వేదికైంది.. నేడు చేను , చేలకతో పాడి పంటయి ప్రాణం పోసుకుంది..
- లక్షలాది మందితో నిర్వహించిన సభ కోసం వందలాది ఎకరాల ప్రాంగణం, నేడు సాగు భూముగా సస్యశ్యామలమైంది..
- కేసీఆర్ నాయకత్వాన్ని నమ్మి రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన భూములు మళ్లీ ఏపుగా పైరులై ఎదుగుతున్నవి..
- రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకత్వం సంతోషంలో రైతాంగం





**నర్సంపేట జూలై 08 తెలంగాణ పత్రిక :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడానికి పుట్టిన ఉద్యమ పార్టీ భారత రాష్ట్ర సమితి ఆవిర్భావించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ప్రాంగణం ఎల్కతుర్తి లో నిర్వహించాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించిన పిదప వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకత్వం అందుకు తగ్గట్టుగా రైతులను ఒప్పించి వందలాది ఎకరాల భూమిని చదును చేసి చరిత్రలో నిలిచే విధంగా సభ నిర్వహించడం జరిగింది .అనంతరం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం భూము లను యధావిధిగా వ్యవసాయ యోగ్యతకు అనుకూలంగా మార్చి మళ్లీ రైతంగానికి అప్పగిం చడం జరిగింది. తమ భూములలో యధావిధిగా పంటలు పండించుకుంటున్న రైతంగం.

## కోటగిరిలో ఆరోగ్య ఉప కేంద్రం సందర్శన జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్





**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 8 :** కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ కోటగిరి గ్రామాన్ని సందర్శిస్తూ కాలనీలోని ఇంటింటా సర్వే చేస్తూ రెండు పాజిటివ్ కేసుల గృహాలను సందర్శి ంచారు. మీర్జాపూర్ ఆరోగ్య ఉపకేంద్రం పరిశీలించి కేంద్రంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. కోటగిరి గ్రామ పంచాయతీ సందర్శించి కార్యదర్శితో మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత, లార్వా సర్వే, మురికి కాలువల పైన నీటి నిలువలు ఉన్న ప్రదేశాలలో స్ప్రే, ఫాగింగ్ తదితర విషయాల పైన చర్చించారు. పిహెచ్సి పోతంగల్ నందు స్టాఫ్ రివ్యూ మీటింగ్ నిర్వహించి వర్షాకాలం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాలనీలోని ప్రతిరోజు పరిశుభ్రతపై కాలనీవాసులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సీసనల్ వ్యాధుల పైన ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రతి రోజు సర్వే సక్రమంగా చేయాలని, డెంగీ పై అదుపునకు గ్రామాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫ్రైడే డ్రై డే పైన ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహనా కల్పించాలన్నారు. స్కూల్స్,హాస్టల్లో అవగాహనా సదస్సులు నిత్యం నిర్వహించలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి గోవర్ధన్ సూపర్ వైసర్ సునీతా ఆరోగ్య కార్యకర్త లలిత ఆశ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి




**జమ్మికుంట జూలై 08 (తెలంగాణ పత్రిక) :** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో డిసిసి అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ మాట్లాడుతూ. వైయస్ఆర్ సేవలు మరువలేనివి అని ప్రజాసేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిక్కర్సైన నేతల్లో అగ్రగన్యులని ఉచిత విద్య వైద్యం రైతు బాంధవుడు అపర భగీరథుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎంతోమంది గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పక తప్పదు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట సప్న, పూదరి శివకుమార్ గౌడ్, ఎండి సలీం, పిట్టల రమేష్, పాతకాల అనిల్, దొడ్డే నవీన్, ఆడెపు కిరణ్, పిడుగు భాగ్యలక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు, పంజాల అజయ్ గౌడ్, రాజకుమార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

తెలంగాణ పత్రిక
RNI No. APTEL/2008/23088
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల నివాసాల జోలికి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం

- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య.. శేరిలింగంపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు ఎంసిపిఐ(యు)ధర్నా






**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 08,(తెలంగాణ పత్రిక) :**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామంటూ పేదల ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు, మంగళవారం నాడు శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటలను అమలు చేస్తామని ఒక్క ఉచిత బస్సు తప్ప మిగతా ఐదు గ్యారెంటీల ఊసులేదని వాటి గురించి ప్రజలు ప్రశ్నిస్తారని ముందుగానే ఏడవ గ్యారెంటీ పేరుతో అమలు చేస్తామని ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆరోపించారు, అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని వికాలాంగులకు 6000, రూపాయలు, వితంతులకు వృద్ధులకు 4000, రూపాయల పింఛన్ ఇస్తామని ప్రతి మహిళకు 2500, రూపాయలు నెలసరి జమ చేస్తామని అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు, ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయల ఇస్తామని మోసం చేసిందన్నారు, పొట్ట చేత పట్టుకొని అనేక సంవత్సరాల క్రితం హైదరాబాదు మహా నగరానికి విచ్చేసిన ప్రజానీకానికి ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో అనేక బస్తీలు నిర్మాణం చేస్తే ఆ బస్తీలలో ఉంటున్న ఇండ్లను పడగొట్టి జి ప్లస్ టు ఇందిరమ్మ ఇండ్లు క ట్టిస్తామంటూ రెవెన్యూ, హౌసింగ్ కార్పొరేషన్, జిహెచ్ఎంసి అధికారులు ప్రజల మీద ఒత్తిడి తేవడం సవాబు కాదన్నారు, ఇండ్లు నిర్మించుకొని ఏళ్ల తరబడి ఉంటున్న వారికి పట్టాలి ఇచ్చి చట్టబద్ధత చేయడం వదిలేసి ఉన్న ఇల్లు తీసి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామంటూ మోసపూరిత మాటలు చెప్పడం ప్రజల్ని మభ్యపెట్టడం అని ఆరోపించారు, హైదరాబాద్ చుట్టుపక్కల ప్రధానంగా శేరిలింగంపల్లి ప్రాంతంలో ప్రభుత్వ భూములు భూ కబ్జాదారుల చేతిలో అన్యాయకరమైతుంటే వాటిని కాపాడి దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వాలని, గత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూమ్లను అందరికీ పంపిణీ చేయాలని ఎంసిపిఐ(యు) డిమాండ్ చేస్తుంటే స్థానిక అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టుందని ఆరోపించారు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా నివాసాలు ఉంటున్న పేదల ఇండ్లకు హాని కలిగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, అనంతరం ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్లు అందరి కట్టిస్తామని మోసం చేసిందని ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మరోసారి మోసం చేస్తుందని ప్రభుత్వాల స్వభావం ఒకటేనని అది ప్రజలను మోసం చేసి కార్పొరేట్ పెట్టుబడిదారులకు కొమ్ము కాయడమే అని ప్రజలు గ్రహించాలని తెలిపినారు, ప్రభుత్వం బడా బాబులను వదిలి పేదల జోలికి రావడమే మురికివాడలలో నివాసాల జోలికి పనిగా పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. మురికివాడలలో నివాసముండే ఇండ్లకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేసిన తదనంతరం ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ... మియాపూర్ సర్వేనెంబర్ 28లో ఓంకార్ నగర్ నడిగడ్డ తాండ సుభాష్ చంద్రబోస్ నగర్ లలో సిఆర్పిఎఫ్ సిబ్బంది తోటి ప్రజలకు హాని ఉందని ఆరోపించారు. వర్షాకాలంలో ఇల్లు కూలిపోతే అలాగే మరుగుదొడ్లు నిర్మించుకున్న సిఆర్పిఎఫ్ సిబ్బంది వెంటనే చేరుకొని ప్రజలను మహిళలను హింసిస్తున్నారని భయ ఆందోళన గురి చేస్తున్నారని తక్షణం తహసీల్దార్ గారు జోక్యం చేసుకొని సిఆర్పిఎఫ్ సిబ్బందిని నివారించాలని, తాండ వద్దగల క్యాంప్ ఆఫీసును ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. మియాపూర్ పరిధిలోని ముజాఫర్ అహమ్మద్ నగర్,స్టాలిన్ నగర్,టేకు నరసింహనగర్,పోగుల ఆగయ్య నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్, నడిగడ్డ తాండ,ఓంకార్ నగర్ తదితర కాలనీలా పేదల నివాసాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టాలి ఇచ్చి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల ఇళ్ళ జోలికి వస్తే భవిష్యత్తు లో పోరాటాలే ప్రభుత్వానికి కనబడతాయని తెలియజేశారు, ధర్నా అనంతరం స్థానిక శేరిలింగంపల్లి తహసీల్దార్ గారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంసిపిఐ(యు) నాయకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య,తాంద్ర కళావతి,వి తుకారాం నాయక్, కర్ర దానయ్య, గ్రేటర్ హైదరాబాద్ సభ్యులు బి విమల, మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు జి లలిత, వి అనిత, డి నర్సింహా, బి అరుణ, ఇషాక్, ఏఐఎఫ్ డివై హైదరాబాద్ కమిటీ నాయకులు దేపూరి శ్రీనివాసులు, విద్యార్థి సంఘం నాయకులు యం శ్రీకాంత్ పార్టీ సభ్యులు యం రాములు, చైతన్య, ఈశ్వరమ్మ, ఇందిరా, వెంకటేశ్వరరావు.. అబ్దుల్లా, ఖాదర్ వల్లి, జంగయ్య, రాజేష్,తదితరులు పాల్గొన్నారు..

# హైదర్ నగర్ డివిజన్ బిజెపి నూతన కార్యవర్గ సమావేశం








**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 8 :**డివిజన్లో ఉన్న సమస్యలను సవాలుగా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీ సంస్థగత ఎదుగుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి మీరు తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని నా వంతు తోడ్పాటును అందిస్తానని తెలిపిన. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,నియోజకవర్గ ఇన్చార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,రోజు హైదర్ నగర్ డివిజన్ నూతన కార్యవర్గ సమావేశం ఆదిత్య నగర్ కమ్యూనిటీ నందు డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ మరియు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, డివిజన్ ఇంచార్జి బుచ్చిరెడ్డి, కో- కన్వీనర్ మణి భూషణ్ హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు మరియు డివిజన్లో ఉన్న సీనియర్ నాయకులు పాత ,కొత్త అనే తేడా లేకుండా అందరూ కలిసిమెలిసిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ స్థానిక సమస్యలపై దృష్టి సాధించి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఈ సభను ఉద్దేశించి రవి కుమార్ యాదవ్ తెలిపారు.అంతేకాకుండా డివిజన్లో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు శూన్యం అని గతంలో బిఆర్ఎస్ పార్టీ అవలంబించిన తీరుగానే కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తుంది కనుక పేద ప్రజలకి ,నిరుద్యోగులకు , మహిళలకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను, ఆరు గ్యారంటీలపై ప్రజలను మభ్యపెడుతున్న తీరును అందరికీ అర్థమయ్యే రీతిలో తెలియపరచాలని కోరుతూ 11 సంవత్సరాల పాలనలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాయంలో పొందుతున్నటువంటి లబ్ధిని, అభివృద్ధిని కరపత్రాల ద్వారా గడపగడపకు తీసుకువెళ్లి, రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసే విధంగా ప్రతి ఒక్కరూ కంకణాబద్ధులై పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శులు ,ఉపాధ్యక్షులు, సెక్రటరీలు, బూత్ స్థాయి నాయకులు,

శక్తి కేంద్ర ఇన్చార్జులు, జిల్లా ,రాష్ట్ర స్థాయి నాయకులు, మహిళా మోర్చా, యువ మోర్చా మరియు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ,జులై 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వన్కామారెడ్డి పాఠశాలను ఆకస్మిక సందర్శించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులతో వారు చదువుతున్న విధానం అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కలిపిస్తున్న మౌళిక వసతులు, అందిస్తున్న విద్య పై విద్యార్థులతో చర్చించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థుల oదరికీ ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలని మధ్యాహ్న భోజనం ఏజెన్సీని ఆదేశించడం జరిగింది.ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనుఅందించేలా పాఠశాలలో విద్యార్థులందరికీ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకి ఏకరూప దుస్తులలోవచ్చే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించడం జరిగింది పాఠశాలలో ప్రతి విద్యార్థి ఏక్ పెడ్ మా కె నామ్అనే కార్యక్రమం కింద ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటాలని ఆ చెట్టును సంరక్షించే బాధ్యత ఆ విద్యార్థి తీసుకోవాలని ఆ చెట్టుకు ప్రతిరోజు నీళ్లు పోసి దాని రక్షణ బాధ్యత ఆ విద్యార్థి పూర్తిగా తీసుకోవాలని సూచించడం జరిగింది. సెలవులో వెళ్లే ఉపాధ్యాయులు ముందస్తుగా ప్రధానోపాధ్యాయులు అనుమతి తీసుకోవాలని సూచించడం జరిగింది విద్యార్థులందరికీ రెండవ జత యూనిఫామ్ పంపిణీని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా ,మండల విద్యాధికారి అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కామారెడ్డి ,జూలై 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**ఎల్లారెడ్డి నియోజకవర్గం కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంగం కన్వీనర్, ఆమ్ ఆద్మీ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్యం సిద్ధార్థ్ రాజ్ కప్పు గారు ఈరోజు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పాలకులు 20 సంవత్సరాలుగా చెయ్యని అభివృద్ధి ఎమ్మెల్యే 18 నెలలో చేసి చూపించడం జరిగింది. రాష్ట్రం లో ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ మరో మూడు కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి ప్రత్యేక శ్రద్ధతో ఎమ్మెల్యే ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతరం కృషి చేయడం జరిగిందన్నారు.నిధులు తీసుకురావడమే కాకుండా పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పర్యవేక్షించడం ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు తలెత్తితే సరిదిద్దడం వల్లనే సకాలంలో ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం జరిగిందని వారు అన్నారు. కండ్ల ముందు ఇంత అభివృద్ధి జరుగుతున్న తరుణంలో గ్రామస్థాయిలో అభివృద్ధి ఎమ్మెల్యే కష్టపడుతున్న తీరును చర్చించుకుంటున్న సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీలోకి రావడం అదృష్టంగా

భావిస్తున్నామని ప్రకటించారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజురు చేయడం జరిగింది. ప్రతి నిరుపేద ముందుకు వచ్చి ఇల్లు నిర్మాణం చేసుకుంటానంటే తక్షణమే ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలు నిర్మించినసిసి రోడ్లతో కళకళలాడుతున్నాయని వారి ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో ఎన్నడు లేని విధంగా 50 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది. వేసవికాలం రాకముందే వంందం చాపు తో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రతి ఒక్క గ్రామంలో బోర్లు వేసి త్రాగు నీటి సమస్యను తీర్చారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని వా రు అన్నారు.

# ఇసుక క్వారీ కాంట్రాక్టర్లతో సమీక్షించిన ఏఎస్పీ



**ఏటూరునాగారం(ములుగు) జులై8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఏఎస్పీ ఆఫీస్ఏటూరునాగారం నందు టిఎస్ఎండిసి ఏటూర్ నాగారం మల్లురూ ఇసుక క్వారీ కాంట్రాక్టర్ మరియు పోలీస్ సిబ్బంది తో ఏఎస్పీ శివ ఉపాధ్యాయ మీటింగ్ తీసుకోవడం జరిగింది. దీంట్లో భాగంగా ..1)లారీలను పార్కింగ్ కోసం సరైన ప్లేస్ చూసుకోవాలని 2)నిబంధన సరిగా అమలు చేయాలని,3)పరిమితికి మించి లారీలను ఆన్లైన్లో పెట్టరాదని 4) సరైన పార్కింగ్ లేకుండా రోడ్డుపై వాహనాలు నిలిపిన వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిఏఎస్పీ ఏటూర్ నాగారం మరియు కాంట్రాక్టర్కు సూచించడం జరిగింది.

# త్యాగానికి మత సామ్రాస్యానికి ప్రతీక మొహరం పండుగ

- మల్లాపూర్ లో భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ ఉత్సవాలు



**మల్లాపూర్ జులై 8 (తెలంగాణ పత్రిక) :**మల్లాపూర్ మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు మొహరం నిర్వహించుకున్నారు. కుల మతాలకు అతీతంగా, అన్నదమ్ముల ప్రేమ కు, త్యాగానికి, ఆప్యాయతలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ పండుగ లో వీడిసి సభ్యులు. చైర్మన్ సంఘ రాజన్న, వైస్ చైర్మన్ తుకారం, సభ్యులు ముష్కరి రమేష్, నాగుల నవీన్, సోమేశ్, బండారి ప్రదీప్ గౌడ్, క్యాతం సురేష్ రెడ్డి, నాగుల వినోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్ వర్కర్ కనకయ్య ను కలిసిన గిరిజన నాయకులు



**తెలంగాణ పత్రిక అక్కన్నపేట్ మండల్ :**హాస్టల్ వర్కర్ కనకయ్య ను కలిసిన గిరిజన నాయకులు మోహన్ నాయక్ కొత్తకొండ కనకయ్య (మాజీ కుక్ ) హాస్టల్ హుస్నాబాద్ గారి భార్య మణి కొత్తకొండ లక్ష్మి గారు తేదీ 04/07/2025 శుక్రవారం రోజున పరమాపదించారు, వారి ఆత్మ శాంతించాలని, వారి కుటుంబ సభ్యులకు కరీంనగర్ లోని వారి స్వగృహంలొ పరామర్శించిన మాజీ ఎంపీపీ భూక్యా మంగ -శ్రీనివాస్, బీజేపీ సిద్దిపేట జిల్లా మోర్చా మాజీ అధ్యక్షుడు నునవత్ మోహన్ నాయక్, కాంగ్రెస్ సెల్ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు గుగులోత్ రాజు నాయక్, సీనియర్ నాయకులు గుగులోత్ రవి నాయక్ (అమెరికా )రియల్ ఎస్టేట్ వ్యాపారి తదితరులు పరామర్శించారు

# సుల్తాన్ పల్లి ప్రభుత్వ భూమిలో బోర్డును ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు




**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 08 తెలంగాణ పత్రిక :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని సుల్తాన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని ఇతరులు ఆక్రమించగా కోర్టులో వాదోపవాదులను జరిగిన తర్వాత ప్రభుత్వ భూమిగా నిర్ధారణ తర్వాత శంషాబాద్ మండల రెవెన్యూ అధికారులు మంగళవారం నాడు ప్రభుత్వ భూములు బోర్డును ఏర్పాటు చేశారు.

గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 129, 142 లో గల భూమి మొత్తం 25 ఎకరాల 10 గుంటలు ఇట్టి భూమి గత కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ భూమిగా ఆర్డర్ తెచ్చుకోవడంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్ఐ కృష్ణ ,సారిక, రెవెన్యూ సిబ్బందితో కలిసి బోర్డులు ఏర్పాటు చేశారు. సుల్తాన్ పల్లి గ్రామ ప్రజల విజయంగా భావిస్తూ ఇట్టి భూమి గ్రామస్తులకే చెందే విధంగా తదుపరి రి చర్యలు తీసుకోవాలని సుల్తాన్ పల్లి నాయకుడు యాటకారి సిద్దేశ్వర అధికారులను కోరారు.

# వర్షాకాలంలో విష జ్వరాలే కాదు విష సర్పాల పట్ల జాగ్రత్తగా ఉండండి

**- డాక్టర్ దుర్గాభవాని**



**పినపాక,, జులై 08(తెలంగాణ పత్రిక) :**వర్షాకాలంలో విపరీత వర్షాలు కురవడం వల్ల విష జ్వరాలతో పాటు విష సర్పాలు సైతం సంచరిస్తూ ఉంటాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని తెలియజేశారు. మంగళవారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరకగూడెం మండలం పద్మాపురం గ్రామానికి చెందిన 18 నెలల బాలుడు ఊకే విక్రం పాము కాటుకు ఇంట్లో గురైనట్లుగా తెలియజేశారు. గమనించిన తల్లిదండ్రులు వెంటనే పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం మణుగూరు ఏరియా హాస్పిటల్ పంపించి నట్లు గా తెలియజేశారు. పాముకాటు తేలుకాటు సంభవిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని మూఢచారాలను నమ్మవద్దని తెలియజేశారు. అనారోగ్య సమస్య ఉన్న వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని, దగ్గరలో ఉన్న ఆశా కార్యకర్తకు తెలియజేయాలని కోరారు.

# ఉండ్రు శ్యాంబాబు దంపతుల సేవలు బేష్



**తెలంగాణ పత్రిక, జులై 8 ఖమ్మం స్టాపర్ /వైరా :**ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులు సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటం ఎంతో అభినందనీయమని లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు ,మంగళవారం లయన్ ఐ కేర్ హాస్పిటల్ నందు శ్యాంబాబు పుట్టినరోజు సందర్భంగా జర్నలిస్ట్ మిత్రులతో కలిసి లయన్ సభ్యులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు శ్యాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్ ఐ కేర్ ద్వారా ఎంతో మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని నిత్యం ఉండరు శ్యాంబాబు సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారని ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి కృష్ణార్జునరావు, ఏపూరి రాజారావు, గొల్లమందల విజయ్ ,రేచర్ల నాగరాజు, అక్కిశెట్టి రవితేజ, ఏడు నూతల బుచ్చి రామారావు, గొల్లమందల బాబు, నూకల ప్రసాద్ ,లగడపాటి ప్రభాకర్ రావు ,మిట్టపల్లి సత్యంబాబు, చింతోజి నాగేశ్వరావు, పెనుగొండ ఉపేందర్,మచ్చ రామారావు , జావ్వాజి నాగరాజు,జాలా పుల్లారావు,తోటకూర శ్రీకాంత్ నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

RNI No. APTEL/2006/23008
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Epaper.Telanganapatrika.in



## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**పినపాక. జులై 08(తెలంగాణ పత్రిక)** :ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి, పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి,తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అన్ని వర్గాల ప్రజలకు అందించిన సేవలను పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, రైతులకు ఉచిత విద్యుత్ , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం,108 సేవలు, రూ.2 కే కిలో బియ్యం, రైతుల పొలాలను తడిపేందుకు జలయజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్ఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం మైనార్టీ కన్వీనర్ బషీరుద్దీన్, కాంగ్రెటస్స్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు స్వతంత్ర రెడ్డి, కొంపెల్లి నాగేశ్వరరావు, నవాతి శ్రీను, బోడ రమేష్, మార్త మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటా

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ
- జర్నలిస్టు ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం పక్షాన 50వేలు,
- వ్యక్తిగతంగా 20వేల ఆర్థిక సహాయం అందజేత



**సిరిసిల్ల టౌన్ జూలై 8 (తెలంగాణ పత్రిక)** :సిరిసిల్ల నియోజకవర్గ టీవీ9 రిపోర్టర్ గరదాసు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. జర్నలిస్టు ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక మృతిచెందగా ఆ కుటుంబాన్ని ప్రభుత్వ విప్ మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ పరిస్థితులను, ప్రసాద్ మృతికి దారి తీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పక్షాన రూపాయలు 50వేల ఆర్థిక సహాయాన్ని అలాగే తన స్వయంగా 20 వేల రూపాయలను ఆ కుటుంబ సభ్యులకు అందించారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పిల్లలపై చదువులకు అండగా ఉంటానని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆర్డిఓ సమక్షంలో సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం



**సిరిసిల్ల టౌన్ జూలై 8 (తెలంగాణ పత్రిక)** :సీనియర్ సిటిజన్ చట్టం కింద ఆర్డిఓ కార్యాలయంలో మంగళవారం ఆర్డిఓ వెంకటేశ్వర్లు సమక్షంలో నాలుగు కేసులు చర్చకు వచ్చాయి. సీనియర్ సిటిజన్ బాధ్యులు డా. జన పాల శంకరయ్య, దొంత దేవదాసు, సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి సమక్షంలో ఆర్డిఓ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. సిరిసిల్లకు చెందిన వెంగళ జనార్ధన్ కుమారుడు వెంగళ చంద్రశేఖర్, కోడలు పద్మ, కూతురు గజ్జల్లి కమల, డి. లావణ్య లపై కేసు నమోదు అయింది. దీనికి సంబంధించిన పూర్వాపరాలను సీనియర్ సిటిజన్ బాధ్యులు తెలుసుకున్నారు. కౌన్సెలింగ్ చేసిన అనంతరం ఆర్డిఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తండ్రి జనార్ధన్ ను కుమారుడు, కోడలు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోషించాలని లేని పక్షంలో తల్లి, తండ్రి సంపాదించిన ఆస్తిని తండ్రి పేరిట చేస్తామని హెచ్చరించారు. దీనితో కుమారుడు చంద్రశేఖర్ తమ తండ్రిని ఎలాంటి ఆవేదనకు భవిష్యత్తులో గురికాకుండా చూస్తామని వారిని పోషిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ నాగమణి గారి ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ"





**సంగారెడ్డి జులై 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టి .మాణిక్యం** :సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం కెరూరు గ్రామంలో ని ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ నాగమణి ఆధ్వర్యంలో, కెరూర్ గ్రామ యువనాయకులు అందరూ కలిసి, ఒకటవ తరగతి నుంచి, ఏడవ తరగతి వరకు విద్యార్థులకు నోటుబుక్కును పంపిణీ చేయడం జరిగినది. ఈ యొక్క నోట్ బుక్స్ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని యువజన సంఘం నాయకులు తెలిపారు. ప్రతి సంవత్సరం నోట్ బుక్స్ అందజేయడం జరుగుతుందని తాజా మాజీ చ్సర్పంచ్ తెలపడం జరిగినది. అలాగే ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వట్టిపల్లి మండల టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ చిన్నది ప్రభాకర్ హాజరు కావడం జరిగినది. విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేయడం సర్పంచ్ గారికి ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమంలో భాగమని ఆయన తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వారు అందరూ విద్యార్థులకు తగిన సాయం చేయాలని ఇలాంటి అప్పుడు విద్యార్థులు ముందడుగు వేయడానికి ఆలోచన కలిగి ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి విషయంలోనూ విద్యార్థులకు అనుగుణంగా ఉండి పాఠశాలను మన ఊరు మన గ్రామం కాబట్టి మంచిగా చూసుకునే అలవాటు నేర్చుకోవాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, మండల టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ చినెల్లిప్రభాకర్, వెంకటేష్ గౌడ్, బరుగుగోపాల్, మాణిక్యం, రాములు, కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ అందుకున్న ప్రైవేట్ టీచర్



**తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూలై 8** :తల్లాడ మండలంలో కె యస్ ఎం జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు వాడపల్లి నాగరాజు ఈ నెల 7వ తారీఖున కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగిన 23వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవిణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది

## స్వర్ణ జ్యోతి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల ప్రత్యేక సమావేశం

**ధర్మసాగర్ జులై 8 (తెలంగాణ పత్రిక):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని స్వర్ణ జ్యోతి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 12 నుండి 18 తేదీలలో జరగబోయే ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు ప్రత్యేక సమావేశం స్వర్ణ జ్యోతి మండల సమైక్య సంఘం అధ్యక్షురాలు అన్నం పవిత్ర అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు విచ్చేసి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం లోన్ల రూపంలో డబ్బులు ఇవ్వడం ఎలక్ట్రిక్ బస్సులు నిర్వహణ మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అప్పగింత సోలార్ ప్లాంట్లు గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫార్మ్స్ కుట్టడం వంటి కార్యక్రమాలలో ఉపాధి అవకాశాలు కల్పించాయని అంతేకాకుండా భవిష్యత్తులో పెట్రోల్ బంకుల ఏర్పాటు మహిళలకు అప్పగించే







కార్యక్రమము ఉన్నదని ఇన్ని విధాలుగా ప్రభుత్వము మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. అంతేకాకుండా రుణాలు తీసుకున్న మహిళలకు వి ఎల్ ఆర్ లు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. రుణం తీసుకున్న మహిళలు దురదృష్టవశాత్తు మరణిస్తే వారు తీసుకున్న రుణం పూర్తిగా మాఫీ చేసి ఇన్సూరెన్స్ కల్పించారని చదువు మధ్యలో మానేసిన మహిళలకు ఉల్లాస్ టాస్ ద్వారా విద్యను అభ్యసించే కార్యక్రమాలు చేపడుతుందని మహిళలందరూ వీటిని గూర్చిన సమగ్ర సమాచారం మహిళా సంఘాలలో ప్రతి ఒక్కరికి తెలిసేలా రానున్న 12,18 తేదీలలో జరుపుకోబోయే మహిళా శక్తి సంబరాలలో వీటి గురించిన అవగాహన మహిళా సమాఖ్య సభ్యులు ఎక్కువ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా సమాఖ్య సభ్యులతో కలసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిపిఎం దయాకర్ శ్రీనిధి ఆర్ఎం రమేష్ ఎంపీడీవో అనిల్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ బొడ్డు అరుణ రవీందర్ ఏపిఎం అనిత,కోటేశ్వర్ సిసి కవిత స్వర్ణ జ్యోతి మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాత్సల్య ఫార్మసీ కళాశాలలో స్నాతకోత్సవ వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 08 (తెలంగాణ పత్రిక)** :అనంతరం గ్రామంలో గల వాత్సల్య ఫార్మసీ కళాశాలలో కాన్వకేషన్ డే ఘనంగా జరుపుకున్నారు.ముందుగా వాత్సల్య ఫార్మసీ కళాశాల ఫౌండర్ దరిపల్లి అనంతరాములు చిత్రపటానికి వాత్సల్య కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ నివాళులర్పించినారు.కాన్వకేషన్ డే సందర్భంగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య లో విద్యను అభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు వారి చదువుతోపాటు ఫార్మసీ రంగంలో నిర్వహిస్తున్న వివిధ ఫార్మా ఫెస్ట్ లలో పేపర్ ప్రజెంటేషన్లు మరియు సెమినార్లలో పాల్గొనాలని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని అన్నారు.బీ.ఫార్మసీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థి ఒక ఎంటర్ప్రెనేరుగా ఎదగాలని,వారి ఉపాధి పొందుతూ పలువురికి ఉపాధి కల్పించాలని,ఫార్మా కంపెనీలు స్థాపించాలని,అంతేకాక నూతన ఫార్మాడ్రగ్స్ ని కనిపెట్టాలని అన్నారు.ప్రపంచాన్ని వనికించిన కోవిడ్ మహమ్మారి నుండి మానవాళిని కాపాడడానికి మొట్టమొదటిగా వ్యాక్సిన్ కనిపెట్టింది భారత్ బయోటెక్ మన భారత ఫార్మసిస్టులే అని గుర్తు చేశారు.ప్రస్తుతం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మన హైదరాబాద్ ఇప్పుడు ఫార్మా హబ్ గా ఉన్నదని చెప్పి




అన్నారు.బీఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పి అన్నారు.వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వడంలో మా కళాశాల ఎప్పటికీ ముందుంటుందని,ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని ప్రతి సంవత్సరం క్యాంపస్ ప్లేస్మెంట్స్ ,జాబ్ మేళాలను నిర్వహించి విద్యార్థులందరికీ ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నామని అన్నారు.ఈ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల,భువనగిరి నుండి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు గారు హాజరైనారు.అనంతరం కళాశాలలో బీఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు స్నాతకోత్సవ




వేడుకలు నిర్వహించారు.ఈ కాన్వకేషన్ డే ని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా అతిథులు,తల్లిదండ్రుల మధ్య జరుపుకొని ఈ నాలుగేళ్ల బీఫార్మసీ కోర్సులో వారి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.బీఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్స్,పట్టాలను ముఖ్య అతిథి డాక్టర్ లక్ష్మణరావు,కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీధర్ బాబులు విద్యార్థులకు పట్టాలను అందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొండపాక లో అధికారుల నిర్లక్ష్యంతో నల్లకుంటలో నుండి ఇసుక క్వారీ కి దారి

- వందలాది ఇసుక లారీలు రాకపోకలు.. ధ్వంసం అవుతున్న నల్లకుంట కట్ట..
- నల్లకుంట రక్షణకు ఆదరణ కరువు... ఉపాధి పై మత్స్యకారుల ఆవేదన

**వీణవంక ప్రతినిధి, జులై 8( తెలంగాణ పత్రిక)** :వీణవంక మండలం కొండపాక గ్రామ శివారులోని ఇసుక క్వారీ యజమానుల ఇష్ట రాజ్యంతో, అధికారుల అండదండతో నల్లకుంట కట్ట పైనుండి, చెరువులో నుండి ఇసుక లారీల రాకపోకలు ఇష్టారాజ్యంగా జరుపుతున్నారు. కొండపాక గ్రామంలోని మానేరు తీరాన సమీపాన నల్లకుంటలో మత్స్యకారులు చేపలు పెంచుతూ, జీవనోపాధిని పొందుతున్నారు. కానీ, ఇసుక క్వారీ యజమాని, ఇరిగేషన్ ఏఈ కుమ్మక్కై, నల్లకుంట కట్ట పైనుండి, చివర నుండి వందలాది ఇసుక లారీలను రవాణా చేస్తున్నారని,







మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. మత్స్యకారులు మాట్లాడుతూ.. నల్లకుంటలో చేపల ఉత్పత్తి అధికంగా జరిగేదని, ఇసుక లారీల రాకపోకలతో దుమ్ము ధూళి అధికంగా రావడంతో, కుంట నీటిలో దుమ్ము శాతం పెరిగిపోయి, ఆక్సిజన్ లెవెల్ తగ్గిపోయి, చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందనిఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అధికారులకు విషయం తెలిసినప్పటికీ, తెలిసి తెలియనట్టుగా నటిస్తున్నారని, అధికారులు నల్లకుంట పై రక్షణ చర్యలు చేపట్టకపోతే, సమిష్టిగా నిరాహార దీక్షకు సిద్ధమని అన్నారు.ఇట్టి విషయంపై ఇరిగేషన్ ఏఈ స్వామిదాసు ను వివరణ కోరగా.. ఇసుక లారీలు కట్టపై నుండి వెళ్లడం జరుగుతుందని, చెరువు చివర అంచులోకి దారి వేయడం జరిగిందని, ఇసుక లారీల రాకపోకలతో నల్లకుంటకు ఎలాంటి నష్టం జరిగిన దారిని వెంటనే మూసివేస్తామన్నారు. అవసరమైతే దారి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. నల్లకుంటను, మత్స్యకారులను కంటికి రెప్పలాగా సంరక్షించుకుంటామన్నారు.

## రేపు జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

- సమ్మెకు సిద్ధమవుతున్న కార్మిక వర్గం
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్

**సదాశివపేట,జూలై 8, ( తెలంగాణ పత్రిక )** :కార్మిక హక్కుల కోసం, ట్రేడ్ యూనియన్ ఉనికి కాపాడడం కోసం, కార్మికుల సమిష్టి భేరాసారాల హక్కు ఉండటం కోసం, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రేపు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సదాశివపేట ప్రాంత కార్మిక వర్గం సిద్ధంగా ఉన్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు.సమ్మె జయప్రదం కోసం నంది కంది గ్రామంలో ఉన్న బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ దగ్గర గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.



ఈ సందర్భంగా .ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో మరియు అసంఘటిత రంగ కార్మికుల్లో దేశవ్యాప్త కార్మిక వర్గ సమ్మె జయప్రదం కోసం నెల రోజుల నుండి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది అన్నారు .కరపత్రం ద్వారా పోస్టర్స్ ఆటో ప్రచార జాత వివిధ పరిశ్రమల దగ్గర గేట్ మీటింగ్లు జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి కార్మికులను చైతన్యవంతం చేసి సమ్మె ప్రాధాన్యతను వివరించడం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు కార్మిక సంఘాలకు ఉనికి లేకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అన్నారు మార్కెట్లో ధరలు పెరుగుతుందా వేతనాలు మాత్రం పెరగడం లేదు అన్నారు పెట్టుబడుదారులకు పారిశ్రామికవేత్తలకు ఈ ప్రభుత్వం పనిచేయడం దుర్మార్గమన్నారు పని గంటలను 8 గంటల నుండి 12 గంటలకు . పెంచుతుంది రేపు జరిగేటటువంటి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ అధిక సంఖ్యలో జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ వీరేశం జోసఫ్ శేఖర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరంలి
- ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలి
- దేవులపల్లి యాదగిరి, టీపీసీసీ కార్యదర్శి

**నంగునూరు, జులై 08 (తెలంగాణ పత్రిక):** ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరమని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల, ఘనపురం, బద్దిపడగ, అంక్షాపూర్ గ్రామాలలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. ఇది పూర్తిగా పేదల ప్రభుత్వమని, నిజమైన పేదలకు ఇండ్లను మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు దేవుడు ఇచ్చిన ఒక వరం



లాంటిదన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లును త్వరగా పూర్తిచేసుకొని పండగ వాతావరణంలో గృహ ప్రవేశం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మప్ప, హౌసింగ్ ఏఈ వివేక్ రుద్ర, పంచాయతీ కార్యదర్శి రమేశ్, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు తప్పెట శంకర్, గాండ్ల రమేశ్, బాగు శ్రీకాంత్, తిప్పని రమేష్, రవీంద్ర చారి, చేర్యాల బాలయ్య, విక్రమ్ రెడ్డి, కరెడ్ల వెంకట్ రెడ్డి, వెంకటేశ్, మల్లేశం గౌడ్, నీల రమేశ్, నూనె నరేశ్, కైతి రమేశ్, బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే పండుగ సీత్లా

- బంచరాయితండ లో అంగరంగ వైభవంగా సీత్లా భవాని వేడుకలు
- లంబాడీల తొలి పండుగ సీత్లా



**డోర్నకల్ జులై 08 (తెలంగాణ పత్రిక) :**మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంచరాయితండ పెద్దమనిషి మాజీ సర్పంచ్ పున్నం నాయక్, ఫుల్యా నాయక్, దేవేందర్ నాయక్, బానోత్ విజయ్ నాయక్, భాస్కర్ నాయక్ మరియు తండా నాయకులు మాట్లాడుతూ..... ప్రతి ఏటా పేద్దపుషాల కార్తీ లో జరుపుకోవాడం ఆనవాయితీ అని అన్నారు. గిరిజనుల సాంప్రదాయం ప్రకారంగా తొలకరి విత్తనాలు వేసి తర్వాత సీత్లా భవాని పండుగ జరుపుకుంటారు.సీత్లా భవాని గిరిజనులు అమితంగా ఆరాధిస్తారు. వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని పూజిస్తారు. సీత్లా భవాని పండుగ భాగంగా గొర్రెలను మేకలను సీత్లా భవానికి సమర్పిస్తారు. ఆ తర్వాత నవధాన్యాలను పశువుల మీద చల్లి దాటిస్తారు. పంటలు పుష్కలంగా పండాలని పశువు సంపద పెరగాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ఆ ఏడుగురు అక్క చెల్లెల్ని పూజిస్తారు. గిరిజన లంబాడీల యొక్క మొదటి సాంప్రదాయ పండుగ సీత్లా ఈ సీత్లా పండుగ రోజు తండా పొలిమేర సరిహద్దులలో సీత్లా భవానీతో పాటు మేరామా, తుల్జా, కేంకాళీ, హింగళ, ద్వాలంగర్, మంత్రాళ్ అనే ఏడు దేవతలు అయిన అమ్మవార్లను ప్రతిష్టించి వారి యొక్క తమ్ముడు అయిన లుంకడియా ను అమ్మవారు ఎదురుగా ప్రతిష్టించి ఆ తరువార బెల్లంతో తయారు చేసిన తీయన్నం లాప్సి తో పాటు ఉడకబెట్టిన నవధాన్యాలను వాటితో పాటు వ్యవసాయ భూములలో వండించిన ఉల్లిగడ్డ పచ్చిమిర్చి ఎందుమిచ్చి తదితర నిత్యావసర వస్తువులను తీసుకువచ్చి గిరిజన లంబాడి సోరరీమణులు తమ సాంప్రదాయమైన దుస్తులు అయిన పులియా గోన్న ధరించి ఇత్తడి పళ్లెంలో సాంప్రదాయ పద్ధతిలో తీసుకొచ్చి అమ్మవార్ల ముందు సమర్పిస్తారు. అక్కడ తండాకు సంబంధించిన పెద్దమనిషి పూజారిగా ఉండి ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ పండుగ తంతు ముగిసేంత వరకు పచ్చి మంచినీళ్లు ముట్టకుండా అమ్మవార్లకు ఉపవాసం ఉంటాడు. తరువాత తండవాసులు తీసుకొచ్చిన కొళ్లను మేకలను పొట్టేళ్లను అమ్మవార్లకు బలిచ్చి వాటి యొక్క రక్తాన్ని పట్టి అమ్మవార్లకు మరియు లుంకడియా కు అభిషేకం చేసి రక్తాన్ని నైవేద్యంలో కలిపి బలిచ్చిన పొట్టేళ్ల యొక్క పేగులను అమ్మవారు మరియు లుంకడియా మధ్య పరిచి తండకు చెందిన పశువులను వాటి పైనుండి దాటించి ఆ సమయంలో కోళ్లను బలిచ్చి పశువులపై పడేస్తారు. వాటి పైనుండి పశువులను దాటించి తిరిగి తండకు తోలుకెళ్తారు. దీనినే దాటుడు పండుగ అని కూడా అంటారు. ఆ తర్వాత బలి ఇచ్చిన మాంసాన్ని వండి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించిన తర్వాత లాప్సి నవధాన్యాలను ఆ నైవేద్యాన్ని దండావాసులు తీసుకువెల్లి తమ పంట పొలాల్లో చల్లుతారు. ఈ విధంగా తండకు చెందిన పశువు సంపద సంవత్సరం మొత్తం రోగాల బారిన పడకుండా ఉండడంతో పాటు తండలో ఉన్నటువంటి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ సంవత్సరం ప్రారంభంలో వచ్చే మొదటి పండుగ కనుక వేసే పంటలు రోగాల బారిన పడకుండా అధిక దిగుబడి రావాలని అమ్మవార్లను కోరుకుంటారు. దీనిని సీత్లా పండుగ అంటారు. ఈ విధంగా సాంప్రదాయ పద్ధతిలో గిరిజన లంబాడీలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ పండుగను తండాలతో పాటు వివిధ పట్టణాలు నగరాల్లో ఉండే గిరిజన లంబాడీలు కూడా సీత్లా పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, అప్పారావు, సేత్యి, భీక్కు, సూర్య, బాలు, భీముడు, మహిళలు పిల్లలు తొండ గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరులో వైఎస్సార్ జయంతి వేడుకలు

- ప్రజా నేతకు ఘన నివాళులు





**నంగునూరు, జులై 08 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన ప్రజల గుండెల్లో సజీవంగా బతికే ఉన్నారని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ఆయన పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు మరువలేనివని కొనియాడారు. వైయస్సార్ చూపిన మార్గమే తమకు స్ఫూర్తి మార్గమని తెలిపారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల అభ్యున్నతికి తోడ్పడ్డాయని చెప్పారు. సుదీర్ఘమైన దూర దృష్టితో వైయస్సార్ సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. పేదరికం వలన మధ్యలో చదువు ఆగకూడదని ఫీజు రియంబర్స్మెంట్ పథకం తీసుకొచ్చారని తెలిపారు. పేదవారికి కార్పోరేట్ వైద్య సేవలు పొందాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించారని, నేడు ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగినా నిమిషాల వ్యవధిలో అంబులెన్స్ వస్తుందంటే అది వైయస్సార్ కృషి చలవ వల్లనే అని అన్నారు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, అమలు చేసిన నాయకుడు వైయస్సార్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, కనకయ్య గౌడ్, బి.శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బడే అశోక్, బడుగు సదానందం, తోట హరీశ్, బడే అభినవ్, రాజు, గౌరబోయిన శ్రీధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని సంఘటన పట్ల విద్యార్థులకు కనీస అవగాహన అవసరమం కలెక్టర్ రాజర్షి షా




**బోథ్, జులై 8,తెలంగాణ పత్రిక :**బోథ్ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అమ్మ ఆరోగ్య పాఠశాల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థులు చదువుల పట్ల, సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో ఉండాలని, మన చుట్టూ జరుగుతున్న సంఘటన పట్ల కనీస అవగాహన అవసరమని కలెక్టర్ అన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక సంసిద్ధత, మానక ద్రవ్యాల విసర్జన, పౌష్టికాహారం తీసుకొనడం,సమయపాలన, పాటించడం వంటివి విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని, మనం ఆచరిస్తూ పక్క వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థి దశలో సుదీర్ఘ లక్ష్యాలను ఎన్నుకొని వాటికోసం ముందుకు సాగాలని, కళాశాలలో మరిన్ని అధునాతన సౌకర్యాలు కల్పించడానికి 70 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్న కలెక్టర్ తెలిపారు. అనంతరం కళాశాల పరిస్థితులు, లైబ్రరీ, వైద్య సౌకర్యాలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులు కళాశాల గేటు దగ్గర నుండి సాదర స్వాగతం పలికి, విద్యార్థులు తయారుచేసిన పుష్ప గుచ్ఛాలను అందించి కలెక్టర్, అధికారులను స్వాగతించారు, అక్కడే ఉన్న భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ సంగీత, డి ఈ ఓ, ఎంఈఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బంజారా ప్రకృతిని పూజించి ఆరాధించే సంప్రదాయ పండుగ సీత్లా





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 8 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని పలు గిరిజన (లంబాడి తండా) గ్రామాలలో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు నిర్వహించారు గిరిజనుల సాంప్రదాయం ప్రకారంగా తొలకరి విత్తనాలు వేసి తర్వాత సీత్లా భవాని పండుగ జరుపుకుంటారు.సీత్లా భవాని గిరిజనులు అమితంగా ఆరాధిస్తారు. వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని పూజిస్తారు. సీత్లా భవాని పండుగ భాగంగా గొర్రెలను మేకలను సీత్లా భవానికి సమర్పిస్తారు. ఆ తర్వాత నవధాన్యాలను పశువుల మీద చల్లి దాటిస్తారు. పంటలు పుష్కలంగా పండాలని పశువు సంపద పెరగాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ఆ ఏడుగురు అక్క చెల్లెల్ని పూజిస్తారు. గిరిజన లంబాడీల యొక్క మొదటి సాంప్రదాయ పండుగ సీత్లా ఈ సీత్లా పండుగ రోజు తండా పొలిమేర సరిహద్దులలో సీత్లా భవానీతో పాటు మేరామా, తుల్జా, కేంకాళీ, హింగళ, ద్వాలంగర్, మంత్రాళ్ అనే ఏడు దేవతలు అయిన అమ్మవార్లను ప్రతిష్టించి వారి యొక్క తమ్ముడు అయిన లుంకడియా ను అమ్మవారు ఎదురుగా ప్రతిష్టించి ఆ తరువార బెల్లంతో తయారు చేసిన తీయన్నం లాప్సి తో పాటు ఉడకబెట్టిన నవధాన్యాలను వాటితో పాటు వ్యవసాయ భూములలో వండించిన ఉల్లిగడ్డ పచ్చిమిర్చి ఎందుమిచ్చి తదితర నిత్యావసర వస్తువులను తీసుకువచ్చి గిరిజన లంబాడి సోరరీమణులు తమ సాంప్రదాయమైన దుస్తులు అయిన పులియా గోన్న ధరించి ఇత్తడి పళ్లెంలో సాంప్రదాయ పద్ధతిలో తీసుకొచ్చి అమ్మవార్ల ముందు సమర్పిస్తారు. అక్కడ తండాకు సంబంధించిన పెద్దమనిషి పూజారిగా ఉండి ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ పండుగ తంతు ముగిసేంత వరకు పచ్చి మంచినీళ్లు ముట్టకుండా అమ్మవార్లకు ఉపవాసం ఉంటాడు. తరువాత తండవాసులు తీసుకొచ్చిన కొళ్లను మేకలను పొట్టేళ్లను అమ్మవార్లకు బలిచ్చి వాటి యొక్క రక్తాన్ని పట్టి అమ్మవార్లకు మరియు లుంకడియా కు అభిషేకం చేసి రక్తాన్ని నైవేద్యంలో కలిపి బలిచ్చిన పొట్టేళ్ల యొక్క పేగులను అమ్మవారు మరియు లుంకడియా మధ్య పరిచి తండకు చెందిన పశువులను వాటి పైనుండి దాటించి ఆ సమయంలో కోళ్లను బలిచ్చి పశువులపై పడేస్తారు. వాటి పైనుండి పశువులను దాటించి తిరిగి తండకు తోలుకెళ్తారు. దీనినే దాటుడు పండుగ అని కూడా అంటారు. ఆ తర్వాత బలి ఇచ్చిన మాంసాన్ని వండి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించిన తర్వాత లాప్సి నవధాన్యాలను ఆ నైవేద్యాన్ని దండావాసులు తీసుకువెల్లి తమ పంట పొలాల్లో చల్లుతారు. ఈ విధంగా తండకు చెందిన పశువు సంపద సంవత్సరం మొత్తం రోగాల బారిన పడకుండా ఉండడంతో పాటు తండలో ఉన్నటువంటి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ సంవత్సరం ప్రారంభంలో వచ్చే మొదటి పండుగ కనుక వేసే పంటలు రోగాల బారిన పడకుండా అధిక దిగుబడి రావాలని అమ్మవార్లను కోరుకుంటారు. దీనిని సీత్లా పండుగ అంటారు. ఈ విధంగా సాంప్రదాయ పద్ధతిలో గిరిజన లంబాడీలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ పండుగను తండాలతో పాటు వివిధ పట్టణాలు నగరాల్లో ఉండే గిరిజన లంబాడీలు కూడా సీత్లా పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు

# బిజెపి ,కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- సత్యసాయి ట్రస్ట్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసినా
- బిజెపి,కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్



**కొత్తగూడెం ఆర్ సి జులై 8 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతు, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఏబీవీపీ కార్యకర్త నుండి జిల్లా అధ్యక్షుడి వరకు అనేక పదవులను అలంకరించి ప్రస్తుత జిల్లా అధ్యక్షుడిగా నిరంతరం పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లే సైనికుడిగా పనిచేస్తున్న బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల లో విజయదుందుభి మోగిస్తామని,

ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో వృద్ధులకి పండ్లు బిస్కెట్లు చాక్లెట్లు పంచడం జరిగినది ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు శివకృష్ణ,పట్టణ జనరల్ సెక్రెటరీ మాధాకృష్ణారెడ్డి, జల్లారపు శ్రీనివాస్,శంకర్,కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు బానోత్ రాం బాబు నాయక్,మునిగ వెంకన్న, అగుల్ల విరేశలింగం,మరియు పార్టీ నాయకులు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధిపై కమిటీ సమావేశం




**హుజురాబాద్ జూలై 08 (తెలంగాణ పత్రిక) :**ఇల్లంతకుంట సీతారామ చంద్రస్వామి దేవస్థానము నందు మంగళ వారం రోజున ఆలయ కమిటి చైర్మెన్ ఇంగిలే రామారావు అధ్యక్షతన సదరు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. సుధాకర్ ఆధ్వర్యంలో సాధారణ సమావేశము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానమునందు చేయవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగినది. కాగా, కమిటి చైర్మెన్ ఇంగిలే రామారావు ఆలయములో భక్తుల సౌకర్యార్థం మినరల్ వాటర్ సప్లై, టూరిజం గదులు మరమత్తు, రూర్బన్ పథకం ద్వారా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గదుల ప్రారంభం మరియు ఆలయము లోపల అసంపూర్తిగా ఉన్న సైడ్ డ్రైన్ నిర్మాణం మరియు కొత్తపల్లి క్రాస్ రోడ్ దగ్గర ఆర్చి గేటు నిర్మాణము గురించి సంభందిత దేవాదాయ శాఖ అధికారులకు తగు లేఖలు పంపవలసినదిగా పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు రవికిరణ్, పరమేశ్వర్, శ్రీనివాస్, కిషన్ రెడ్డి, రాజేందర్, చిరంజీవి, మల్లేష్, రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, మధూకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నాగరాజు మరియు దేవస్థాన అర్చకులు-సిబ్బంది శ్రీ శేషం వంశీధరాచార్యులు, శ్రీ మడికొండ నవీన్ శర్మ, మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రావు, ప్రవీణ్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జగదీష్ బాబుకు ఘన సన్మానం మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీను



**తెలంగాణ పత్రిక జులై 8 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**ఖమ్మం: ఖమ్మం లైన్స్ క్లబ్ చైర్మన్ గా నియమితులైన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే జగదీష్ బాబును ఆయన మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఉషోదయ హాస్పిటల్లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను, తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పెరుగు వెంకటరమణ యాదవ్, నాయకులు గాదర బాబు, జమ్మి వీరబాబు, గుడిపూడి కృష్ణ, దారా సంజీవ రావు, చెరుకుపల్లి రాజు, నరేంద్ర, దరిపల్లి వీరబాబు ఆయనను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జగదీష్ బాబు సారధ్యంలో లైన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. సేవా భావం కలిగిన జగదీష్ బాబు ఈ భాధ్యతలు చేపట్టడం వల్ల ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు.

## భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు

- ఎస్ ఐ ప్రవీణ్ కుమార్



**మునగాల - ప్రతినిధి, జూలై 8, (తెలంగాణ పత్రిక) :**శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మునగాల మండలం మాధవరం గ్రామంలో నిన్న రాత్రి పీర్ల పండుగ సందర్భంగా రెండు ముస్లిం వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రెండు వర్గాలకు చెందిన పదకొండు మందిని మంగళవారం మునగాల తహసిల్దార్ కృష్ణ రెడ్డి సమక్షంలో రెండు లక్షలకు ఒక సంవత్సర కాలం పాటు బైండోవర్ చేయడం జరిగింది. ఇలా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బంజారా లు ప్రకృతిని ఆరాధించే సాంప్రదాయ పండుగ సీత్ల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు



**మల్లాపూర్ జూలై 8 (తెలంగాణ పత్రిక) :** మల్లాపూర్ మండలం కేంద్రంతో పాటు వేంపల్లి గ్రామంలో శీతల భవాని మాత ఉత్సవాల్లో మల్లాపూర్ మండలం బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ లంబాడీలు, బంజరాలు ప్రకృతిని ఆరాధించే పండుగ అని పిల్లలు, పశు వులు, చల్లగా ఉండాలని పంటలు సమృద్ధిగా రావాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు.తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు గుగ్లావత్ రాజేందర్,ఆకుల సతీష్ మిట్టపల్లి దివాకర్ రెడ్డి , గోపినేని రాజేందర్, నరేష్,సతీష్, భుఖ్య శేఖర్ ఇస్లావత్ జీవన్ ఇస్లావత్ తిరుపతి గుగ్లావత్ రాజు మురళి తేజు నందు. మల్లాపూర్ పట్టణ అధ్యక్షులు ముష్కరి రాజ్ కుమార్ బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు మేడిపల్లి మండల కేంద్రంలో



**మేడిపల్లి తెలంగాణపత్రిక జూలై 8 :**ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి మరియు మర్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ఆద్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో గౌరవనీయులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు చేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ వైఎస్ అర్ ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు 108, 104 పావలా వడ్డీ ఫీజ్ రియంబర్స్మెంట్ 1 రూపాయికి కిలో బియ్యం రైతులకు ఉచితంగా కరెంట్ ఔటర్ రింగ్ రోడ్ ఇందిరమ్మ ఇల్లు సబ్ స్టేషన్ .ఆరోగ్య శ్రీ మధ్యన భోజనం .పెన్షన్లు అమలు చేసి, పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలిచిన మన అందరి అభిమాన నాయకుడు వైఎస్ఆర్ అని తెలియజేశారు.ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్ధ నికర్సాన నేతల్లో అగ్ర గన్యులని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్ మాజీ ఎంపీపీ మాకిలి ఇజ్రాయిల్ ఎస్సి సెల్ అధ్యక్షులు మేదరి లాజర్ సీనియర్ నా

## వైయస్సార్ కి ఘన నివాళి



**బోథ్, జులై 8,తెలంగాణ పత్రిక :**బోథ్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకం, 8 విడతల భూ పంపిణీ చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని బలపరిచిన నాయకుడని నేటి రాజకీయాలకు ఆయన మార్గ నిర్దేశకుడు అని అతను సూచించిన బాటలోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, సీనియర్ నాయకులు భోజన్న, రాజశేఖర్ , మొహమ్మద్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు పలువురు అభిమానులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# ఆయుష్మాన్ ఆరోగ్య భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**వెల్గటూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూలై 8 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభం పల్లి మరియు కిషన్రావుపేట్ గ్రామాలలో నేషనల్ హెల్త్ మిషన్, ఎన్ హెచ్ ఎం ఒక భవనంకు నిధులు 20 లక్షల నిధులతో నూతన నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం భవనంలను పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.మంగళవారం రోజున జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి కిషన్రావుపేట్ నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ 20 లక్షల నిధులతో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం భవన నిర్మాణ పనులను పరిశీలించి చిన్న చిన్న పెండింగ్ పనులు ఉన్నట్లయితే వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్లంబింగ్,వాటర్ ట్యాబ్,డోర్స్,వాష్ రూమ్ పెండింగ్ ఉన్నట్లయితే పూర్తి చేసుకోవాలని వారం రోజుల లోపు ఇనాగరేషన్ ఓపెనింగ్ చేసిన కొరకు పూర్తి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ఈ పి ఆర్ ఓ లక్ష్మణరావు డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ పిడి హౌసింగ్ ప్రసాద్ తహసిల్దార్ శేఖర్ ఎంపీడీవో శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శెట్టి అన్నపూర్ణమ్మ మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం



**తెలంగాణ పత్రిక జూలై 8 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఖమ్మం : చింతకాని మండలం, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శెట్టి మోహన్ రావు సతీమణి శెట్టి అన్నపూర్ణ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. ఇట్టి విషయం తెలిసిన బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నపూర్ణమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. అన్నపూర్ణమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని నామ పేర్కొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కోదాడ : జూలై 08 ( తెలంగాణ పత్రిక) :** కోదాడ టౌన్ లోని అవుట్డోర్ సబ్ స్టేషన్ లోని కోదాడ టౌన్ 4 ఫీడర్ మీద అత్యవసరముగా మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉండును కాబట్టి ఈ ఫీడర్ పరిధిలోని శ్రీరంగాపురానికి విద్యుత్ అంతరాయం ఉంటుంది కావున వినియోగదారులు సహకరించగలరని కోదాడ టౌన్ ఆపరేషన్ బానోతు నరసింహ నాయక్ ఏఈ ప్రకటనలో తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతా బుగ్గారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సతీష్




**జూలై 08 ( తెలంగాణ పత్రిక) మేడిపల్లి :** శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం పాటుపడుతానని, అలాగే అసాంఘిక కార్యకలాపాలను అందరి సహకారంతో అరికడుతానని బుగ్గారం నూతన ఎస్సై గొంగటి సతీష్ అన్నారు.జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సైగా ట్రైని పూర్తి చేసుకున్న గొంగటి సతీష్ బదిలీ కాగా మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన మాడ శ్రీధర్ రెడ్డి మేడిపల్లి కి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దన్నారు.మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపవద్దని చెబుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పేరెంట్స్ కు సూచించారు.డ్రగ్స్, గంజాయి, జూదం వంటి వాటిపట్ల కఠినంగా వ్యవహారిస్తానని,ఈవ్ టీజింగ్ చేసే వారిపై చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరిగిన పోలీసుల దృష్టికి తీసుకురావాలనీ ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్యాస్ ఏజెన్సీ వారి నిర్వాహం




**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జూలై 08 :** గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు ప్రతి ఒక గ్యాస్ బండకి 1000 రూపాయలుగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు తెలిపారు. ప్రస్తుత గ్యాస్ బండ ఖరీదు 892 రూపాయలుగా ఉంది.వీరు వెయ్యి రూపాయలు వసూలు చేయడంపై ప్రజలు వాపోతున్నారు. తక్షణమే గ్యాస్ ఏజెన్సీ వారిపై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన




**తల్లాడ (తెలంగాణ పత్రిక) జూలై 8 :** తల్లాడ మండల పరిధిలో అన్నారు గూడెం గ్రామంలో వ్యవసాయ సంచాలకులు, సత్తుపల్లి వి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించినారు దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని మరియు నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తక్కువగాను మరియు పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించడం జరిగింది. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని అలాగే అన్ని రకాల సూక్ష్మ పోషకాలు మొక్కకి అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు అన్ని రకాల పంటలకు నానో యూరియా స్ప్రే చేసుకోవచ్చని తెలియజేశారు పంట విత్తిన నెలరోజుల తరువాత నుండి పంట కాలంలో 20,40 రోజుల తరువాత నానో యూరియా స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ ఏఈ వో హసీనా ఇఫ్కో డీలర్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు వై.ఎస్

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జూలై 8 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, గా అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు,వైయస్ రాజశేఖర్ రెడ్డి, అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. దివంగత ముఖ్యమంత్రి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన దివంగత ముఖ్యమంత్రి,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి, సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ భద్రాచలం రోడ్డు లోని బస్టాండుకు ఎదురున గల,వైయస్ విగ్రహానికి,కొత్వాలతో, పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వైయస్ జన్మదిన కేకును నాయకులు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ, వైయస్ ముఖ్యమంత్రిగా,అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, పేద ప్రజల వైద్యానికి రెండు లక్షల ఆరోగ్యశ్రీ పథకం, 104,108 సేవలు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రియంబర్స్మెంట్, వంటి పథకాలు చేపట్టి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని,కొత్వాల, అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా,వైయస్, అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజాసేవ చేయాలని,కొత్వాల, అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఐ మెంబర్ బాదర్ల జోషి కుమార్, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ రావు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, బాబు నాయక్, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, మస్నా శ్రీనివాస్, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసు మల్ల సుందర్రావు, దారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, ధర్మసోత్ ఉపేందర్, ఓలపల్లి రాంబాబు, నరేందర్ రెడ్డి, గంధం నరసింహారావు, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, వాసు మల్ల సోమయ్య, వాసుమల్ల రవి, చెరుకుమిల్లి సూర్య కిరణ్, ఘడదేశి ప్రభాకర్, బండి నాగరాజు, బానోతు బాలాజీ, జనార్దన్ రెడ్డి, సదాశివ, భోగిని సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ బేతంపూడి గ్రామపంచాయతీ ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు అవినీతి పై చర్య తీసుకోవాలి

- సుజాతనగర్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసిన
- కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్,బత్తుల వీరయ్య



**కొత్తగూడెం ఆర్ సి జూలై 8 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుజాతనగర్ మండల కేంద్రంలోని బేతంపూడి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ లబ్ధిదారులు వారికి సంఘీభావం ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య. మాట్లాడుతూ స్టేషన్ బేతంపుల్లో నిజమైన లబ్ధిదారులు కాకుండా కొంతమంది స్వార్థపరులు అర్హులు కాకపోయినా వారి కుటుంబ సభ్యులకు వారికి డబ్బులు ఇచ్చినటువంటి వారికి అర్హులు కానీ ఎప్పటికీ వ్యవసాయ భూమి ఉండి రైతు బంధు వస్తున్నప్పటికీ ట్రాక్టర్లు ఇల్లు ఉన్న వారికే ఇవ్వటం జరిగింది,తక్షణమే కలెక్టర్. స్పందించి సుజాతనగర్ మండలంలో అవినీతి పాల్పడ్డ వారిపై చర్య తీసుకోవాలని, డిమాండ్ చేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు లబ్ధిదారులు రైతు సమన్వయ మండల అధ్యక్షులు పెద్దమల నరేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ బానోతు లక్ష్మణ్, బూరుగుస్వారయ్య,గరిక వెంకటనారాయణ,మామిడాల సాంబశివరావు, దొడ్డి రమేష్,లౌడియా ప్రసాద్,గాజుల కృష్ణ,చల్లి రవి,బాలాజీ నాయక్, మాసిన శ్రీకాంత్, శేషాద్రి కిషోర్, ఓర్సు ఉపేందర్,చల్ల నాగేశ్వరరావు, జక్కుల పాల్గొన, ఉప్పునపల్లి ప్రసాద్, చిట్లూరి సుధీర్ కుమార్,కత్తి బాలకృష్ణ,ఇర్ఫాన్, మాన్సింగ్,ఉన్న వెంకన్న,స్టేషన్ బేతంపూడి లబ్ధిదారులు, బోడ సంతోష్,సహిద్, కమల్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి సహకారంతో జులై 11 న టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

- బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్



**వీణవంక ప్రతినిధి,జులై 8( తెలంగాణ పత్రిక) :** వీణవంక జెడ్పీఎస్ఎస్ స్కూల్లోనూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి ఈ నెల 11వ తేదీన కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బర్త్ డే సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు సైకిల్ పంపిణీ ని జరగనుందని, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి ప్రతి ప్రభుత్వ స్కూల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు పార్లమెంట్ పరిధిలో సైకిల్ పంపిణీ కార్యక్రమానికి 9 న శ్రీకారం చుట్టుతున్నార ని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, సంవత్సరానికి ఒకసారి ఇలాగే నాలుగు సంవత్సరాలు సైకిల్ పంపిణీ జరుగుతుందన్నా రు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులను చదివే విధంగా చూడాలని పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఆశయం దానికి అనుగుణంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కావున ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చాలని ఆయన సూచించారు ఇది ప్రతి స్కూల్లో ఆయన మాటగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజలకు చెప్పాలని తెలియజేసినారు మండలంలోని అన్ని స్కూళు పోతిరెడ్డిపల్లి, ఘన్ముక్ల, గంగారం ఎలుబాక, మామిడాలపల్లి,చల్లూరు వీణవంక స్కూళ్లలో పువ్వు తోటి విద్యార్థులకు సైకిల్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి చెర్నమాధవుని నర్సింహారాజు, మాజీ సర్పంచ్ గొట్టుముక్కల సంపత్ రావు, మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి గొడుగు వినోద్,దాసరి భాస్కర్, దాసరపు అశోక్, ఉడుత కుమార్, గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా సౌర గిరిజల వికాసం కొరకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):** జిల్లాలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం అమలు కొరకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ – ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా ఆదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ డివిజనల్ అటవీ శాఖ అధికారి సుశాంత్ బోబడే లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల కొరకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పోడు పట్టాలు కలిగిన అర్హత గల రైతులకు ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం క్రింద మొదటి విడతలో అర్హులైన పోడు పట్టా భూములలో సాగునీరు అందించడం కొరకు బోర్లను, వ్యవసాయ బావులను మంజూరు చేసి సౌర విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. రెండున్నర ఎకరాలు కలిగిన అర్హులైన రైతులకు బోరు సౌకర్యం, రెండున్నర ఎకరాల లోపు ఉన్న రైతులు ఉంటే ఇద్దరు రైతులకు కలిపి బోర్లు, బావిని నిర్మించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 5 విడతలుగా కార్యక్రమం ఉంటుందని, అటవీ శాఖ నుండి ఎలాంటి అడ్డంకులు ఉండవని, ఈ పథకం అమలు కొరకు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు అందించాలని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులు అధిక ఆదాయం వచ్చే పంటలు సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని తెలిపారు. అనంతరం మండలాలను చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా ఉద్యానవన అధికారి నదీమ్, మిషన్ భగీరథ ఈ. ఈ. సిద్ధిక్, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేష రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**బోథ్, జులై 8,తెలంగాణ పత్రిక :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి లో పలు రికార్డులు పరిశీలించి సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్మాణం లో ఉన్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి సదరు గుత్తేదరుతో మాట్లాడి తొందరగా పనులు పూర్తి చేయాలనీ అదేషించారు.అనంతరం ఆసుపత్రి లోని రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్ ఆదేశించారు. అనంతరం ల్యాబ్ ను సందర్శించి సీజనల్ వ్యాధులు వర్ష కాలం వస్తాయని ల్యాబ్ సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని, సమయ పాలన పాటించాలని మూడు షిఫ్ట్ లుగా విధులు నిర్వహించాలని ఆదేషించారు, బయోమెట్రిక్ విధానం అమర్చాలని సూచించారు,అంతే కాకుండా ఇంకా నూతన ల్యాబ్,బ్లడ్ బ్యాంకు సౌకార్యం కోసం, ఇతర సౌకర్యాలు కల్పన కోసం7కోట్ల నిధులు కేటాయించామని వాటికి త్వరలోనే టెండర్ లు పిలుస్తామని అన్నారు.ముఖ్యంగా గిరిజనులు ఉండే ప్రాంతం కావున వైద్యులు అప్రమత్తం గా ఉండాలని, వార్డు బయట సీసీ కెమెరాలు అమర్చాలని స్థానిక ఏస్ఐ కి సూచించారు.ఈ కార్యక్రమం లో బోథ్ మార్కెట్ కమిటీ చేర్మెన్ బొడ్డు గంగారెడ్డి,ఆత్మ కమిటీ చేర్మెన్ గొర్ల రాజు యాదవ్,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తదితరులు పాల్గొన్నారు

# కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్ సింగ్ ను కలిసిన భువనగిరి ఎం.పి

- సోమేశ్వరాలయాన్ని ప్రసాద్ 2.0 పతకంలో చేర్చాలి : ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 08 (తెలంగాణ పత్రిక) :** యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాక గ్రామంలో సోమేశ్వరాలయాన్ని ప్రసాద్ 2.0 పథకంలో చేర్చాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం నాడు ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేందర్ సింగ్ షెకావత్ కలిసి అభ్యర్థించినట్లు తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖలకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను పేర్కొంటూ చాళుక్యుల కాలం నాటి ప్రాచిన కాలం నాటి అమూల్యమైన శిల్పకళ సంపద దేవాలయంలో ఉందన్నారు.కాకతీయుల కాలంలో ఈ ఆలయ విస్తరణ జరిగి నేడు లక్షలాది మందిని ఆకర్షిస్తుందన్నారు.శివరాత్రి సందర్భంగా దేశం నలుమూలల నుండి భక్తులు వస్తున్నారని ఆలయం పక్కనే 2000 సంవత్సరాల నాటి జైన్ మందిర్ అన్ని మతాల యాత్ర క్షేత్రంగా ఉందన్నారు.జాతీయ రహదారి 163 కు సమీపంలో ఈ ఆలయాలను 2.0 ప్రసాద్ పథకంలో చేరిస్తే మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు.పర్యాటకుల వసతులు శిల్పకళా పరిరక్షణ సౌందర్య కరణ డిజిటల్ మ్యూజియం లాంటి అభివృద్ధి కి నిధులు లభించనున్నట్లు తెలిపారు.భువనగిరి ఖీలా యాదగిరిగుట్ట దేవస్థానం సోమేశ్వరాలయం జైన్ టెంపుల్ ఆలయాల అభివృద్ధి వల్ల భువనగిరి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సకాలంలో విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వాలి
- ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని
- విద్యార్థిని విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, మాణిక్యాల వినయ్ డిమాండ్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 8 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. కొత్తగూడెం ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ. భద్రాద్రి జిల్లాలో. ప్రభుత్వ పాఠశాలల్లో. అన్ని వసతులు కల్పించాలని. సకాలంలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని. మరుగుదొడ్లు. ఏర్పాటు చేయాలని. స్థానిక ఎమ్మార్వో ను కలిసి. వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్. జిల్లా సహాయ కార్యదర్శి,మాణిక్యాల వినయ్, మరియు ఏఐఎస్ఎఫ్. జిల్లా ఉపాధ్యక్షుడు కె. సంజయ్, తదితరులు, పాల్గొన్నారు

## భారీ వర్షాల దృశ్య ప్రజల సౌకర్యం కంట్రోల్ రూమ్ ఏర్పాటు
## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రీ



**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):** ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న వర్ష పరిస్థితుల దృష్ట్యా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వరద పరిస్థితులను ప్రజలకు ముందస్తుగా తెలియజేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ దిశగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలతో సిద్ధంగా ఉన్నామని, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.8500844365 నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, సహాయం, ఇతర సౌకర్యాల కోసం ప్రజలు సంప్రదించవచ్చని, 24 గంటలు అందుబాటులో ఉంటామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**నార్సింగి జూలై 08 తెలంగాణ పత్రిక :** మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శంకాపూర్ తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన నేనవత్ ప్రవీణ్ హఠార్మరణం చెందగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహేందర్ సింగ్ అంత్యక్రియల సహాయార్థం బాధిత కుటుంబానికి 11000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మృతినికి భార్య ఒక కూతురు ఉందని మహేందర్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తండా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ లైజనింగ్ అధికారి డాక్టర్ మార్త రమేష్ కి భానోదయ కళా నాట్యమండలి ఆహ్వానం



**వరంగల్ జిల్లా జులై 08 తెలంగాణ పత్రిక :** నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ మార్త రమేష్ ను భానోదయ నాట్య మండలి కళాకారులు వారి ఆఫీస్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అమీర్ పేట హైద్రాబాద్ నందు జరిగే సురభి నాటక ప్రదర్శనకు విచ్చేసి ఆర్థికంగా ఆదుకోవాలని వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగబాబు, జాయింట్ సెక్రటరీ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం చంద్రశేఖర్



**కామారెడ్డి, జూలై 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం చంద్రశేఖర్ ను నియమించడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ నియామక పత్రాన్ని ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త లు హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న వైశ్యులను ఏకం చేయడం కోసం ఐవిఎఫ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, కామారెడ్డి జిల్లాలో ఐవిఎఫ్ ను బలోపేతం చేసి,పేద ఆర్యవైశ్యులకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ చంద్రశేఖర్,కోశాధికారి కొడిపాక నారాయణ,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కట్ట రవికుమార్,మేడ్చల్ అధ్యక్షులు సంబు పాండయ్య లు పాల్గొనడం జరిగింది.

## కోటగిరిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు




**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 8 :** కోటగిరి మండల కేంద్రంలో ఏపీఎం బసవంతరావు ఆధ్వర్యంలో మండల సమైక్య భవనంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత ఏడాది సాధించిన ప్రగతి ఈయేటా సాధించవలసిన ప్రగతి పై పలు అంశాలను చర్చించారు. రేపటి నుండి గ్రామసంఘాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో జూలై 12 నుండి 18 తేది వరకు సమావేశం ఏర్పాటు చేయుటకు జిల్లా స్థాయి అధికారుల అదేశానుసరం మంగళవారం మండల సమాక్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఏపిఎం బస్వంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు సుజాత మండల సమైక్య పాలకవర్గ సభ్యులు భాగ్యశ్రీ శ్రీగంగా పద్మ విఓఏలు ఏపీఎం బస్వంత్ రావు సీసీలు ఎంఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మ శ్రీ,మందకృష్ణ మాదిగ పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన

- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,దాసరి శ్రీనివాస్ మాదిగ



**కొత్తగూడెం ఆర్ సి జూన్ 8 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం టౌన్ లోబస్టాండ్ సెంటర్(ఎమ్మార్పీఎస్)31 ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 పుట్టినరోజు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ ఏడుకొండలు మాదిగ కేక్ కట్ చేయడం జరిగింది మరియు. పేదవాళ్లకు భోజనం పంచడం జరిగింది..ద ాసరి . దాసరి శ్రీనివాస్ మాదిగ,జెండా



ఆవిష్కరిం చడం జరిగింది . ఇందులో పాల్గొన్నవారు. దాసరి సారథి మాదిగ, (ఎమ్మెస్ ఎఫ్)విద్యార్థి సంఘం జిల్లా ఇన్చార్జ్ దసరా రమేష్ మాదిగ 29 సన్యాసి బస్తీ అధ్యక్షుడు,అరవ వినయ్,ఠాగూర్ గాని మాదిగ, పెద్దపూడి అవినాష్ మాదిగ, సన్యాసి వార్డు ఉపాధ్యక్షుడుజె శ్రీనివాస్ మాదిగ,రవి శత్రు రమేష్,కిరణ్ నరేష్ రాజు కుమార్, ఎలక రాజన్న, తదితరులు పాల్గొన్నారు..

## క్లిష్టమైన సర్జరీ చేయడంలో పెద్దపల్లి ప్రభుత్వహాస్పటల్ ముందంజ

- ఒకప్పుడు వద్దు బిడ్డో సర్కారు దావఖానా
- నేను పోతా బిడ్డో మన సర్కారు దవాఖాన
- సర్కారు దావఖానలే పేదలకు నాణ్యమైన వైద్యం
- ఎలాంటి అత్యవసర సేవలకైన ప్రజల కోసమే ప్రభుత్వ హాస్పత్రి
- విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ
- ల్యాపారాటమీ సర్జరీ నిర్వహణ





**పెద్దపల్లి,ప్రతినిధి జూలై 08 ( తెలంగాణ పత్రిక ) :** ఒకప్పుడు వద్దు బిడ్డో సర్కారు దావఖానా నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు' అనేది ఒకప్పటి మాట..కానీ సర్కారి దావఖానలే పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తాయని ప్రజల్లో నమ్మకం కలిగించి, ఖచ్చితంగా సర్కారు దవాఖానకే పోయి వైద్యం చేయించుకుంట' అనే పరిస్థితి రావాలని ప్రజల దృష్టిని సర్కారు దావఖానాల వైపు మల్లించడంలో పెద్దపల్లి ప్రభుత్వ హాస్పటల్ సూపర్డెంట్ కె శ్రీధర్ ముందు వరుసలో ఉన్నారు.స్థానిక వివరాలకు వేలితే పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించిన వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పెద్దపల్లి పట్టణానికి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉండడము వల్ల కరీంనగర్ లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిటై ఇ.ఆర్.సి.పి, స్టేటింగ్ చేయించుకుంది. ఈమె తీవ్రమైన గ్లాడ్ బ్లాడర్ ఇన్ఫెక్షన్ పాక్రియస్ ఇన్ఫెక్షన్ లతో బాధ పడుతూ. మూడు రోజుల క్రితం డా. కె. శ్రీధర్ ని సంప్రదించగా, వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకున్నారు. నేడు సదరు మహిళకు జిల్లా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో లాప్ సర్జన్ డా. శ్రీకాంత్, జనరల్ సర్జరీ డా . సాయి ప్రసాద్, మత్తు వైద్యులు డా. కృష్ణవేణి, డా. స్వాతి విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించారు. అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన 35 సంవత్సరాల ఒక మహిళ ఉదయం ఓ పి లో తీవ్రమైన కడుపు నొప్పితో రాగా వెంటనే స్కానింగ్ చేస్తే గర్భ సంచి పక్కకు వున్నా అండాశయము మెలిక పడి గ్యాగ్రినుగా మారడం జరిగింది. ఇదే మహిళకు కడుపులో ఒక్క లీటర్ వరకు రక్త స్రావము జరిగినది. వెంటనే స్పందిచిన వైద్యులు డా. స్రవంతి, గైనకలజిస్ట్, డా. సౌరయ్య, మత్తు వైద్యులు మరియు డా. కె. శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్ సర్జరీ నిర్వహించి చెడిపోయిన భాగాన్ని తొలగించడము జరిగింది. ఎమర్జెన్సీ లో స్పందించి ఈ సర్జరీ చేయడం వల్ల ఆ మహిళకు ప్రాణాపాయ ముప్పు తప్పిందన్నారు .జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలు ఉపయోగించు కోగలరని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## ప్రతి ఇంట మొక్కలు పెంచడం మానవ మనుగడకు శ్రీరామరక్ష



- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల

**కొత్తగూడెం ఆర్ సి జూలై 8 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ:- ప్రతి ఇంటిలో మొక్కలు పెంచడం మానవ మనుగడకు శ్రీరామరక్ష అని పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధి,కి న్నెరసాని,ల ోనిఆశ్రమ పాఠశాలలో,కొత్వాల, తో పాటు ,జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మొక్కలు నాటి, వనమహోత్సవాన్ని, ప్రారంభించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్, పండ్ల తోటల పెంపకానికి, ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న,సన్న కారు రైతులకు ఉచితంగా మొక్కలు వేయించడం, ఎరువులు, మెయింటెనెన్స్ ఖర్చులు, కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉన్నాయన్నారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని,కొత్వాల, సూచించారు. జడ్పి సీఈవో నాగలక్ష్మి, మాట్లాడుతూ పాల్వంచ మండలం లో వనమహోత్సవం ద్వారా 2025 సంవత్సరం 1,37,400 మొక్కలు, నాటాలనే లక్ష్యంతో ఉన్నామని ఈ నెలలోనే ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి,
ఎం.పీ.ఓ చెన్నకేశవులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, చింతా నాగరాజు, ఏపీవో పోరండ్ల రంగ, కార్యదర్శి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సుజాత, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## త్వర త్వరగా ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేయాలి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**(తెలంగాణ పత్రిక రేగోడు జూలై 8) :** త్వర త్వరగా ఇందిరమ్మ ఇళ్ళను పూర్తిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు . మంగళవారం రేగోడు మండలంలోని లింగంపల్లి, సిందోలు, తాటిపల్లి గ్రామల లో కలెక్టర్ రాహుల్ రాజ్ ఇందిరమ్మ ఇల్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వర త్వరగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్ధిదారులు తొందరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## శెట్టి అన్నపూర్ణ కు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ నివాళిలు





**తెలంగాణ పత్రిక జులై 8 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** చింతకాని మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన నాయకులు శెట్టి మోహన్ రావు సతీమణి శెట్టి అన్నపూర్ణ అనారోగ్యాతో చికిత్స పొందుతూ సోమవారం హైదరా బాద్ లో కన్నుమూశారు. ఆమె భౌతిక కాయాన్ని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తాతా మధుసూదన్ జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు సందర్శించి నివాళ్లు అర్పించారు. అన్నపూర్ణఅమ్మ కు కన్నీటి నివార్లు అర్పించిన వారిలో లీగల్ సెల్ నాయకులు మాజీ యూత్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి శేషగిరి, మండల అధ్యక్షుడు నాయకులు పెంట్యాల పుల్లయ్య నాయకులు కురుగుంట్ల రవీంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, గ్రామ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ పిన్నెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో ఆరేళ్ల బాలిక కిడ్నాప్



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 08 తెలంగాణ పత్రిక :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆరేళ్ల చిన్నారి కిడ్నాపైన సంఘటన చోటుచేసుకుంది శంషాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం కంచమోని లక్ష్మమ్మ అనే మహిళ తన ఇద్దరు పిల్లలను తీసుకొని శంషాబాద్ కల్లు కాంపౌండ్లో కళ్ళు తాగుతుండగా అదే కల్లు కాంపౌండ్ లోకి వచ్చిన ఒక గుర్తుతెలియని తన కూతురు కీర్తనను ఎత్తుకెళ్లిందంటూ లక్ష్మమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా శంషాబాద్ ఆర్.జి.ఏ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితురాలు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఉర్సు ఉత్సవాలకు రామంచ దర్గా ముస్తాబు

- 10,11న జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలి..
- దర్గా నిర్వాహకుడు మహమ్మద్ కరీంఖాన్ వెల్లడి..





**చిగురుమామిడి,జూలై8 (తెలంగాణ పత్రిక):** మండలంలోని రామంచ గ్రామంలో ఈనెల 10న గురువారం,11న శుక్రవారం రెండు రోజులపాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు రామంచ దర్గాను ముస్తాబు చేసి,అన్ని ఏర్పాట్లు చేస్తూనట్లు దర్గా నిర్వహుకుడు మహామ్మద్ కరీంఖాన్ తెలి పారు. జిల్లాలోనే రెండో అతి పెద్దదిగా పోరోందిన ఈ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాను విద్యుత్ బల్బులతో అందంగా ముస్తాబు చేస్తూనట్లు చెప్పారు. దర్గాలో ఈనెల 10న రాత్రి నుండి 11న తెల్లవారుజాము వరకు ప్రత్యేక పార్థనలు కోనాసాగుతా యని చెప్పారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కోన్నారు. సందల్ ఊరేగింపులో పాల్గోని దర్గాలో మొక్కులు తీర్చుకోవాలని కోరారు. ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని,భక్తులకు అన్నదానం సైతం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహుకుడు కరీంఖాన్ వివరించారు.

## ఆపదలో ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**ఎల్లారెడ్డి, జులై8(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండలం వజ్జెపల్లి తండాకు చెందిన బానోత్ భీమ అనారోగ్యంతో బాధప డుతున్నరని బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసు కున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేం దర్ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి బాధితునికి బెడ్ ఇప్పించడం జరిగింది. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి బాధితుడు భీమ పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అక్కడి వైద్యుల్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచిం చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి నేనున్నాననే భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకుడు శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.

## నూతన తహసిల్దార్ మాలతికి కాంగ్రెస్ నాయకుల సన్మానం



**చిన్న శంకరంపేట. జులై 8 (తెలంగాణ పత్రిక ) :** చిన్న శంకరంపేట తాసిల్దారుగా మాలతి నూతనంగా పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గడిల సుధాకర్, ఖాజాపూర్ బిక్షపతి శ్రీనివాస్ రెడ్డి మల్లేశం తదితరులు తాసిల్దార్ మాలతికి శాలువాతో ఘనంగా సన్మానించారు

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నినాదం


# జర్నలిస్టులకు ఆధార్ ప్రత్యేక కౌంటర్ టీయూడబ్ల్యూజే ఐజేయు విజ్ఞప్తి

## హామీ ఇచ్చిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం ఆర్ సి జులై 8 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం. కలెక్టరేట్ :- ఆధార్ కార్డులో సవరణల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్యాంప్ లో జర్నలిస్టుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని మంగళవారం నాడు డియుడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆధార్ ఈడీఎం సైదేశ్ కు ఆదేశాలు ఇచ్చారు అదనపు కలెక్టర్. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ఈ మెగా క్యాంపు అనంతరం త్వరలోనే ప్రత్యేకంగా ఏర్పాటుచేసి తేదీలు తెలియజేస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సామాన్య ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఈ మెగా ఆధార్ సవరణల కేంద్రంలో ఇబ్బంది పడకుండా జర్నలిస్టులందరి కోసం ఏర్పాటు చేసే తేదీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతిష్టాత్మక దేశంలోనే తొలిసారిగా ఏర్పాటుచేసిన ఆధార్ సవరణల మెగా క్యాంప్ జూలై 9 10 వ తేదీలలో జిల్లాలోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్ కుమార్ తో పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ పాల్గొన్నారు.

# చదువులకు ప్రోత్సహిస్తున్న దాతలకు ధన్యవాదములు




**కల్లూరు, జులై 08 (తెలంగాణ పత్రిక) :** కల్లూరు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కూతుంబాక శ్రీనివాస రావు, అధ్యాపకులు స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రవేశపెట్టిన ఒక పలక... ఒక బలపం.. ఒక పుస్తకం.. లో బాగంగా ప్రభుత్వ కళాశాల వారు నోటుబుక్స్ 101, పలకలు 60, బలపాల బాక్స్ లు 10, పెన్సిల్స్ 100 మంగళవారం స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుకి అందించటం జరిగింది. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిరుపేద విద్యార్థుల నుండి ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్, ధాతలు ఒక కనిపించని దైవం లాగా ఆర్థికంగా చదువులకు ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు.మా కళాశాలలో ప్రవేశ పెట్టిన అన్నపూర్ణ మధ్యాహ్న భోజన కార్యక్రమం సద్వినియోగం చేసుకొని 100% రిజల్ట్స్ తో పాటు స్టేట్ ర్యాంక్ కూడా సాధించటం జరిగింది అని తెలియచేయుటకు సంతోసిస్తున్నాము అన్నారు. అలాంటి స్ఫూర్తి ఫౌండేషన్ కు మా వంతు సహాయంగా ఒక పలక, ఒక బలపం, ఒక పుస్తకం ఒక స్ఫూర్తి దయాక కార్యక్రమానికి అందరు సహకరించాలని ఈ నోటుబుక్స్ మా వంతుగా అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కువ్వారపు శ్రీనివాసరావు, ఎస్కె. షకీలా భాను, కోట కిరణ్ కుమార్, కెరమాదేవి, మేక రాజేష్ , ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ పాల్గొన్నారు. ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన ప్రభుత్వ కళాశాల అధ్యాపకులకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలియచేసారు.

# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం

■ రాయపోల్ ఎస్ఐ కుంచం మానస



**దుబ్బాక, జూలై08 (తెలంగాణ పత్రిక):** విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సమాజంలో గొప్ప స్థాయిలో నిలిచిన మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని చదువుకోవాలని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆడుతున్న క్రీడలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని శారీరక దృఢత్వం, మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు.పాఠశాలలో విద్యార్థులు ఆడుతున్న వాలీబాల్, ఖో- ఖో, కబడ్డీ క్రీడలను పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులే క్రీడలలో కూడా చురుకుగా ఉంటారన్నారు. రాయపోల్ విద్యార్థులు క్రీడా పోటీలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. ఉద్యోగాలలో రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ కూడా ఉంటుందని తెలిపారు. అలాగే విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు బానిసకావద్దని, సైబర్ క్రైమ్, నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, పిఈడి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**సత్తుపల్లి, జులై 08 (తెలంగాణ పత్రిక) :** తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సత్తుపల్లి మండల మహిళా సమఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిధిగా




పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ భూ ప్రపంచంలో మహిళలను మించిన శక్తి లేదని, భూదేవికి మించిన సహనం ఏ శక్తికి లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డీ లేని డ్వాక్రా రుణాలు అందించారన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. డ్వాక్రా రుణాలను తీసుకున్న వారికి నచ్చిన విధంగా, మార్కెట్ అనుసారం ఒక యూనిట్ ఏర్పాటు చేసుకొని ఎవరి కాళ్ళ మీద వారు కష్టపడి నిజాయితీగా వ్యాపారం చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సంతోషంగా ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. గ్రామాల్లో గ్రామ దీపికల కష్టం ఎంతో ఉంటుందని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సత్తుపల్లి నియోజకవర్గంలో మహిళలకు అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున, స్థానిక ఎమ్మెల్యేగా అందుబాటులో వుంటూ పూర్తి సహాయసహకారాలు అందిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో, ఎంఈవో, సిడిపిఓ, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, ఆర్ఐ , ఏపిఎమ్ సిసి, గ్రామదీపికలు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపల్ పరిధిలో పథకాల అమలు తీరుపై కలెక్టర్ సమీక్ష

■ ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ







**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 8:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో లక్ష్యాల సాధన కోసం నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన బోధన్ మున్సిపాలిటీని సందర్శించారు. పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్ ల జారీ తదితర అంశాలపై బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా కార్యక్రమాల అమలు తీరును, సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. పేదలకు సొంత ఇంటిని సమకూర్చాలని ప్రభుత్వం ఉదాత్తమైన ఆశయంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో అలసత్వానికి తావులేకుండా లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా ఇళ్ళను నిర్మించుకునేలా చూడాలన్నారు. నిర్మాణ పనులు చేపట్టే విషయంలో లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, లబ్ధిదారులకు అవసరమైన తోడ్పాటును అందించాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని వారికి మెప్మా ద్వారా రుణాలు ఇప్పించాలని, వాటిని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం వినియోగించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి ఇళ్ళ నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. చిత్తశుద్ధితో కృషిచేస్తూ, లబ్ధిదారులకు ప్రోత్సాహం అందిస్తే తప్పనిసరిగా వారు ఇల్లు నిర్మాణం కోసం ముందుకు వస్తారని సూచించారు. తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి దశల వారీగా రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, అంతేకాకుండా ఉచితంగా ఇసుక సరఫరా, డ్వాక్రా, మెప్మా ద్వారా రుణ సదుపాయం కల్పిస్తుండడం వంటి అంశాలను వివరిస్తూ లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ సంకల్పం నెరవేరేందుకు దోహదపడాలని కలెక్టర్ సూచించారు. ఆయా వార్డులలో నెలకొని ఉన్న పరిస్థితులపై వార్డు ఆఫీసర్లకు పూర్తి అవగాహన ఉండాలని, అప్పుడు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయగలుగుతారని అన్నారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి మించి మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను, ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా టైఫాయిడ్, మలేరియా, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన ప్రొసీడింగ్ లు అందించాలని, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.సమీక్ష అనంతరం కలెక్టర్ బోధన్ పట్టణంలోని పాండుఫారం తర్వాను సందర్శించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ళను నిర్మించుకోవాలని, అవసరమైన తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# స్థల సేకరణలో జాప్యాన్ని నివారించాలి

■ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 8:** ప్రజోపయోగ పనుల కోసం అవసరమైన స్థల సేకరణలో జాప్యానికి తావులేకుండా ఆయా శాఖల అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం స్థల సేకరణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గత వారం నిర్వహించిన సమీక్ష సందర్భంగా తీసుకున్న నిర్ణయాల అమలు, సాధించిన ప్రగతిని సమీక్షించారు. రోడ్ల నిర్మాణాలు, విస్తరణతో పాటు నూతన విద్యా సంస్థలు, వసతి గృహాలు, వైద్యశాలలు, మహిళా శక్తి భవనాలు వంటి వాటికి సొంత భవనాల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను సకాలంలో అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని, ఇతర శాఖలతో సంప్రదింపులు జరుపుతూ త్వరితగతిన స్థల సేకరణ ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. ఎంపిక చేసే స్థలాలు ఆయా అవసరాలకు అనువైనవిగా, ప్రజలకు ఉపయుక్తంగా నిలిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. స్థల సేకరణలో పరిహారం ఖరారైన వాటికి సంబంధించి చెల్లింపులు కూడా వెంటనే జరిగేలా చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మెప్మా పీ.డీ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండిలి

■ సమ్మెతో మోడీకి కనువిప్పు కలిగించాలి



**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక సవర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గం సన్నద్ధం కావాలని జాబ్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వతంత్రానికి ముందు నుండి ఇప్పటివరకు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి దేశంలో 50 కోట్ల మంది పైగా ఉన్నటువంటి కార్మిక రంగ రంగం యొక్క మెడపై కత్తి పెట్టి ఈ దేశంలో కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టే కొట్టేందుకు ఈ సార్వత్రిక సమ్మె జరుగుతుందని దేశంలో 50 కోట్ల మంది కార్మికులు జులై 9 వ తేదీ జరిగే సమ్మెలో పాల్గొంటున్నారని ఈ సమ్మె ద్వారా నరేంద్ర మోడీకి కనువిప్పు కలిగించాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు అదేవిధంగా దేశ పరిరక్షణ కోసం కార్మిక వర్గ రక్షణ కోసం కార్మిక హక్కుల పరిరక్షణ కోసం జరిగే ఈ సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని దేశానికి ఒక సందేశాన్ని కార్మిక వర్గానికి ఒక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఇప్పటికైనా మోడీ కళ్ళు తెరిచి కార్మిక చట్టాల ఉల్లంఘనను ఆపాలని వారు నల్ల చట్టాల రద్దుకై అవసరమైతే నిర్వాదిక సమ్మకైనా సిద్ధంగా ఉండాలని వారు తెలిపారు సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యాదర్శి స్ తిరుపతి ఏఐటీయూసీ జాట్ కన్వీనర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ ఖైరగుడా ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముష్క సమ్మయ్య అన్నారు. ముఖ్య అతిథులు జాక్ నాయకులు ఏఐటీయూసీ బెల్లంపల్లి గోలేటి బ్రాంచ్ అధ్యక్షులు బయ్య మొగిలి, ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ పేరం శ్రీనివాస్, టీబీజీకేఎస్ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్ , ఐ ఎన్ టి యు సి సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంగం ప్రకాష్ , టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి మారని వెంకన్న , గోలేటి బ్రాంచ్ ఏఐటీయూసీ ఏరియా అధికార ప్రతినిధి సభ్యులు జూపాక రాజేష్, కే కిరణ్ బాబు, మీస చంద్రశేఖర్, పిట్ కార్యదర్శి భాస్కర్ చారి, మాధవకృష్ణ, వామన్ కుమార్, టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి బొంగు వెంకటేష్, ఓరం కిరణ్ ఖైరగూడ నాయకులతో పాటు ముఖ్య అతిథి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముష్క సమ్మయ్య , ఈ కార్యక్రమంలో ఏఐటి యూసీ నాయకులు సత్తయ్య,మాల ఓదెలు,పుట్టా అంజయ్య, రాయని రాజయ్య, ఆవుల మల్లేష్, అల్లాడి కోటి, సత్యనారాయణ, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు

# నవోదయ విద్యాలయాల్లో దరఖాస్తులకు ఆహ్వానం

■ జిల్లా కలెక్టర్ కె.హైమావతి




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 08 (తెలంగాణ పత్రిక ):** నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హైమవతి గారు తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు.చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు.జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానిలస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు %https://navodaya.gov.in% వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు. అర్హతలువరంగల్ జిల్లాలోని మామునూరులో గల జవహర్ నవోదయ విద్యాలయం కు సంబంధించిన నోటిఫికేషన్ మాత్రమే ఇదివిద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చేర్యాల, దుల్మిట్ట, కొమురవెల్లి, మద్దూరు మండలాలకు చెందిన విద్యార్థులు వరంగల్ జిల్లా క్రిందికి అప్లయ్ చేయవలెను. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ఉమ్మడి వరంగల్ జిల్లాలో చదువుతూ ఉండాలి.2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు.

ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు.పరీక్షా నిర్వహణ తేదీ: డిసెంబర్ 13, 2025

విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాల యాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.సమాచారం కొరకు 911078 213,799 3263431హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ బి.పూర్ణిమ, నవోదయ కళాశాలమాథ్స్ ఉపాధ్యాయులు సురేష్ కుమార్, లైబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం




**ఊరుకొండ జులై 8 (తెలంగాణ పత్రిక) జిల్లా :**కలెక్టర్ మరియు డి.ఆర్.డి.ఓ ఆదేశాల మేరకు ఉరుకొండ మండలంలోని అన్ని గ్రామాల మహిళా సంఘ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి, విఓఏ లతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం తేదీ 8-7-2025 నాడు ఉర్కొండ గ్రామ రైతు వేదిక యందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గత ఆర్థిక సంవత్సరం నుండి నేటి వరకు మహిళా సాధికారత లో భాగంగా వివిధ మహిళా సంఘాలు చేపట్టిన సక్సెస్ స్టోరీలను ఈ సందర్భంలో గుర్తు చేసుకోవడం శ్రీనిధి లోన్లు, బ్యాంకు లోన్లు అత్యధికంగా రికవరీ చేపట్టిన వారి వివరాలను ఈ సంబరాల్లో భాగంగా అభినందించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ముచ్చర్లపల్లి గ్రామ సంఘం, రాచర్ల పల్లి రికవరీ, మాదారం వారు బ్యాంకు నుండి కోటి 20 లక్షల బ్యాంకు లింకేజీ, ఊరుకొండ పేట 80 లక్షల శ్రీనిధి లింకేజీ అలాగే స్కూల్ యూనిఫామ్ నిర్ణయిత సమయంలో ఇచ్చినందుకు, బొమ్మరాశిపల్లి వరి కొనుగోలు కేంద్రాలు, జకినాలపల్లి ఆహార శుద్ధి యూనిట్ నిర్వహించి ముందంజలో నిలిచిన అందరికీ శాలువాలతో సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య ఎంపీడీవో ఊరుకొండ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలు సాధించిన, సాధించబోయే విజయాల గురించి పొదుపు గురించి సహకారం గురించి అభివృద్ధి పథంలో పయనించాలంటే తీసుకోవాల్సిన చర్యల గురించి గ్రామ సంఘ అధ్యక్షులకు సూచన చేయడం జరిగింది. ఇలాంటి సమావేశాలు అన్ని గ్రామాలలో రేపే నిర్వహించుటకు అందరు అధ్యక్ష కార్యదర్శులకు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్యతో పాటు సంతోష్ ఏపిఎం శ్యామలమ్మ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, లక్ష్మీదేవి కార్యదర్శి లావణ్య కోశాధికారి ఎంపీఓ లక్ష్మణ్ , నరసింహ ఏపీఓ, సిసిలు ప్రభాకర్, సునీల్ పాల్గొనడం జరిగింది.

# పాఠశాలలకు కావలసిన మొక్కలన్నింటిని అధికారులు సరఫరా చేయండి

■ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**బోథ్, జులై 8,తెలంగాణ పత్రిక :**బోథ్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఉద్యమంలో చేపట్టాలని కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతు పాఠశాలకు కళాశాలకు కావలసిన మొక్కలన్నింటిని సరఫరా చేయవలసిందిగా సంబంధ అధికారులకు ఆదేశించి, కళాశాల ఆవరణలో పెంచుతున్న కిచెన్ గార్డెన్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, కిచెన్ గార్డెన్ పెంపకం వల్ల విద్యార్థులకు వ్యవసాయ సామర్థ్యాలు మెరుగుపడతాయని భవిష్యత్తులో ఇవి ఉపయోగపడతాయని తెలిపారు.

కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసిన ప్రిన్సిపల్, కళాశాల సిబ్బందిని అభినందించారు. బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఫారెస్ట్, రెవెన్యూ, పంచాయితీ, డి ఆర్ డి ఏ, ఐకెపి అధికారులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారుఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,మండల తహసిల్దార్ సుభాష్ చందర్, మండల అభివృద్ధి అధికారి రమేష్, వ్యవసాయ విస్తారణ అధికారి రవితేజ, ఎఫ్ ఆర్ వో ప్రణయ్, ఐకెపి ఎపిఎం మాధవ్, డిఆర్డిఏ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆటలతో ఆహ్లాదం ఆరోగ్యం

■ డాక్టర్ కాప మురళీకృష్ణ





**తెలంగాణ పత్రిక, జులై 8 ఖమ్మం స్టాపర్/ వైరా :**చిన్ననాటి నుండే విద్యార్థిని విద్యార్థులు ఆటలాడటం ద్వారా ఎంతో ఆరోగ్యంగాను, ఉల్లాసంగా, ఉత్సాహంగా మానసిక ఆనందం పొందటంతో చదువులోనూ రాణిస్తారని జీవితంలో స్థిరపడతారని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి దేశానికి మంచి పేరు తెస్తారని లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. స్థానిక గుట్ట బడి పాఠశాల యందు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లా గవర్నర్ అయిన మదన్మోహన్ రేపాల పుట్టినరోజును పురస్కరించుకొని వారి దాతృత్వంతో ప్రభుత్వ పాఠశాలకు పదివేల రూపాయలు విలువచేసే స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వటం చాలా అభినందనీయమని, ప్రభుత్వాలు కూడా ఆటలకు ఎంతో విలువనిస్తున్నాయని వాటిని విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తారని వాటిని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఉత్తేజాన్ని శారీరక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు అనంతరం పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు జిల్లా అసోసియేట్ ఎడిటర్ పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ టు ఏపూరి రాజారావు గాట్ మెంబర్ కొల్లా రాంబాబు, సహాయ కోశాధికారి కట్ల సురేష్, గజ్జల కృష్ణమూర్తి పూర్ణకంటి దాసు, లక్ష్మీనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామడుగు శ్రీనివాసచారి ఉపాధ్యాయిని గంగవరం గృహలక్ష్మి కల్వలక్ష్మి సల్మా, ఆఫీస్ సిబ్బంది యాస కృష్ణకుమారి ,సైదా ,వైష్ణవి తదితరులు పాల్గొని మదన్మోహన్ రేపాల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

- గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నాం.
- గత పాలకులు ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు.
- దళిత కాలనీలను చీకటిమయం చేసిన దౌర్భాగ్యపు పాలన బి.ఆర్.ఎస్ దే.
- 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లులు మాఫీ ఘనత తమదే..
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఫ్రీ ఇసుక అందిస్తున్నాం..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు











**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 8 ( తెలంగాణ పత్రిక ) :** సుల్తానాబాద్ మండలంలోని కందునూరిపల్లి, నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లి, చిన్న కాల్వ ల గ్రామాల్లో మంగళవారం రోజునస్థానిక ఎమ్మెల్యే సిసి రోడ్లు, డ్రైనేజీలు, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, బోర్ వెల్ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు అనంతరం పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.తదుపరి సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అందులో భాగంగా నేడు కందునూరి పల్లి గ్రామంలో 56 లక్షల రూపాయల సిసి రోడ్లు డ్రైనేజీలు నారాయణపూర్ గ్రామంలో 37 లక్షల 50 వేల సిసి రోడ్ డ్రైనేజీలు 25 ఇందిరమ్మ గృహాల మంజూరు కొదురుపాక గ్రామంలో 55 లక్షల రూపాయలతో హెల్త్ సెంటర్ దేవునిపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాల్ బోర్ వెల్ నిర్మాణాలు చేపట్టామని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్ ను అందించిన ఘనత తమదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నిరు పేదలందరికీ సన్న బియ్యం అందించి మూడు పూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు గత పాలకులు దళిత కాలనీలను చీకటిమయం చేసి వారు, కారు చీకట్లో మగ్గేలా పాలనను కొనసాగించారని ముక్కు పిండి కరెంట్ బిల్లులు బస్సులు చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఫ్రీ బస్సు ను మహిళలకు అందిస్తున్నామని రైతు భరోసాను ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని నియోజకవర్గంలో గతంలో ఇసుకను అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామన్నారు. సంవత్సర నర కాలం పూర్తయిందని ఇంకా మూడున్నర సంవత్సరాల కాలం మిగిలి ఉందని ఇచ్చిన హామీలను అన్నింటిని దశలవారీగా అమలు పరస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్యదర్శన్, పంచాయతీ రాజ్ ఏ ఈ సచిన్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్,పన్నాల రాములు,కళ్లేపెల్లి జానీ,దానాయక్ దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల తిరుపతి, అన్నమనేని మాధవ రావు, మండల రమేష్, అన్నమనేని కొండల్ రావు, సాగర్ రావు, వేగోళం అబ్బాయి గౌడ్, ఆకుల రాములు, ఆమిరిశెట్టి రాజలింగం,భూషణవేణి అభినయ్ గౌడ్, జుపెల్లి తిరుమల్ రావు, ఎనగంద్దుల నారాయణ, భూషణవేణి రాజ గౌడ్, శ్రీనివాస్, పోలవేణి కుమార్, అట్లా కుమార్ మరియు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

■ వీణవంక ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వర చారి



**వీణవంక ప్రతినిధి,జులై 8( తెలంగాణ పత్రిక):** వీణవంక సబ్ష్టేషన్ పరిధిలోని జులై 9 తేదీ, బుధవారం 11కేవీ రెడ్డిపల్లి ఫీడర్, 11 నర్సింగాపూర్ ఫీడర్ లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా, చెట్టు కొమ్మలు తొలగించడం కారణంగా ఉదయం 09:00 గంటల నుండి 10:30 వరకు వీణవంక ఎస్సీ కాలనీ నర్సింగాపూర్, రెడ్డిపల్లిగ్రామలలో బావులకు కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు,రైతులు సహకరించగలరని,ట్రాన్సకో ఏ ఈ సురేశ్వర చారి ఓ ప్రకటనలో కోరారు.

# ఇందిరమ్మ ఇళ్లను కాల పరిమితి లోపలే నిర్మించుకోవాలి




**చిన్న శంకరం పేట. జులై 8. (తెలంగాణ పత్రిక ) :**ప్రభుత్వం పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసిందని ఎంపీడీవో దామోదర్ అన్నారు. మంగళవారం మండలంలోని గవ్వలపల్లి గ్రామంలో ఇంది రమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చెదరపు మీటర్ల లోనే నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. బిస్మెట్ వరకు కట్టుకున్న వారందరికీ లక్ష రూపాయల చొప్పున మొదటి విడత డబ్బులు వారి ఖాతాలో వేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో ఎవరైనా ప్రణాళిక బద్ధంగా కట్ట లేకపోతే వారికి బిల్లులు రావని సూచించారు.

# దేశి దారు అమ్మిన వ్యక్తికి 50వేల జరిమానా



**బోథ్, జులై 8,తెలంగాణ పత్రిక :**సొనల మండలంలోని గుట్టపక్క తండ గ్రామానికి చెందిన మట్ట చందర్ సింగ్ తండ్రి దర్యావ్ సింగ్ అనే వ్యక్తి మహారాష్ట్ర చెందిన దేశీధారు కేసు లో పలుమార్లు పట్టుబడితే ఎమ్మార్వో సొనల దగ్గర బైండోవర్ చేయించడం జరిగిందని. మళ్ళీ దేశిదారు అమ్ముతూ పట్టుపడ్డాడు బైండోవర్ ఉల్లంగించినందున 50 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై తెలిపారు. మంగళవారం మట్ట చందర్ సింగ్ 50 వేల రూపాయలు చాలన్ కట్టించినట్టు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ అన్నారు. ఎవరైనా దేశీదారు కానీ, గుడుంబా కానీ అమ్మిన , కలిగి ఉన్న, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటమని పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు.

# ఆనందంగా గోరింటాకు పండుగా



**మంచిర్యాల/జూలై 8 (తెలంగాణ పత్రిక):**ఆషాడ మాసంలో పురాతన కాలం నుండి సహజంగా మహిళలు గోరింటాకు పండగను ఒక వేడుకగా జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ రాష్ట్రంలో ఆనవాయితీగా వస్తుంది. కనీసం ఆషాడ మాసంలో ఒక్కసారైనా గోరింటాకు పెట్టుకోవాలని ప్రతి మహిళ ఆలోచిస్తుంది.అషాడ మాసంలో గోరింటాకు పండగను తెలంగాణలో మహిళలందరూ ఆనందంగా జరుపుకోవడం జరుగుతుంది.అందులో భాగంగా నస్పూర్ లోని షిర్కే సింగరేణి కాలనీలో ఆషాడ మాసం గోరింటాకు వేడుకను ఘనంగా కాలనీ మహిళలు జరుపుకున్నారు.ఈ వేడుకలో మహిళలు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఇది ఆనవాయితీగా వస్తున్న మహిళలకు ఉన్న పండగలలో ఇది ఒక గొప్ప పండుగలా మహిళలు వర్ణించడం జరిగింది. గోరింటాకు వేడుకని జరుపుకోవడం మాకు ఎంతో ఇష్టమని దేవతల తరం నుండి ఈ సంస్కృతి కొనసాగుతుందని మన సంస్కృతి సాంప్రదాయాలను నిత్యం అనునిత్యం పాటిస్తూ ఈ పండగను గొప్ప వేడుకగా ప్రతి సంవత్సరం జరుపుకుంటామని అన్నారు.ఈ వేడుకలో రాగశ్రీ, భవాని,శ్రుతి, స్వరూప, వర్షిని, సుమ,రజిత,భాగ్య, వర్షిని,మధులత,రాణి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడి లో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలు




**తెలంగాణ పత్రిక, జులై 8 ఖమ్మం స్టాపర్/ వైరా :**వైరా మండలం గొల్లపూడి గ్రామంలో మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ పార్టీ, ప్రధాన కార్యదర్శి ఈలప్రోలు వెంకటప్పయ్య. ఆధ్వర్యంలో చాలా గ్రాండ్ గా జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ సైదా , ఇంద్రమ్మ కమిటీ సభ్యులు గోరంట్ల నాగులు,బూత్ కమిటీ సభ్యులు బొడ్డు సైదా హరిదాస్ కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జానీ.బొడ్డు ఉపేంద్ర రావు పసుపులేటి కృష్ణ ,బండ నాగరాజు గ్రామ ప్రజలు మేడూరి రామ్మోహన్ రావు ,మిడిదింటి చక్రవర్తి గుగ్గిల బిక్షమయ్య ,షేక్ మొగలగారుయ్య ,పొరల రవి ,అమర్ నేని వెంకటయ్య గతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in


# పారిశుధ్య కార్మికుల జీతభత్యాలు పెరిగే విధంగా తగు ప్రణాళికలు, చర్యలు

- పారిశుధ్య కార్మికులతో కలిసి సహాంపక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు




**సత్తుపల్లి, జులై 08 (తెలంగాణ పత్రిక) :** మాజీ ముఖ్య మంత్రి, దివంగత నేత, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమాని కమల్ పాషా ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి భోజనం చేశారు. పారిశుధ్య కార్మికులతో కాసేపు సరదాగా వారితో గడుపుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులు రోజు చేసే శ్రమ వల్లనే మనం అందరం ఈ మున్సిపల్ పట్టణం లో ఆరోగ్యం గా, పరిశుభ్రం గా ఉండగలుగుతున్నాము అని తెలిపారు. మనం ఎవ్వరం నిద్ర లేవక ముందే పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుండే వారి పనులు మొదలు పెడతారు అని తెలిపారు. వారి జీతబత్యాలు పెరిగే విధంగా తగు ప్రణాళికలు, చర్యలు తీసుకుంటాము అని కార్మికులకు భరోసా అందించారు. సత్తుపల్లి మున్సిపల్ ఉద్యోగుల, కార్మికుల కష్ట, సుఖాల్లో తోడుగా ఉంటాము అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు, కార్మికులకు అండగా తోడుగా ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా, యూత్, మున్సిపల్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- కొత్త సంవత్సరం లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మించాలి
- 76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి చర్యలు





**వేములవాడ, జూలై,08, తెలంగాణ పత్రిక :** వేములవాడ అగ్రహారం వద్ద గల శ్రీ ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అగ్రహారం వద్ద గల శ్రీ ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇల్లు కట్టుకొని ఖాళీ ఫ్లాట్స్ ఉన్నవారికి స్పెషల్ కోటా కింద 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేశామని, వీటిలో వేములవాడ నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇప్పటికే పంపిణీ చేశామని, స్పెషల్ కోట కింద మిడ్ మానేరు నిర్వాసిత గ్రామాల ప్రజలకు నేడు 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, మరో 3 వేల ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ విచారణలో ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలో మిగిలిన వారికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.వేములవాడ అర్బన్ ప్రాంతంలోని ముంపు గ్రామాల రిజర్వాయర్ నిర్వాసితులకు తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితుల శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఆ దిశగా మనమంతా సంయుక్తంగా పని చేయాలని అన్నారు. భారత దేశంలో ఎక్కడ కూడా పేదలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఖర్చు చేయడం లేదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే పెద్ద ఎత్తున పేదలకు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.

76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ప్రస్తుతం జరుగుతుందని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయన హయాంలో ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డుల జారీ చేస్తున్నామని అన్నారు.500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వ్యాపార యూనిట్ల ప్రత్యేకంగా మంజూరు చేసేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్ తెలిపారు. పేదల పట్ల కారుణ్యం తో జిల్లా కలెక్టర్ పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్ ప్రశంసించారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ స్టేట్ రిజర్వు నుంచి మొట్టమొదటి సారిగా 5 వేల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ విప్ మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు ప్రభుత్వ విప్ ప్రత్యేక చొరువతో మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు గజాల లోపు మాత్రమే నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే చెల్లింపు లలో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు.అమ్మ నాన్న చనిపోయిన కేసులలో పిల్లలకు ఆ ఇల్లు వచ్చేలా చూస్తామని అన్నారు. నేడు 847 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని, వీరు కొత్త సంవత్సరం లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఇతర ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, నాయకులు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసుకోవాలి

- బూతు లెవెల్ అధికారులకు ఓటర్ నమోదుపై శిక్షణ
- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్




**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 8:** మిర్యాలగూడ మండల పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, బి.ఎల్. ఓ యాప్ తదితర విషయాలపై బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్- కలెక్టర్ (ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) అమిత్ నారాయణ మాలెంపాటి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము ,ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 2025జూలై 1వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని.అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అందుకే జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి బిఎల్ఓ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, ప్రతి బిఎల్ఓ మీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శర్మ ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, పోలెబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, గోవర్ధన్ రెడ్డి ,సైదిరెడ్డి, ఉస్మాన్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, రామకృష్ణ, రవీందర్ రెడ్డి సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన వెంకట్రాజం

- నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు సిపిఐ లో కొనసాగిన వేముల వెంకట్రాజం మరణం..
- సీపీఐకి,వారి కుటుంబానికి తీరని లోటు..
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి..
- వెంకట్రాజం మృతదేహంపై సిపిఐ జెండా కప్పి నివాళులర్పించిన సిపిఐ నాయకులు..





**చిగురుమామిడి,జూలై 8(తెలంగాణ పత్రిక):** సమ,సమాజ స్థాపన కోసం,తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన వేముల వెంకట్రాజం మరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి, వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళ వారం ఉదయం తుది శ్వాస విడిచిన వేముల వెంకట్రాజం మృతదేహంపై వెంకటస్వామి పూలమాల వేసి నివాళు లర్పించారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,మాజీ జడ్పీటీసీ అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి లతో పాటు జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు వెంకట్రాజం మృతదేహంపై రెడ్ క్లాత్ సిపిఐ జెండా కప్పి నివాళులర్పించారు.సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఇందుర్తి ప్రాంతంలో సిపిఐ బలోపేతం కోసం నాడు గునుకుల జనార్ధన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్యాలు,గునుకుల రాంరెడ్డి లతో కలిసి పనిచేశారని,1980 ప్రాంతంలో సిపిఐ నాయకులపై అనేక దాడులు, హత్యలు జరిగాయని అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పార్టీని నమ్ముకొని కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడు వెంకట్రాజం అని, అప్పటినుండి పార్టీ బలోపేతం కోసం ప్రజాప్రతినిధుల గెలుపు కోసం నిరంతరం కష్టపడుతూ పనిచేశాడని,ఇందుర్తి గ్రామ సర్పంచ్ గా,ఎంపీటీసీగా గెలిచి అటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటు గ్రామ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశాడని, చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా కొంతకాలం పనిచేసి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషించారని వెంకటస్వామి పేర్కొన్నారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేశారని, ప్రధానంగా ఇందుర్తి ప్రాంతంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల కోసం చేశాడని,అనేక పోరాటాలలో కీలక భూమిక పోషించిన వ్యక్తి అని,నీతి,నిజాయితీగా ఉండి విలువలతో కూడిన జీవితాన్ని గడిపారని అలాంటి గొప్ప మహెూన్నతమైన వ్యక్తి వెంకట్రాజం మృతి అత్యంత బాధాకరమని ఆయన మరణం బాధాకరమని అన్నారు.అంత్యక్రియల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,గూడెం లక్ష్మీ,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,కాంతాల శ్రీనివాస్ రెడ్డి,బూడిద సదాశివ,కంది రవీందర్ రెడ్డి,రైతు సంఘం మండల అధ్యక్షులు కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి,సీపీఐ శాఖ కార్యదర్శులు ఎం.డి.ఉస్మాన్ పాషా,ఇల్లందుల రాజయ్య, మాజీ సర్పంచ్ బోయినీ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎస్.ఐలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 8:** నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని మొదటి సారి పోలీస్ స్టేషన్ ఎస్.ఐలుగా బాధ్యతలు తీసుకున్న తరువాత నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., ని పువ్వుల మొక్క ఇచ్చి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భాధ్యతాయుతంగా విదులు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రతీ ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని, వారందరికి తగు న్యాయం చేయాలని, ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను నిఖచ్చిగా అమలుచేయాలని, ప్రతీ విషయం తమ పై అధికారులకు తెలియజేయాలని, ప్రతీ గ్రామాలలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రధానంగా సైబర్ నేరాల పై, కొత్త చట్టాలపై ,మొదలగునవి ప్రజలకు అవగాహణ కార్యక్ర మాలను నిర్వహించాలని తెలియజేశారు.పోలీస్ కమిషనర్ ని నూతన ఎస్.ఐలు కలవడం జరిగింది.ఎమ్. కళ్యాణి - దర్పల్లి పి.యస్,జడ్. సుస్మిత - ముగ్పాల్ పి.యస్,ఎమ్. రమా - ఎడపల్లి పి.యస్,కె. శైలెంధర్ - బాల్కొండ పి.యస్,సుహాసిని - మెండోరా పి. యస్,పి. రాజేశ్వర్ - ఎర్గాట్ల పి.యస్,కిరణ్ పాల్ - టౌన్ 3 పి.యస్ ఎస్.ఐ 2 కలవడం జరిగింది.

## శాంతినగర్ లో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తెలంగాణ పత్రిక, జులై 8 ఖమ్మం /స్టాపర్ వైరా:** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ శాంతినగర్ 14 వార్డు నందు జై భీమ్ యూత్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోని ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఎమ్మార్పీఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జ్ కరిశ రమేష్ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాని ఎగరవేశారు. అనంతరం శాంతినగర్ ఎస్సీ కాలనీ జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో, కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జ్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఆరోగ్యశ్రీ ఉచిత విద్య ఎస్సీ వర్గీకరణ పలు సంక్షేమ పథకాల్లో ముఖ్య పాత్ర పోషించి బడుగు బలహీన వర్గాలకు ఆపద్బాంధవుడులా ఆదుకున్న మహానుభావుడని అని అన్నారు ఈ కార్యక్రమంలో వైరా మండలం టిడిపి ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు, మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పమ్మి సతీష్ మాజీ వార్డ్ మెంబర్ మోదుగు లక్ష్మయ్య పమ్మీ దాసు కుక్కల నాగభూషణం, పింగళి చలపతి, కాకాటి నరసింహారావు, చాట్ల దానేలు మోదుగు సురేష్, కర్లకంటి శ్రీను, కాకాటి వినోద్ కుమార్, పమ్మి రాజు, కర్ల కంటి బాబు, దేవరపల్లి కాంతారావు, కరిశ వాసు, పమ్మి ప్రేమ్ కుమార్, మోదుగు చిన్న లక్ష్మయ్య, కర్ల కంటి వెంకయ్య, నల్లగట్ల సాయి, పిడియాల నరేష్, మోదుగు కృష్ణ, శాంతినగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**మామడ మండల్ రిపోర్టర్ జులై 8( తెలంగాణ పత్రిక) :** మామడ మండలం ఆరేపల్లి గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మామడ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, మాజీ నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, నాయకులు బాపు రెడ్డి, రాజారెడ్డి, మండల అధ్యక్షులు రంజిత్, నాయకులు గోవర్ధన్ రెడ్డి, నవీన్, చిన్నారెడ్డి, లింగారెడ్డి, రమణ, మల్లయ్య, గంగాధర్, అశ్విన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజు, మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించినా, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు ఎస్సై ప్రవీణ్ కుమార్



**మునగాల - ప్రతినిధి, జూలై 8, (తెలంగాణ పత్రిక) :** గంజాయిని తాగినా, విక్రయించిన కఠినచర్యలు తప్పవని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గంజాయిని తాగి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడితే నేరాలు చేస్తారని వాటి నియంత్రణకు పోలీసులకు సహకరించాలన్నారు. గంజాయి మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. పాశ్చాత్య దేశాల సంస్కృతి మన దేశంలో విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వారి దురాలవాట్లను మనకు రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మంచిని తీసుకుని చెడును వదిలేయాలని సూచించారు. యువత చదువు, క్రీడలు తప్పా ఇంకో ఆలోచన దరికి చేర నీయొద్దన్నారు. పాశ్చాత్య దేశాల సంస్కృతి మన దేశంలో విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వారి దురాలవాట్లను మనకు రుద్దే ప్రయ త్నం చేస్తున్నారని మంచిని తీసుకుని చెడును వదిలేయాలని సూచించారు. యువత చదువు, క్రీడలు తప్పా ఇంకో ఆలోచన దరికి చేర నీయొద్దన్నారు. యువత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుని కుటుంబాలకు శోకం మిగిల్చవద్దని సూచించారు.

## రోడ్డుపై లారీలు నిలిపితే కఠిన చర్యలు



**మంగపేట జూలై 8 (తెలంగాణ పత్రిక) :** ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ , రోడ్లపై లారీలను పార్క్ చేయడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, ఇకపై అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం టీఎస్ఎండీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో), మల్లూరు ఇసుక క్వారీ కాంట్రాక్టర్‌తో ఏటూరునాగారం ఏఎస్పీ కార్యాలయంలో సమావేశమై, క్వారీకి వచ్చే లారీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ఇసుకను తరలించాలని, పరిమితికి మించి ఆన్లైన్ బుకింగ్స్ చేయొద్దని హెచ్చరించారు.

రోడ్లపై పార్కింగ్ చేస్తే డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఇలాంటివి మళ్లీ చోటు చేసుకోకుండా కఠినంగా వ్యవహరిస్తామని. అధికారులు స్పష్టం చేశారు

# కబ్జాకు గురైన బర్రెంకల కుంట స్వాధీనం

- స్వాధీనం చేసుకున్న శిఖం భూముల్లో సూచిక బోర్డుల ఏర్పాటు
- చెరువులను కుంటలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు
- 5.14 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి స్వాధీనం
- చేసుకున్నాం:తహసీల్దార్ షేక్ కరీం






నార్సింగి జులై 08 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రం నుంచి మిర్జాపల్లి వెళ్లే దారిలో ఈ నెల 4 వ తేదిన బర్రెంకెల కుంట దాదాపుగా కన్నేసి కబ్జా గురైందని తెలంగాణ పత్రిక లో వచ్చిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు.మంగళవారం స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఇరిగేషన్ ఏఈలు సాయి కిరణ్,ప్రదీప్ ల ఆధ్వర్యంలో కబ్జా కు గురైన బర్రెంకల కుంటలో బోర్డును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ షేక్ కరీం మాట్లాడుతూ నార్సింగి లోని సర్వే నెంబర్ 624 లో గల బర్రెంకల కుంట పూర్తి విస్తీర్ణం రికార్డులో 5.14 ఎకరాలు ఉందని తెలిపారు.కుంట ను కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నించిన విషయం పత్రికల ద్వారా తెలిసి సర్వే నిర్వహించగా,సుమారు రెండు ఎకరాల భూమి కబ్జా కు గురి అయినట్లు తేలిందని అన్నారు.మంగళవారం ఇరిగేషన్ అధికారుల తో పాటు కబ్జాకు గురి అయిన కుంట హద్దులను ఏర్పాటు చేసి కబ్జా చేసిన వారికి స్థలాన్ని వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించామని తెలిపారు.కుంట లో బోర్డును ఏర్పాటు చేశామని,ప్రభుత్వ భూములను, కుంటలను, చెరువులను,కబ్జా చేసినా, కబ్జాకు ప్రయత్నించినా,ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారి పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ షేక్ కరీం హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్,సర్వేయర్ శ్రీకాంత్,రెవెన్యూ,ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ ను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ జిల్లా జులై 08 తెలంగాణ పత్రిక :జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల సంక్షేమమే ధ్యేయంగా ఈనెల 1 నుండి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 11వ విడతఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాల కార్మికులు భిక్షాటన వెట్టిచాకిరీల నుంచి చిన్నారులకు విముక్తి కల్పించి వారికి పునరావతం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాలు, హెూటళ్లు, పరిశ్రమల్లో పనిచేస్తున్న బాల కార్మి కులను గుర్తించి వారిని బాలసదనంలో చేర్పించాలన్నారు. 14 సంవత్సరాల్లోపు పిల్లలతో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. మార్కెట్, ఇటుకల తయారీ, స్టోన్ కంపెనీలు, క్రషర్ కంపెనీల్లో పనిచేస్తున్న బాలకార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలని, ఆ దిశగా బాలల రక్షణకమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. బడికి దూరంగా ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు.ఏనుమాముల మార్కెట్ ప్రాంతంలో మార్కెటింగ్, కార్మిక శాఖల అధికారులు సర్వే నిర్వహించి కార్మికుల పిల్లలను గుర్తించి వారి మాతృభాషలో విద్య నేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జులై 1వ తేదీ నుండి నేటి వరకు 30 మంది బాల కార్మికులను రక్షించి వారిని శిక్షించే ఇప్పించడం, పునరావాసం కల్పించడం జరిగిందని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జడ్పీ సీఈఓ రామిరెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు , విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సి డబ్ల్యు సి చైర్ పర్సన్ వసుధ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, చైల్డ్ లైన్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం పరుచుకోవాలి

- మెగా ఆధార్ క్యాంప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 8 (తెలంగాణ పత్రిక) :కొత్తగూడెం : ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ క్యాంపులకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు మరియు ఆధార్ కార్డుల సవరణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కావున ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో సరిపడే డాక్టర్లను నియమించాలి

- ల్యాబ్ టెక్నీషియన్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె ఫహీమ్ దాదా




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 8 (తెలంగాణ పత్రిక) : కొత్తగూడెం: అఖిలభారత యువజన సమైక్య ఆధ్వర్యంలో మంగళవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సందర్శించి అక్కడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నటువంటి నియోజకవర్గాలలో ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి అక్కడ ఉన్నటువంటి పేషెంట్ లను ఇబ్బందులు సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు సమస్యల నిలయంగా మారుతున్న వైద్యశాఖ మంత్రి పర్యవేక్షణ వైఫల్యం చెందిందని, తెలుస్తుందని ఆయన అన్నారు ఆస్పత్రులలో సరిపడ డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బంది లేక, సరైన సదుపాయాలు లేక ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న పేద మధ్యతరగతి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, కొన్ని ఆస్పత్రులలో చిన్న చిన్న ఆరోగ్య సమస్యల మందులు కూడా లేకపోవడం ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు ప్రజలు వస్తే వారి పరిస్థితి ఏంటిదని వారు ప్రశ్నించారు జిల్లా ఆసుపత్రి అయిన మాతా శిశు ఆసుపత్రిలో 20 నుండి 25 మంది డాక్టర్లు అవసరం ఉంటే 5 మంది డాక్టర్లతో జిల్లా ప్రసూతి హాస్పిటల్ ఉండడం సిగ్గుచేటని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఒక్కసారి కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వైద్యం శాఖ మంత్రి సందర్శించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు, తక్షణమే ప్రభుత్వం స్పందించి జిల్లాలో కొరత ఉన్న డాక్టర్లను,నర్సులను,ల్యాబ్, టెక్నీషియన్లను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉద్రితం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూం, జిల్లా ఉపాధ్యక్షులు బరిగెల భూపేష్, మోతే కృష్ణ, జిల్లా నాయకులు మజ్జిగ రణధీర్, జావిద్, కె.రవి, బానోత్ శ్రీను, వెంకట్, వినయ్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు

# బీజేపీకి దశాబ్దాల నుంచి సేవలు అందిస్తున్న గుజ్జుల రామకృష్ణ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు అభ్యంతరకరం



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 8 ( తెలంగాణ పత్రిక ) : పెద్దపల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీ నిబద్ధత కలిగిన కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్న వారిపై తీవ్రంగా అభ్యంతరం వ్యక్తమవుతోంది. గుజ్జుల రామకృష్ణ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేస్తున్న అసత్య ఆరోపణలు తగదు అని ఆయన అనుచరులు మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నలభై సంవత్సరాలుగా బీజేపీ పట్ల నిబద్ధత, పార్టీ బలోపేతానికి శ్రమిస్తున్న నాయకుడు గుజ్జుల రామకృష్ణ రెడ్డి అని, పార్టీ కార్యకర్తలకు మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. ఆయనపై వ్యాఖ్యలు చేసే హక్కు ఎవరికీ లేదని, పార్టీ పట్ల నిబద్ధత లేని కొంతమంది వక్రీకరణ వలె వ్యవహరిస్తున్నారని తెలిపారు.అలాగే దుగ్యాల ప్రదీప్ పార్టీకి చేసిన త్యాగాల గురించి కొంతమంది చెబుతూ తప్పుడు ప్రచారానికి దిగుతున్నట్లు ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన తన గ్రామంలోనే 15 ఓట్లు కూడా సంపాదించలేకపోయారని, అలాంటి వారు బీజేపీని ఎదురుపోతే ప్రజలు అసత్య ప్రచారాన్ని నమ్మబోరని స్పష్టం చేశారు.పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉండే కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేయడం వలన పార్టీకి మచ్చతెలుగిస్తున్నారని, ఇది అసహనానికి కారణమవుతోంది. బీజేపీలో వాస్తవమైన కార్యకర్తలు మౌలిక విలువలకు కట్టుబడి పని చేస్తారని, అప్రకటనలకు లోనయ్యే ఉద్దేశం లేదన్నారు. ఈ కార్యక్రమం లో శనిగరపు రమేష్, పల్లె సదానందం, లంక శంకర్, మల్లారపు అంజయ్య, రాయపాక మనోహర్, పర్స సమ్మయ్య, జంగా చక్రధర్ రెడ్డి, గర్రెపల్లి నారాయణస్వామి, కొమ్ము తిరుపతి, జనార్దన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, మహేందర్, పృథ్వి, చాతరాజు రమేష్, ఎండి రహీం, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పంబల్లా దుర్గ ప్రసాద్



సంగారెడ్డి జూలై 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గారి పుట్టినరోజు సందర్భంగా వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శాలవోతో సత్కరించిజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, పంబల్ల దుర్గాప్రసాద్. ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాధికారిగా పనిచేస్తూ జిల్లా మొత్తానికి మంచి పేరు తెచ్చుకున్నటువంటి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గారిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తరపున పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఆయన జరుపుకోవాలని వారు కోరారు. అంకితభావంతో పనిచేస్తున్న విద్యాధికారికి మరెందరో శుభాకాంక్షలు తెలిపి ఆయనను సత్కరించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారిగా విద్యార్థులకు ఎన్నో సేవోలు చేసినటువంటి డీఈవో గారికి అంకితభావంతో పనిచేసిన ఆయనకు అందరూ రుణపడి ఉంటారని ఆయన తెలిపారు.

## ఎక్కెలా గ్రామం లో ప్రభుత్వ భూమి పరిశీలన

- ఏటూరు నాగారంలో వెజ్ నాన్వెజ్ మార్కెట్
- ఏర్పాటు కు స్థల పరిశీలన
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం(ములుగు)జులై 8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి ఎక్కెల గ్రామంలో ప్రభుత్వ భూమిని పరిశీలి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడ ుతూ గోదావరి నది ప్రవాహ ప్రాంతం భూటారం ముంపు ప్రాంత గ్రామస్తులకు నివాస స్థలం కేటాయిం చుటకు స్థల పరిశీలన చేసి పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత తహసిల్దార్ ను ఆదేశిం చారు.అనంతరం మండల కేంద్రంలో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ సమీపన ఉన్న ఫారెస్ట్ నర్సరీ ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఏటూరు నాగారంలో వెజ్ నాన్వెజ్ మార్కెట్ ఏర్పాటు కొరకు ల్యాండ్ సర్వే చేసి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించా రు.అనంతరం జిల్లా కలెక్టర్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలిసి చిన్నబోయినపల్లి సర్వే నెంబర్.98 అటవీ భూ సాగుదారులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వడానికి వీలు లేనందున అటవి సంరక్షణ సమితి ఏర్పాటు వలన కలుగు లాభాలను 70 మంది రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్, ఎం పి ఓ, ఆర్ ఐ, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం భూములకు చెందిన దాడిని ఖండించిన వేములవాడ ఆలయ సిబ్బంది



వేములవాడ జులై 8 తెలంగాణ దినపత్రిక :భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన పురుషోత్తపట్నం గ్రామంలోని దేవస్థాన భూములను పరిరక్షించేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహ ణాధికారి శ్రీమతి రమాదేవి , అర్చకులు, సిబ్బందిపై జరిగిన దాడి ని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్, వేములవాడ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాములిదేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులపై ఇలా దాడులు జరగడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ఆలయ భూములను పరిరక్షించేందుకు కృషి చేస్తున్న అధికారులకు ఇదొక నిరుత్సాహకర పరిణామంఇటువంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వము తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వేములవాడ దేవస్థానం యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నాము. అలాగే, ఆలయ భూములను పరిరక్షించేందుకు కార్యాచరణలో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాముఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీ కూరగాయల శ్రీనివాస్, ఏఈఓ లు, పర్యవేక్షకులు, అర్చకులు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, వేద పండితులు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

ఇల్లంతకుంట జూలై 8 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్మెంట్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు వైఎస్ఆర్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్లు,పావలావడ్డీ కే రుణాలు, జలయజ్ఞం సహా ఎన్నో పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి,తన పాదయాత్రతో 2004లో ఇండియన్ కాంగ్రెస్ ని అధికారంలోకి తెచ్చి,పథకాలతో 2009లో రెండవసారి సీఎం అయ్యారని కొనియాడారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, రాష్ట్ర కిషన్ సెల్ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్, మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, మాజీ ఎంపిటిసి తీగల పుష్పలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రామస్వామి, మామిడి రాజు ,నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రజినీకాంత్, నవీన్ రెడ్డి,గొడుగు నరసయ్య, యాస తిరుపతి, మామిడి నరేష్ ,ప్రదీప్, బాలరాజు ,ఉస్మాన్, సురేందర్ రెడ్డి మాధవ రెడ్డి,మరియు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారుబి

## పాఠశాల అభివృద్ధికి ఆదర్శంగా దాతృత్వం

- చిన్న చిలకమర్రి ప్రాథమిక పాఠశాలకు బ్యాండ్‌సెట్ విరాళంగా అందజేత
- దాత విజయేందర్ రెడ్డికి హెచ్ఎం కృష్ణయ్య ధన్యవాదాలు



షాద్‌నగర్, జూలై 8 (తెలంగాణ పత్రిక) :ఫరూఖ్‌నగర్ మండలం చిన్న చిలకమర్రి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన విజయేందర్ రెడ్డి తన దాతృత్వంతో ఆదర్శంగా నిలిచారు. మంగళవారం ఆయన పాఠశాలకు బ్యాండ్‌సెట్‌ను విరాళంగా అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్యకు స్వయంగా బ్యాండ్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులకు ప్రార్థన సమయాల్లో ఉపయోగపడేలా ఈ బ్యాండ్‌సెట్‌ను అందించాను. వారి అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉంది," అని తెలిపారు. హెచ్ఎం కృష్ణయ్య మాట్లాడుతూ, "బ్యాండ్‌సెట్ అందుబాటులో ఉండడం వల్ల ప్రార్థనల సమయంలో విద్యార్థుల్లో ఉత్తమ శిస్త్వం, శ్రద్ధ పెరుగుతుంది. ఈ ప్రయత్నం ఇతర దాతలకు ప్రేరణగా నిలవాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగిళ్ల జగదీశ్వర్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి దాతృత్వ చర్యలు పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## అనాధ ఆశ్రమంలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

- ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి. నూకపంగా మోహన్ మాదిగ






తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 8: మిర్యాలగూడ పట్టణం శివారు ప్రాంతమైన శెట్టిపాలెం అనాధ ఆశ్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జి నూక పంగ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినాయి. అనాధ పిల్లల సమక్షంలో మందకృష్ణ మాదిగ 60 పుట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి అనాధ పిల్లలకు అరటి పండ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం నూక పంగ మోహన్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 31 సంవత్సరాల పోరాట ఘట్టాలను,మన జాతి సాధించిన తొమ్మిది శాతం వాటా రిజర్వేషన్స్ గురించి వివరించడం జరిగింది.అన్నగారు అనగారిన వర్గాల కొరకు అనేక సామాజిక
ఉద్యమాలను నడిపి ప్రబ ఃత్వాలను ఒప్పించి మెప్పించి అనేక సంక్షేమ పథకాలు ఆజ్యం పోయడం జరిగింది.ఇలాంటి పోరాట ఘట్టాలను మన ప్రజలకు వివరిస్తూ అనేకమందిని ఏకం చేస్తూ భవిష్యత్తులో మరో పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోఉబ్బపల్లి మహేష్ మామిడి సతీష్ తలకొప్పుల ప్రశాంత్ దొరేపల్లి చిరునందన్ సందీప్ పవన్ హరీష్ తదిరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- రూ.1.89 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



యాచారం జులై 08 (తెలంగాణ పత్రిక):- గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.బుధవారం యాచారం మండలంలోని కొత్తపల్లి,తక్కల్లపల్లి,నంది వనపర్తి,నజిక్ సింగారం,అయ్యవారిగూడెం,యాచారం గ్రామాలలో రూ. కోటి 89 లక్షల నిధులతో సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా,రెండు లక్షల రుణమాఫీ,గృహ జ్యోతి,అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూస్తున్నామన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ మామ,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి,సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకాల దాసు,కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ,ఎంపీడీవో రాధా రాణి,ఎంపీ ఓ శ్రీలత,ఏవో రవి నాధ్,కంబాల పల్లి ఉదయశ్రీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,కార్యదర్శులు,సహాయ కార్యదర్శిలు,ఉపాధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బండమీద తండ లో శిథిల ఉత్సవాలు



తెలంగాణ పత్రిక గ్రామం మైసమ్మ :వాగు తండా ( బండమీది తండా ) శిథిలా తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల గిరిజన జనాభా గలదు ఈరోజు తెలంగాణలో శిథిల పండుగను గిరిజన తండాలలో చాలా ఘనంగా నిర్వహిస్తారు రానా రానున్న రోజుల్లో ఈ యొక్క పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం భవాని సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ తండా నాయక్ అజ్మీర శ్రీనివాస కారాబారి అంగోత్ బిక్షపతి సమక్షంలో ఘనంగా జరుపుకుంటూ

## బీసీల సంక్షేమానికి 11 వేల కోట్లు సరిపోతుందా

- మూడు లక్షల కోట్ల పైన ఉన్న బడ్జెట్లో బీసీలకు 20వేల కోట్ల బడ్జెట్ కేటాయించలేరా
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఎల్లయ్య



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 8 :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క 2025- 26 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్ను శాసనసభలో ప్రవేశ పెట్టిన సందర్భంగా బీసీల సంక్షేమానికి 11,405 కోట్ల రూపాయలను కేటాయించడం, మూడు లక్షల పైన రాష్ట్ర బడ్జెట్లో 11,405 కోట్ల బడ్జెట్ను 50 శాతం పైన ఉన్న బీసీలకు కేటాయించడం అన్యాయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఆలకుంట్ల ఎల్లయ్య అన్నారు. కాజీపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ప్రతి సంవత్సరం బడ్జెట్లో బీసీ సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ అగ్ర నాయకులు హామీ ఇచ్చారని,గత సంవత్సర బడ్జెట్లో 9300 కోట్లు కేటాయించగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి 11400 కోట్లు కేటాయించడం బీసీల పట్ల చిన్నచూపుగా చూడవలసి వస్తుందని ఆయన అభివర్ణించారు. మరో తెలుగు రాష్ట్రంలో బీసీలకు 47 వేల 456 కోట్లు కేటాయించారని, బీసీ ఓటుతో గెలిచిన ప్రభుత్వం బీసీలను మరవడం అన్యాయమని ఆయన ఆవేదన వెలబుచ్చారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు బీసీలను అభివృద్ధిలో, సంక్షేమంలో చిన్నచూపు చూస్తున్నారని, ఇప్పటికైనా రాబోయే బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని 20వేల కోట్లను కేటాయిస్తూ బడ్జెట్లో సవరణ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో యాదాద్రి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పంజా సజావర్ అలీ, నాయకులు పోల్ నాగయ్య, పల్సం రాజు గౌడ్, పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

- మాదిగలో ఐక్యమత్తంగాకలిసిపని చేయాలి



(తెలంగాణ పత్రిక) జులై 8 గరిడేపల్లి: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో మందకృష మాదిగ ఆదేశాల మేరకు గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ జెండ ఆవిష్కరణ చేయటం జరిగింది జిల్లా ఇంచార్జి బచలకూరి వెంకటేశ్వర్లు మాదిగ సూచన తొ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గరిడేపల్లి ఇంచార్జి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ సలహా సూచనలతో గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలొ బాగంగా గరిడేపల్లి మండల పొనుగోడు గ్రామంలొ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కుర్రి శివ మాదిగ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మండల కో అడినేటర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న మాదిగ పాల్గొని మాట్లాడుతూ 30 దశాబ్దాల పోరాట ఫలితమే ఉప కులాలకు వర్గీకరణ ఏ బి సి వర్గీకరణ ఫలాలు అందునానాయి అని చెప్పారు గౌరవ మంద కృష్ణ మాదిగకు పద్మ శ్రీ అవార్డు దక్కడం మాదిగ జాతి యావత్ కు దక్కిన గౌరవం ఈ కార్యక్రమాని అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షుడు చిటికెల ప్రేమ్ మాదిగ అధ్యక్షత వహించడం జరిగింది ఈ కార్యక్రమం లొ కమిటీ ఉపాధ్యక్షులు కత్తి గురవయ్య మాదిగ, అప్పికట్ల కిరణ్ మాదిగ, చిలక సందీప్ ప్రధాన కార్యదర్శి, నందిపాటి రమేష్ సహాయ కార్యదర్శి, మామిడి రాజు కోశాధికారి, నందిపాటి సైదులు కో అడినేటర్, పంగ కనకరత్నం, మద్దెమడుగు అరవింద్ సోషల్ మీడియా చిటికెల రాహుల్,ఇరుగు అనిల్ అధికార ప్రతినిధులు, చిటికెల రాజు,నందిపాటి రాజు,గౌరవ అధ్యక్షులు నందిపాటి మల్లయ్య,చిలక పిచ్చయ్య,నందిపాటి బంగారు వెంకటయ్య, నందిపాటి పెద్ద సత్తయ్య సలహాదారులు, రామ్ సుందరరావు, పంగ ముత్తయ్య,నందిపాటి పెద్ద వెంకటయ్య,కార్తీక్, కళ్యాణ్, ఆదూరి కిరణ్, చిలక మనోజ్, మధు, పంగ రాజు, మీసాల రాజేష్,లంకపల్లి నవీన్, లోహిత్, అఖిల్, ఇట్టి కార్యక్రమం లో కుల పెద్దలకు మహిళలకు గౌరవపూర్కకంగా సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు విద్యార్థులు మేధావులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ కి కేంద్రం ఏంఇచ్చింది అనేవారికి ఇదే మా సమాధానం: ఎంపీ ఈటెల రాజేందర్

- రక్షణ శాఖ కన్సాలిడేటెడ్ ఫండ్ కి రూ.303 కోట్లు జమ
- ఎలివేటెడ్ కారిడార్ తో పాటు డబుల్ డెక్కర్




సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 08 తెలంగాణ పత్రిక : 2024 లో జూబ్లీ బస్ స్టేషన్ నుండి శామీర్ పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ కి కావలసిన రక్షణ శాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించింది. అందుకు బదులుగా వచ్చిన 303 కోట్ల రూపాయలను రక్షణ శాఖ కన్సాలిడేటెడ్ ఫండ్ కి జమ చేయాలని అప్పట్లో నిర్ణయించారు అన్ని తెలియజేశారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో సీఈవో మధుకర్ నాయక్,బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద తో కలిసి వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ 303 కోట్ల రూపాయలను కంటోన్మెంట్ బోర్డుకే ఈ డబ్బు జమచేయాలని బోర్డు తీర్మానం చేసి లేఖ రాసింది. నేను,కిషన్ రెడ్డి కూడా లెటర్స్ రాశాం. నేను పార్లమెంట్ లో కూడా ఈ విషయం పై మాట్లాడాను.శామీర్ పేట ఎలివేటెడ్ కారిడార్ తో పాటు డబుల్ డెక్కర్ బ్రిడ్జి కట్టి మెట్రో,రోడ్డు ఉండేలా చూడాలని కూడా కోరాను. కంటోన్మెంట్ బోర్డు తీర్మానం,ఎంపీగా నేను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాసిన లేఖలకు స్పందించి కేంద్ర రక్షణ శాఖ 303 కోట్లు బోర్డు ఖాతాలోనే జమచేసేటట్లు ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది అని తెలియజేశారు.దీనితో పాటు 11 కోట్ల రూపాయల గ్రాంట్ కూడా అందించింది. 160 కోట్లతోరెండు స్టామ్ వాటర్ డ్రైన్లు,ఒకటి జూబ్లీ నుండి ప్యాట్నీ వరకు,రెండవది రసూల్ పూర బస్తీల మీదుగామంజూరు చేశారు.ఎస్ఎన్ డిపిమాదిరిగా ఇవి నిర్మాణం చేయబోతున్నాం.దీనితో కంటోన్మెంట్, బోయినపల్లికి వరద ముంపు నుండి శాశ్వత పరిష్కారం అందనుంది.128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ కూడా డెవలప్ చేయబోతున్నాం.కంటోన్మెంట్ కి కేంద్రం ఏం ఇచ్చింది అనేవారికి ఇదే మా సమాధానం అని తెలియజేశారు. కంటోన్మెంట్ లో పార్కులు,రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వరదకాలువలు నిర్మాణం చేయబోతున్నాం అన్నారు. కంటోన్మెంట్ సుందరమైన ప్రాంతం.ఇక్కడ వాతావరణం రెండు డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది.కంటోన్మెంట్ లో డబుల్ బెడ్ రూమ్ లు కూడా నిర్మించేందుకు కూడా ప్రయత్నం చేస్తున్నాం.సాధారణంగా రక్షణ శాఖ భూములు ఇస్తే అందుకు బదులుగా వచ్చిన నిధులు కేంద్ర రక్షణ శాఖ అకౌంట్ కి జమ అవుతాయి. అలాకాకుండా తొలిసారిగా బోర్డుకు డబ్బులు ఇచ్చినందుకు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి, పూర్తి సహకారం అందించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఈటెల రాజేందర్..కంటోన్మెంట్ పాలకమండలి కావాలని మేము కూడా కోరుకుంటున్నాం .త్వరలో బోర్డు ఎన్నికలు జరుగుతాయని ఆశిస్తున్నాం. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తా అన్ని ఈటల రాజేంద్ర అన్నారు.. ఈ కార్యక్రమంలో బోర్డు అధికారులు,మహేందర్, దేవేందర్,కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్,బిజెపి నాయకులు భానుకు మల్లికార్జున్,పిట్లనగేష్ ముదిరాజ్, రాయల్ కుమార్,బి.ఎన్ శ్రీనివాస్, తరుణ్ కృష్ణ నాయుడు, శ్రీనివాసచారి, నాగభూషణ్ రెడ్డి, రాజమల్లేష్,బిజెపి నాయకులు,కా ర్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

- 24/7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీస్ న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి





పెద్దపల్లి, ప్రతినిధి జూలై 8 ( తెలంగాణ పత్రిక ) :పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ పోలీస్ అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ 24/7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సీపీ తెలిపారు.చివరగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్ పాల్గొన్నారు

## మంత్రి ఆదేశించిన పనులను 15 రోజులలో త్వరగా పూర్తిచేయాలి కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,జులై8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సోమవారం జుక్కల్ లో రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆదేశించిన వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులతో జుక్కల్ లో రాష్ట్ర మంత్రివర్యులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపై ఆదేశాలను జారీ చేసినారని వాటిని ఆయా శాఖల ద్వారా 15 రోజుల్లోగా కార్యాచరణలోకి తీసుకురావాలని అన్నారు.నిరంతరాయ విద్యుత్ సరఫరా కొరకు జిల్లాలో అదనంగా అవసరమైన సబ్ స్టేషన్ల మంజూరి కొరకు ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారిని ఆదేశించారు. జుక్కల్ నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అదనపు త్రాగునీటి వనరుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ని ఆదేశించారు. అటవీ ప్రాంతాలగుండా మిషన్ భగీరథ త్రాగునీటి పైప్ లైన్ వేసేందుకు అటవీ శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అటవీ చట్టాల ప్రకారం చర్యలు ఆదేశించారు. జుక్కల్ కమిటీ హెల్త్ సెంటర్ లో ప్రజల ఆరోగ్య సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు మరియు ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అటవీ భూములలో 159 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఆయా గ్రామాల్లోకి గ్రామసభలు నిర్వహించి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టాల ప్రకారం



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మరియు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు. పెద్దకొడ్పగల్, పిట్లం మండలాలలో అధికారులు జొన్న పంట వివరాలను వాస్తవానికి విరుద్ధంగా నమోదు చేశారని తద్వారా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతాయని ఆరోపణలు వస్తున్నందున దానిపైన విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నికిత, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ , జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, పిడి హౌసింగ్ విజయ్ పాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, డిటిడిఓ సతీష్ యాదవ్, జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, ఇఇ ఆర్డబ్ల్యూఎస్ రమేష్, మిషన్ భగీరథ ఈఈ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నకీలీ పత్తి విత్తనాల స్థావరం పై పోలీసులు దాడి




**తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూలై 8 :**మండలంలో సీపీ ఖమ్మం ఉత్తర్వులు మేరకు నకీలీ పత్తి విత్తనాల అమ్మాకాన్నీ నీరోదించడం కోసం తల్లాడ పోలీస్ మరియు వ్యవసాయ అధికారులు టాస్క్ ఫోర్స్ గా ఏర్పడి అనుమానిత ప్రదేశాలను సోదా చేస్తుండగా 4-7-2025న సాయంత్రం సుమారు నాలుగు గంటలకు మిట్టపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారుఅనీ సమాచారం రాగా తల్లాడ పోలీసులు వెళ్లి తనిఖీ నిర్వహించగా మంగరాజు గోపీ వెంకటేశ్వరరావు 36 సంవత్సరాలు, కాపు, పురుగుల మందు వ్యాపారం కోనాపూరా రాజ గ్రామం, రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్, బాలగని గోపి వెంకటేశ్వరరావు, 40 సంవత్సరాలు, కాపు, కుదప గ్రామం, రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్, గంధం కోటేశ్వరరావు వెంకటేశ్వర్లు, 34 సంవత్సరాలు, కాపు, పాత మిట్టపల్లి, 4.జంగా గోపాల్ రెడ్డి ,పాత మిట్టపల్లి, 5.పోట్రు శ్రీను, పాత మిట్టపల్లి, వారు ఒక గ్రూపులో ఏర్పడి నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతుండగా పోలీసులు పట్టుకోవడం జరిగింది వారిని విచారించగా ఎర్రపాలెం మండలం కాచారం గ్రామానికి చెందిన బ్రహ్మాజీ , నూజివీడుకు చెందిన సాంబయ్య అనే వ్యక్తులు మాకు నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేశారు అని చెప్పగా ఈరోజు అనగా 8 /7 /2025 బ్రహ్మాజీ , సాంబయ్య వారి వద్దకు వెళ్లిన పోలీసులు వారి వద్ద కూడా నకిలీ పత్తి విత్తనాలు, ప్యాకింగ్ కవర్లు, ప్యాకింగ్ చేసే మెషిన్, తూకం వేసే కాటాను గుర్తించడం జరిగింది. ఆపై అందరి వద్ద నుండి సుమారు 65 కేజీల లూజు పత్తి విత్తనాలు, 450 గ్రాములు గల 12 పత్తి విత్తనాలు ప్యాకెట్లు, 70 కేజీలు బిజీ3 పత్తి విత్తనాలు, ప్యాకింగ్ కోసం వాడే 120 లేబుల్ కవర్లను సీజ్ చేయడం జరిగింది వారందరీ పైన క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగింది. సీజ్ చేసినటువంటి పత్తి విత్తనాలు విలువ సుమారు లక్ష 80000/-రూపాయలు ఉంటుంది వీటినీ సరఫరా చేసిన వ్యక్తి గుంటూరు కు చెందిన శ్రీధర్,మరి కొంతమందిని విచారించాల్సి ఉంది అని తల్లాడ పోలీసులు తెలిపారు

## వైఎస్ఆర్ జయంతి వేడుకలు పొంగులేటి క్యాంప్ ఆఫీసులో ఘనంగా జరిగాయి






**తెలంగాణ పత్రిక జులై 8 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**ది-8-7-2025 న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా గౌరవ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు కేక్ కటింగ్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ. ఒంటికొమ్ము శ్రీనివాస్ రెడ్డి.నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మందడపు నాగేశ్వరావు. చల్లా రామకృష్ణారెడ్డి. మొగిలిచర్ల సైదులు. దుర్గ. కరాటే వేణు. ఎయిర్టెల్ నరసిం హారావు. తోట ప్రసాద్. తిరుమలరెడ్డి. ఆర్కే రెడ్డి. విప్లవ్ కుమార్ జల్లిపల్లి ప్రసాద్. నల ోలు అశోక్ రెడ్డిసోలిపురం దుర్గారెడ్డి శీలం పుల్లారెడ్డి శీలం వెంకటరెడ్డి బద్దం నవీన్ రెడ్డి ప్రభాకర్. మరియు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది.

## ఆర్టిపి మండల అధ్యక్షుడుగా- కొట్టే అశోక్

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జులై 8:** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామం చెందిన కొట్టే అశోక్ సమాచార హక్కు సాధన స్రవంతి మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైనారు. మిర్యాలగూడలో ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో సమాచార హక్కు సాధన స్రవంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు చిలుముల కొండలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి కార్తీక్ రాజు హాజరైనారు. రాష్ట్ర అధ్యక్షులు చిలుముల కొండలు మాట్లాడుతూ కమిటీ అధ్యక్షులు ఎన్నికైన వారు సంఘం నియమ నిబంధన పాటించాలని. మీరు చేసే కార్యక్రమాలు రాష్ట్ర కమిటీకి తెలియజేయగలరని. సంఘం పేరు చెప్పి ఏదైనా తప్పు చేస్తే నిర్దాక్షణంగా తొలగిస్తాం మరియు ప్రభుత్వంలో అవినీతిని వెలుగు తీయడమే సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం అని దీనికి అందరూ బాధ్యతగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు మచ్చ మధుకర్, మధు, సురేష్, ఉమేష్, అనిల్, హరీష్, శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సామాజిక వేత -దైద.రవి



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 8:**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ శివారులోని అంబటిపల్లి చెరువు వరద వెళ్ళు చెక్ డ్యామ్ కు ముందు అక్రమ అడ్డుకట్టను తొలగించాలని దైద రవీందర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం నీటిపారుదల శాఖ కార్యాలయం నందు వినతి పత్రాలు అందజేశారు. తుంగపాడు గ్రామ శివారులోని 264 265 సర్వే నెంబర్ల మధ్య కొంత ప్రభుత్వ భూమి కలదు అట్టి ప్రభుత్వ భూమి ముందు చెక్ డాం కలదు, వరద విపత్తు సమయంలో ఈ చెక్ డ్యామ్ ద్వారానే వేల భారీ వరద నీరు కిందకు వెళుతుంది కానీ అట్టి చెక్ డ్యామ్ ముందు ఉన్న స్థలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించుకొని అక్రమ అడ్డుకట్ట వేసి అట్టి భూమిని ఆక్రమించుకున్నాడు దానివలన వరద కాలువ పరిమాణం తగ్గి, చెరువు పరిమితికి మించి సామర్థ్యం పెరిగే అవకాశం ఉంది, అట్టి వరద పక్క గుండా వెళ్లి నేరుగా కొన్ని వందల ఎకరాలు భారీ వర్షాలకు నష్టపోయే అవకాశం కూడా ఉంది చెరువు సామర్థ్యం పెరిగితే గట్టుమీద తండకు వెళ్లే దారి పూర్తిగా రాకపోకలు నిలిచిపోతాయని అన్నారు.అట్టి ప్రభుత్వ భూమి కాలిగా ఉండడం వలన చెక్ డాం నుంచే వచ్చే వరద నేరుగా ఆ ఖాళీ స్థలం లోకి వెళ్లి తరువాత వరద కాలువ ద్వారా కిందకు వెళుతుంది అందువలన కింది రైతులు వ్యవసాయ భూములు పాక్షికంగానే దెబ్బతింటాయి కానీ ఈ అడ్డ కట్టవలన వరద విపత్తుల సమయంలో నేరుగా భూముల పైకి వెళ్తూ కొన్ని వందల ఎకరాలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కావున అట్టి అక్రమంగా స్వాధీన పరుచుకున్న ప్రభుత్వ భూమిని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గతంలో ఉన్న విధంగా పునరుద్ధరణ చేసి రైతులకి వరద ప్రభావం తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మ దిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 8 (తెలంగాణ పత్రిక) :**అన్నపురెడ్డిపల్లి మండలం మెయిన్ సెంటర్ నందు జరిగిన అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ జన్మదినోత్సవ సందర్భంగా జిల్లా నాయకులు పర్స వెంకట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు. మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వనమా గాంధీ, బొల్లికొండ సత్యం. భ్రమరాంబసమేత మల్లి ఖార్జున స్వామి. దేవస్థానం వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణ. మండల కాంగ్రెస్ నాయకులు ఇనప నూరి జమలయ్య. రుంజా శ్రీను.చింతం నరసింహా రావు. పోతురాజు నరసింహా రావు. తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఈవోపై దాడి.. సర్కారు సీరియస్.. ఏం జరిగింది

**భద్రాద్రి :**తెలంగాణలోని ప్రసిద్ధ శ్రీరామచంద్ర మూర్తి ఆలయ కార్యనిర్వహణాధికారి(ఈవో) రమాదేవిపై దాడి జరిగింది. ఈ దాడిలో ఆమె ఒక్కసారిగా నేలపై పడిపోయి.. స్పృహ కోల్పోయారు. దీంతో హుటాహుటిన ఆమెను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు సమాచారం. అయితే.. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. దాడులు చేస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని తెలిపింది.అసలేం జరిగింది?భద్రాచలం రామాలయానికి చెందిన భూములను ఆంధ్రప్రదేశ్ పరిధిలోని పురుషోత్తపట్నం మండలంలో కొందరు గిరిజనులు, ఆదివాసులు, ఎస్సీలు ఆక్రమించు కున్నారని ఆలయానికి ఫిర్యాదులు అందాయి. దీంతో వాటిని అడ్డుకునేందుకు, తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈవో రమాదేవి మంగళవారం ప్రయత్నించారు. దీనిపై గత



కొద్దిరోజులుగా ఆక్రమణదారులకి దేవాదాయ శాఖ ఉద్యోగుల మధ్య వివాదం జరుగుతోంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న దేవాదాయ శాఖ సిబ్బందిపై ఆక్రమణదారులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు.ఈ క్రమంలో గుంపులు గుంపులుగా తరలి వచ్చిన ఆక్రమణ దారులు.. అధికారులు, పోలీసులను అక్కడ నుంచి తరిమి కొట్టారు. దీంతో రమాదేవి ఆ గుంపు దాడిలో ఒక్కసారిగా కింద పడిపోయి.. స్పృహ కోల్పోయారు. భద్రాద్రి ఘటనపై మంత్రి కొండా సురేఖ సీరియస్‌అయ్యారు. ఈవో రమాదేవిపై భూ ఆక్రమణదారులు దాడి చేసిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు తెలిపారు.రామాలయం.. దేవుని భూములు కబ్జా చేసిన వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలని ఆదేశించారు. దీంతో పోలీసులు వందల సంఖ్యలో పురుషోత్తపట్నంలో మోహరించారు. కానీ, ఇది ఏపీ హద్దుల్లో ఉండడంతో వారు ఏం చేయాలన్న దానిపై ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## అరెస్టుకు ప్రసన్న సిద్ధం.. కాకాణికి తోడుగా ఉంటానని ప్రకటన

**నెల్లూరు :**నెల్లూరులో మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి తర్వాత పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా కోవూరులో వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని టార్గెట్ చేసుకుని ప్రసన్నకుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం, నిరసనగా టీడీపీ కార్యకర్తలు ప్రసన్న ఇంటిపైకి దాడికి తెగబడటంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రసన్న ఇంటిపై దాడి చేసిన కారణంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని అరెస్టు చేయాలని, దాడికి నైతిక బాధ్యత వహిస్తూ వారు పదవులకు రాజీనామా చేయాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. ఇదే సమయంలో ఈ వివాదానికి కారణమైన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నట్లు ప్రసన్న కుమార్ రెడ్డి ప్రకటించడం మరింత వేడి పుట్టిస్తోంది.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కోవూరులో టీడీపీ మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి క్షమాపణ చెప్పిన తర్వాతే ప్రసన్నకుమార్ రెడ్డి కోవూరులో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. అయితే టీడీపీ చేపట్టిన నిరసన ర్యాలీని పెద్దగా లెక్కచేయని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి తాను సోమవారం



చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటానని తెగేసి చెప్పారు. అంతేకాకుండా తనను అరెస్టు చేస్తే జైల్లోనే ఉన్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డికి తోడుగా ఉంటానని తేల్చిచెప్పారు.'ప్రశాంతి రెడ్డి నాపై కేసులు పెట్టినా, కోర్టుకు వెళ్లినా, మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసినా అభ్యంతరం లేదు. నన్ను అరెస్టు చేసి జైలుకు పంపితే కాకాణి గోవర్ధన్ రెడ్డికి తోడుగా ఉంటా' అంటూ ప్రసన్న స్పష్టం చేశారు. దీంతో నెల్లూరు వేదికగా అధికార, విపక్షాల మధ్య రాజకీయ యుద్ధం మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మధ్య ఆధిపత్య పోరు పతాక స్థాయికి చేరుకున్నట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల ముందు వరకు అంతా ఒకే పార్టీలో ఉండగా, ఎన్నికల సమయంలో వేమిరెడ్డి దంపతులు పార్టీ మారడం, ప్రసన్నపై ప్రశాంతి రెడ్డి పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. నాటి నుంచి ఇద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండగా, ప్రసన్న తాజా వ్యాఖ్యలతో వివాదం ముదిరిపోయింది.ఇక ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రసన్న తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుండగా, ఆ విషయంలో తాను వెనక్కి తగ్గేది లేదని ఆయన ప్రకటించడంతో తాడోపేడో తేల్చుకోవాలనే ఉద్దేశంతోనే మాజీ ఎమ్మెల్యే ఉన్నట్లు భావిస్తున్నారు. తన ఇంటిపై జరిగిన దాడిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రసన్నకుమార్ రెడ్డి అవసరమైతే తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధమని చెప్పడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక తనపై వ్యాఖ్యలను నిరసించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాజీ ఎమ్మెల్యేపై ఇంతవరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ఇకపై ఈ వ్యవహారం ఎటుదారితీస్తుందనే విషయమై చర్చ జరుగుతోంది.

## తిరుమలలో మరో వివాదం: ఏరేస్తున్నా.. దొరుకుతున్నారు

**తిరుమల :**పవిత్రమైన తిరుమల కొండపై ఎలాంటి అపచారాలు, అన్యమత ప్రచారాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం కూడా అనేక పటిష్టమైన చర్యలను చేపడుతోంది. ఈ క్రమంలో గతంలో అంటే ఇప్పుడు భద్రతను పెంచారు. అదేవిధంగా తనిఖీలను కూడా చేయిస్తున్నారు. నిరంతరం తిరుమలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ముఖ్యంగా హిందువుల మనోభావాలు దెబ్బ తినకుండా చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు.

వైసిపి హయాంలో తిరుమల కొండపైనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేసుకోవడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. దీంతో హిందువుల మనోభావాలు దెబ్బతినడంతో పాటు వారు ఆందోళనలకు కూడా దిగారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమల పవిత్రతను కాపాడేందుకు పెద్దపేట వేసింది. ఈ క్రమంలో అనేక సంచలన నిర్ణయాలు కూడా తీసుకున్నారు.ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక బోర్డు చైర్మన్ గా బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్య మతస్తులు ఉన్న విభాగాలలో ప్రక్షాళన చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన కీలక



విభాగాలలో హిందువులు మాత్రమే ఉద్యోగాలు చేసేలా ఆయన నిర్ణయం తీసుకుని అమలు చేశారు. దీనిపై విమర్శలు వచ్చినా ఆయన ఎక్కడా వెనక్కి తగ్గకుండా అడుగులు వేశారు. దీంతో 50 శాతానికి పైగా అన్యమతస్తులు తిరుమల తిరుపతి విభాగానికి చెందిన ఇతర సంస్థల్లోకి బదిలీ అయ్యారు. దీంతో గత కొన్నాళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా తిరుమల పవిత్రంగా ఉందని భక్తులు అభిప్రాయపడుతూ వచ్చారు.

ఇటువంటి కీలక సమయంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆలయ అదనపు కార్య నిర్వహణ అధికారి ఏ రాజశేఖర్ బాబు తాజాగా క్రిస్టియన్ మతస్తులతో కలిసి చర్చికి వెళ్లి ప్రార్థనలో పాల్గొన్నట్టుగా వీడియోలు వెలుగు చూసాయి. చిత్తూరు జిల్లాకు చెందిన ఆయన.. దాదాపు 15 ఏళ్లుగా తిరుమలలో పనిచేస్తున్నారు. కానీ ఆయన క్రిస్టియన్ మతాన్ని అనుసరించటం, ప్రార్థనలో పాల్గొనడం చేస్తున్నట్టు తాజాగా వెలుగు చూస్తుంది .చిత్తూరు జిల్లా పుత్తూరులోని చర్చిలో జరిగిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నట్టు వీడియోలు ఫోటోలు వెలుగు చూడడంతో తిరుమల అధికారులు అప్రమత్తమయ్యారు.విజిలెన్స్ విభాగం అధికారులతో దర్యాప్తు చేయించిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వెంటనే రాజశేఖర్ బాబును సస్పెండ్ చేశారు. అయితే ఈ వ్యవహారం అప్పటికే రాజకీయంగా విమర్శలకు దారితీసింది. తాము ముందు నుంచి చెబుతున్నామని, అయినా అధికారులు పట్టించుకోవడంలేదని వైసిపి నాయకులు విమర్శలు గుప్పించారు. రాజశేఖర బాబును సస్పెండ్ చేయడం కాదని ఆయనను ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తిరుమల లోని అలిపిరి ముందు ధర్నా చేపట్టారు. ఏదేమైనా తిరుమల పవిత్రతను కాపాడేందుకు ప్రభుత్వం ఒకవైపు ప్రయత్నం చేస్తుంటే మరోవైపు ఇలా కొందరు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తోంది.

## విమానం ఇంజిన్ లో పడి వ్యక్తి మృతి... ఆత్మహత్యా

**ఇటలీ:**ఇటీవల వరుసగా విమాన ప్రమాదాలకు సంబంధించిన, సాంకేతిక లోపాల కారణంగా రద్దవుతున్న విమానాలకు సంబంధించిన వార్తలు ఆందోళన కలిగిస్తున్న సంగతి తెలిసిందే! ఈ క్రమంలో తాజాగా భద్రతా సిబ్బంది కళ్లు గప్పి నేరుగా విమానం పార్కింగ్ జోన్ కు వెళ్లిన ఓ వ్యక్తి.. విమానం ఇంజిన్ లో పడి మృతి చెందిన ఘటన తాజాగా జరిగింది.

అవును... భద్రతా సిబ్బంది కళ్లు గప్పిన ఓ వ్యక్తి విమానాశ్రయంలోని రన్ వేపైకి దూసుకెళ్లాడు. ఈ క్రమంలో అక్కడున్న విమానం ఇంజిన్ లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఇటలీలోని మిలాన్ బెర్గామో విమానాశ్రయంలో తాజాగా చోటు చేసుకుంది. అయితే ఇది ఆత్మహత్యా ప్రయత్నమా.. లేక మరో కారణం ఏమైనా ఉందా అనేది తెలియాల్సి ఉంది.స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. సుమారు 35 ఏళ్ల వయస్సు ఉన్న ఓ యువకుడు విమానాశ్రయ పరిసరాల్లోకి అనుమానాస్పదంగా ప్రవేశించాడు. తన వాహనాన్ని ఎయిర్ పోర్టు బయట ఉంచేసి, భద్రతా సిబ్బంది



కళ్లు గప్పాడు! నేరుగా విమానం పార్కింగ్ జోన్ కు వెళ్లే ఎమర్జెన్సీ ద్వారాన్ని బలవంతంగా ఓపెన్ చేశాడు. అనంతరం రన్ వే వైపు పరుగు తీశాడు.ఈ సమయంలో అక్కడే ఉన్న ఎయిర్ బస్ సమీపంలోకి వెళ్లేసరికి.. ఇంజిన్ వేగానికి అందులో కూరుకుపోయయాడు. ప్రాణాలు కోల్పోయాడు. దీంతో... అప్రమత్తమైన విమానాశ్రయ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని, ఇంజిన్ ను ఆపేసి మృతదేహాన్ని బయటకు తీశారు. దీంతో... కొన్ని గంటలపాటు విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.అయితే.. ఇది ఆత్మహత్యా ప్రయత్నమా.. లేక, మరేదైనా కారణం ఉందా.. అసలు ఇంత కట్టుదిట్టమైన భద్రతా సిబ్బందిని దాటుకుని ఎలా ప్రయత్నించాడు.. ఈ ప్రయత్నం వెనుక మరేదైనా లక్ష్యం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎయిర్ పోర్ట్ అధికారులు వెల్లడించారు. ఈ ఘటన ఎయిర్ పోర్ట్ లో ఒక్కసారిగా తీవ్ర కలకలం సృష్టించింది.ఈ ఘటనపై వోలోటియా స్పందించి. ఈ ప్రమాదం జరిగిన విమానంలో మొత్తం 154 మంది ప్రయాణికులు ఉన్నారని, ఇద్దరు పైలట్లు, నలుగురు క్యాబిన్ సిబ్బంది ఉన్నారని ధృవీకరించింది. ఎక్స్ లో పెట్టిన ఒక పోస్ట్ లో బాధిత ప్రయాణీకులు, సిబ్బందికి మద్దతు ఇవ్వడానికి, వారికి మానసిక సహాయాన్ని అందించడానికి తాము ప్రతిదీ చేస్తున్నామని తెలిపింది.

## ఆనం వారు రాగం తీశారు అది కొండంత అవుతుందా

తెలుగుదేశం పార్టీ అంటేనే నిండా సీనియర్లతో నిండి ఉన్న పార్టీ. 1982లో పాతికేళ్ల ప్రాయంలో ఉంటూ పార్టీలో చేరిన వారు ఇపుడు ఏడు పదులకు చేరువ అవుతున్నారు. దాంతో 2024 ఎన్నికల నుంచే సీనియర్లను పక్కన పెట్టే ప్రక్రియ స్టార్ట్ అయింది. ఇక 2029లో చూస్తే పూర్తిగా 50 ఏళ్ళ లోపు వారికే చాన్స్ అన్న చర్చ కూడా ఉంది. దాంతో పార్టీలో సీనియర్లలో అంతర్మథనం మొదలైంది.అయితే వారు ఎవరూ ఇపుడిపుడే బయటపడడం లేదు. కానీ వారికి ఒక సీనియర్ బాటలు వేశారా అన్న చర్చ అయితే సాగుతోంది. నెల్లూరు జిల్లాకు చెందిన సీనియర్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తాజాగా సాటి మంత్రి మీదనే పరోక్ష విమర్శలు చేసిన వైనం అయితే టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది. అది కూడా మంత్రి నారా లోకేష్ వేదిక పైన ఉండగానే చేయడంతో అసలు ఏమి జరిగి ఉంటుంది అన్నదే చర్చగా మారింది.

ఆనం రామనారాయణరెడ్డి ఆధిపత్యం కోసమే ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉంటారు అని అంటున్నారు. ఇక ఆయనకు దేవాదాయ శాఖను ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖ



వంటి అత్యంత ప్రాధాన్యత కలిగిన మంత్రిత్వ శాఖను చూశారు. అలాంటిది ఆయనకు ఇపుడు తనకు తన అనుభవానికి తగిన శాఖ దక్కలేదన్న అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

మరో వైపు జిల్లాలో నారాయణ హవా సాగడం కూడా నచ్చడంలేదు అని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఆనం వారు ఇలా సౌండ్ చేశారు అని అంటున్నారు. అంతే కాదు సీనియర్లుగా ఉంటూ మంత్రులుగా ఉన్న వారు కొందరు కూడా మధనం చెందుతున్నారు. ఇక ఆనం విషయానికి వస్తే ఈ ధిక్కరణ వల్ల పోయేది ఏమీ ఉండదనే భావించి ఇలా చేసారా అని అంటున్నారు.విస్తరణలో అయినా లేక ఈ అయిదేళ్ళ తరువాత అయినా పదవి ఉండదని టికెట్ కూడా ఈసారి దక్కదని భావించే ఆయన కొంత తెగువ చూపించారు అని అంటున్నారు. ఇక ఆయన పార్టీ సైతం మారాలనుకుంటున్నారా అంటే ఏమో ఏమైనా జరిగినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. ఆయన కాంగ్రెస్ టీడీపీ వైసీపీ మళ్ళీ టీడీపీ ఇలా పార్టీలు మారారు. మరి ఇదే క్రమంలో మరో సారి చేసినా ఏమీ విడ్డూరం లేదని అంటున్నారు.ఇక చాలా మంది సీనియర్లు కూడా తమకు పదవులు దక్కలేదని దక్కినా తగిన ప్రాధాన్యత లేదని తెగ ఫీల్ అవుతున్నారు వారు కూడా నేడు కాకపోయినా రేపు అయినా పెదవి విప్పుతారా అన్న చర్చ సాగుతోంది. తమకు కాకపోయినా తమ వారసులకు టికెట్ వచ్చే ఎన్నికల్లో దక్కుతుంది అనుకున్న వారు అయితే కొంత తగ్గుతారు కానీ ఏమీ లేదు అని తెలిస్తే మాత్రం ఇలాగే ఏదో ఒక వేదికను ఎంచుకుని గొంతు సవరించే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని అంటున్నారు.అయితే టీడీపీ అధినాయకత్వం మాత్రం ఇలాంటి తీసుకుంటోంది .

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143